సాక్షి 24|7

నాగర్‌కర్నూల్

ఆదివారం 7-1-2018

మన్ననూర్ డీటీడీఓ కార్యాలయానికి పాదయాత్రగా వెళ్తున్న జంగంరెడ్డిపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులు (ఫైల్)



చదువు సాగేదెట్లా?

- నల్లమలలో కుంటుపడుతున్న విద్య
- ఉపాధ్యాయుల కోసం విద్యార్థులు రోడ్డెక్కినా ఫలితం శూన్యం
- ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఆశ్రమ, సంక్షేమ పాఠశాలల్లో 293ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ
- అచ్చంపేట కోర్టుకు లేఖ రాసిన రాయలగండి కస్తూర్బా విద్యార్థులు
- విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి రాకతోనైనా పరిష్కారమయ్యేనా!

16లో

- అచ్చంపేట

జిల్లాలో రేషన దుకాణాలు
558

మొత్తం రేషన్ కార్డులు
2,27,442

ఆహార భద్రత కార్డులు
2,10,350

అంత్యోదయ కార్డులు
17,050

అన్నపూర్ణ కార్డులు
42

ప్రతి నెలా సరఫరా అయ్యే బియ్యం
6,200
మెట్రిక్ టన్నులు

- సాక్షి, నాగర్‌కర్నూల్

వివరాలు 2లో ▸




రేషన్ దుకాణం ద్వారా పేదలకు బియ్యం పంపిణీ (ఫైల్)

పేదల బియ్యం పెద్దలపాలు!

కదులుతున్న డొంక!

- ప్రతి నెలా రూ.లక్షల్లో అక్రమ వ్యాపారం
- రేషన్ బియ్యం రీసైక్లింగ్‌ను ప్రోత్సహిస్తున్న వ్యాపారులు
- రూ.1 బియ్యాన్ని రూ.10కి కొంటున్న వైనం
- అదే బియ్యాన్ని ప్రభుత్వానికి రూ.24కు విక్రయం
- నియంత్రించడంలో పౌర సరఫరాల శాఖ విఫలం
- సమాచారం ఇచ్చినా స్పందించని అధికారులు

టీఆర్ఎస్‌ది కూతల ప్రభుత్వం


మాట్లాడుతున్న వంశీకృష్ణ

బల్మూర్: కాంగ్రెస్ హయాంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టులు, కాలువలు నిర్మించి చేతల్లో చూపించారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం గట్టుతుమ్మెన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ హయాంలో రైతులకు రుణమాఫీ పూర్తిగా చేసిన ఘనత తమ ప్రభుత్వనిదేనని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేసిన కాల్వలోకి నీరు వదిలి తమ ఘనత అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో కూతలు కూసిన కేసీఆర్ నేటికీ ఎక్కడా ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. రైతులకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రుణామాఫీ కేవలం వడ్డీలకే సరిపోయిందని ఎద్దేవా చేశారు. బల్మూర్ మండలంలో త్వరలోనే 'ఊరూర జనసాధన రథయాత్ర' కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. 2019లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే రైతుకు ఒకే సారి రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు అశోక్‌కుమార్, శ్రీపతిరావు, జంగయ్య, విష్ణుమూర్తి, సుధాకర్‌గౌడ్, లక్ష్మయ్య, కాశన్నయాదవ్, మధుగౌడ్ పాల్గొన్నారు.



తాతలాగే మా నవ్వు!

మహాత్మా గాంధీ అంటే అందరికీ ఎనలేని అభిమానం... ఇది పెద్దలు, చిన్నలు అందరికీ వర్తిస్తుంది. మహబూబ్‌నగర్‌లోని జెడ్పీ కార్యాలయం ఆవరణలో గాంధీ విగ్రహం ఉంది. యాచిస్తూ గడిపే ఇద్దరు చిన్నారులు శనివారం మధ్యాహ్నం జెడ్పీ ఆవరణలోకి రాగా వారికి ఈ విగ్రహం కనిపించింది. ఇంకేం వారిద్దరు గాంధీ ఒడిలో కూర్చుని అచ్చం ఆయనలాగే బోసినవ్వులతో ఇలా కనిపించారు.

– మహబూబ్‌నగర్ రూరల్

పేదల బియ్యం.. పెద్దలపాలు!


ఇటీవల నాగర్‌కర్నూల్‌లో అధికారులు పట్టుకుని వదిలేసిన లారీ ఇదే (ఫైల్)

సాక్షి, నాగర్‌కర్నూల్: పేదలు పస్తులు ఉండొద్దనే సంకల్పంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌టీఆర్ ప్రవేశపెట్టిన రూ.2 కిలో రేషన్ బియ్యానికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించడంతో ఆ పథకాన్ని నేటికీ అన్ని ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి. ఐదేళ్ల క్రితం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం ఈ బియ్యం ధరను ఒక రూపాయి చేసింది. గతంలో జారీ చేసిన రేషన్ కార్డులను ప్రక్షాళన చేయకపోవడంతో అవసరం ఉన్నా లేకున్నా చాలా మందికి రూపాయికి కిలో బియ్యం అందుతూనే ఉన్నాయి. ఇందులో 30శాతం మంది ఈ బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా తీసుకుని ఆతర్వాత ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ బియ్యం రీసైక్లింగ్ ప్రక్రియ నాగర్‌కర్నూల్ జిల్లాలో జోరందుకుంది. కల్వకుర్తి కేంద్రంగా జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి పేదల నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించి అక్కడికి తరలించేందుకు ప్రత్యేకంగా కొన్ని ముఠాలు ఏర్పడ్డాయి. వీరు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకుని రాత్రిళ్లు సేకరించిన రేషన్ బియ్యాన్ని కల్వకుర్తి సమీపంలోని రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. అక్కడ ఇదే బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అమ్ముతూ పేదల కోసం ప్రభుత్వం ఇచ్చిన బియ్యం ద్వారా రూ.కోట్లు గడిస్తున్నారు. ఈ వ్యవహారమంతా సాఫీగా సాగేందుకు సదరు అక్రమ వ్యాపారులు పౌర సరఫరాల శాఖ అధికారులకు నెలనెలా మామూళ్లు ముట్టజెప్తున్నారు. గతంలో పలువురిపై కేసులు నమోదైనా రీసైక్లింగ్ ప్రక్రియను మాత్రం వీడడం లేదంటే ఇందులో ఎంత లాభం ఉందో అర్థం చేసుకోవచ్చు.

– జిల్లాలోని 20మండలాల పరిధిలో 300 గ్రామాలు ఉండగా మొత్తం 558రేషన్ దుకాణాలు ఉన్నాయి. 2,10,350 ఆహార భద్రత కార్డులు, 17,050 అంత్యోదయ కార్డులు, 42అన్నపూర్ణ కార్డులు మొత్తం 2,27,442కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా 6,200 మెట్రిక్ టన్నులు బియ్యం సరఫరా అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, హాస్టళ్లకు ప్రత్యేకంగా సన్నబియ్యాన్ని విద్యార్థుల కోసం సరఫరా చేస్తోంది. ఇందులోనూ అవినీతి చోటుచేసుకుంటోంది. దొడ్డు బియ్యాన్ని కొందరు మిల్లర్లు సన్న బియ్యంగా మార్చి ఇటు ప్రభుత్వాన్ని మోసం చేయడమే కాక విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. వీరి ఆగడాలను మామూళ్ల మత్తులో అధికారులు సహిస్తూ వస్తుండడంతో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం జిల్లాలో శృతిమించింది.

రూ.కోట్లకు పడగలెత్తిన అక్రమ వ్యాపారులు

జిల్లాకు చెందిన పలువురు రేషన్ బియ్యం రీసైక్లింగ్‌లో ఆరితేరారు. కిలో బియ్యాన్ని రూ.10కి కొనుగోలు చేసి అదే బియ్యాన్ని ప్రభుత్వానికి రూ.24కు విక్రయిస్తారు. అంటే ఒక కిలో బియ్యం వద్ద వీరికి రూ.14 మిగులు ఉంటుంది. కల్వకుర్తికి చెందిన ఓ బడా బాబు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే రేషన్ బియ్యం రీసైక్లింగ్‌లో పేరుగాంచాడు. ఈ విషయం బయటపడటంతో సదరు వ్యాపారికి సహకరించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి కటకటాలకు పంపించారు. అయితే ఇటీవల కాలంలో మళ్లీ అద్దె రైస్‌మిల్లులను తీసుకుని తిరిగి అదే దందా నిర్వహిస్తూ ప్రస్తుతం పరోక్షంగా దొరికిపోయాడు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ మూడు నెలలుగా జిల్లాలో రీసైక్లింగ్ దందాపై రెక్కీ నిర్వహించి.. చర్యలకు ఉపక్రమించారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారుల వెన్నులో వణుకు మొదలైంది. రేషన్ డీలర్ల వద్ద నుంచి స్టాక్ పాయింట్ల నిర్వాహకులు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారుల వరకు రీసైక్లింగ్ వ్యవహారంపై డొంక కదులుతుండడంతో ఎవరిపై ఎలాంటి చర్యలు ఉంటాయోనని హడలిపోతున్నారు.

రేషన్ బియ్యం అమ్మే వారిపై చర్యలేవీ?

ప్రభుత్వం వ్యయ, ప్రయాసలకోర్చి రేషన్ బియ్యాన్ని పేదలకు అందిస్తోంది. మరో పక్క స్టాక్ పాయింట్‌లోనూ అనేక లోపాలు ఉన్నాయి. స్టాక్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు బియాన్ని సరఫరా చేసే లారీ టెండర్‌దారుడు ఇందులో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఇటు డీలర్‌కు, అటు స్టాక్ పాయింట్ అధికారికి అనుసంధానకర్తగా వ్యవహరిస్తూ రేషన్ దుకాణాలకు కొంత మేర బియ్యం సరఫరా చేయకుండానే దాన్ని దారి మళ్లిస్తారు. ఎవరెన్ని జాగ్రత్తలు తీసుకున్నా గుట్టుచప్పుడు కాకుండా రేషన్ బియ్యం అక్రమార్కుల చేతుల్లోకి రాత్రికి రాత్రే వెళ్తుండటం విశేషం.

పట్టుకున్న లారీని వదిలేశారు..

గతనెల 16వ తేదీన నాగర్‌కర్నూల్ సమీపంలో అక్రమంగా 350బస్తాల్లో 175 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసేందుకు పెద్దకొత్తపల్లి నుంచి కల్వకుర్తి వైపు తరలిస్తుండగా కొందరికి అనుమానం వచ్చి పట్టుకున్నారు. వెంటనే జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు పౌర సరఫరాల అధికారులను అక్కడికి పంపించారు. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ పట్టుకున్న లారీని అధికారులు వదిలేశారు. అంతా సవ్యమేనంటూ పచ్చజెండా ఊపేశారు. ఈ తతంగంలో జిల్లా అధికారులకు సదరు వ్యాపారి లక్షల్లో ముడుపులు ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇలా ప్రతి గ్రామం నుంచి నెల రోజులకోసారి రేషన్ బియ్యం ఆటోల ద్వారా మండల కేంద్రాలకు చేరుతోంది. అక్కడి నుంచి లారీల ద్వారా అనుకున్న ప్రదేశాలకు వెళ్తుంది. ఇదంతా ప్రతినెలా జనం కళ్లారా చూస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో సాధారణ విషయంగా మారిపోయింది.

రైస్‌మిల్లుల యజమానులపై పోలీసులకు ఫిర్యాదు


రైస్ మిల్లు యజమానిపై ఉప్పునుంతల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న డీఎస్‌ఓ మోహన్‌బాబు

ఉప్పునుంతల: జిల్లాలో సంచలనంగా మారిన పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ దొంగలపై సివిల్‌సప్లయ్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం మండలంలోని వెల్టూరు స్టేజీ వద్ద ఉన్న శ్రీనివాస రైస్‌మిల్లులో విజిలెన్స్ అధికారులు సోదాలు చేసిన విషయం విదితమే. శనివారం జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సివిల్‌సప్లయ్ అధికారి మోహన్‌బాబు, డీఎం బాల్‌రాజు శ్రీనివాస్ రైస్‌మిల్లు యజమాని నల్లగొండ జిల్లా డిండికి చెందిన ఆదం శ్రీరాములపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సదరు రైస్ మిల్లుకు పీడీఎస్ బియ్యం కోసం ధాన్యం మిల్లింగ్ చేయడానికి అనుమతి ఇవ్వలేదని, మిల్లు యజమాని సొంతంగా ధాన్యం రైతుల వద్ద కొనుగోలు చేసి ప్రభుత్వానికి స్టేట్ కూల్ రైస్ కింద బియ్యాన్ని ఒక ఏసీకే (270 క్వింటాళ్లు) పీడీఎస్‌కు అందజేసినట్లు డీఎస్‌ఓ తెలిపారు. జడ్చర్ల బఫర్ గోదాం వద్ద ఆ బియ్యాన్ని స్టేట్ కమిషనర్ ఆఫీస్ నుంచి వచ్చిన టీం తనిఖీ చేయగా అందులో కొంత పీడీఎస్ బియ్యం వినియోగదారుల నుంచి కొనుగోలు చేసి మిల్లులో బస్తాలు మార్చి రీసైక్లింగ్ చేసినట్లు నిర్ధారణ అయినట్లు చెప్పారు. సదరు మిల్లు యజమానిపై చట్టరీత్య కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డీఎస్‌ఓ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా వంగూరు మండలం తిప్పారెడ్డిపల్లి వద్ద ఉన్న వెంకటేశ్వర రైస్‌మిల్లు యజమాని గుండ్ల మల్లేష్‌పై వంగూరు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

'పది'లో నంబర్‌వన్‌గా ఉండాలి

- ఎస్సెస్సీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు: కలెక్టర్ శ్రీధర్
- తెలకపల్లి జెడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి హెచ్‌ఎంపై సస్పెన్షన్ వేటు
- డీఈఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాలో మార్చి నుంచి జరిగే పది పరీక్షల కోసం విద్యార్థులపై సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఈ.శ్రీధర్ ఆదేశించారు. శనివారం డీఈఓ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 9.30గంటలకు పరిశీలించిన సమయంలో ఉద్యోగులు ఇంకా రాకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశా రు. ప్రస్తుత విద్యా సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో ఉద్యోగులంతా శ్రద్ధగా పనిచేయాల్సిన అవసరం ఉందని, నిర్లక్ష్యం వహించరాదని పేర్కొన్నారు. హాజరు రిజిస్ట్రార్‌ను తెప్పించుకుని లేట్‌గా వచ్చిన వారికి గైర్హాజరు వేశారు. అనంతరం డీఈఓ చాంబర్‌లోని అన్ని ఫైళ్లను నిశితంగా పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థికి పది పరీక్షలే కీలకమని, ఇందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్ర త్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. 8, 9,10 తరగతులకు ఎస్ఏ–1,2 వంటి పరీక్షలు నిర్వహించిన జవాబు పత్రాలను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తామని అన్నారు. విద్యార్థులకు కావాల్సింది మార్కు లు కాదని, కనీస విషయ పరిజ్ఞానం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై పట్టు ఉండాలని పేర్కొన్నా రు. రాబోయే రెండు నెలల్లో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఆకస్మికంగా తనిఖీలు ఉంటాయని, ఆ సమయంలో అలసత్వం వహించిన వారిపై వేటు తప్పదని హెచ్చరించారు. మరికొద్ది రోజుల్లో జిల్లాకేంద్రంలో బయోమెట్రిక్ పరికరాలను అందుబాటులోకి తేనున్నామని గుర్తుచేశారు. రెండు నెలల క్రితం తెలకపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో పోలీస్ కేసులు నమోదు కాగా జిల్లా విద్యాధికారి ప్రత్యేకించి పాఠశాలను తనిఖీ చేశారు. ఆ సందర్భంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి హాజరు, మధ్యాహ్న భోజనం తదితర రికార్డుల నమోదులో అలసత్వం చేయడం, విధుల్లో నిర్లక్ష్యం చేసినట్లు గుర్తించి కలెక్టర్‌కు నివేదిక అందించారు. వాటిన పరిశీలించిన కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి అల్పాహారం కోసం సంబంధిత పాఠశాలల పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ఎస్ఎంసీ కమిటీ మెంబర్లు, పాఠశాల హెచ్‌ఎంలు సమన్వయం చేసుకుని విద్యార్థుల కోసం అల్పాహారం ఏర్పాటు చేయాలని సూచించారు.



శ్రమైక జీవనం

కలిసి పనిచేసినా.. భోజనం చేసినా అందులోని తృప్తే వేరు.. దేవరకద్ర మండలం గూరకొండ–పెద్దగోప్లాపూర్ మార్గమధ్యంలోని ఓ వ్యవసాయ పొలంలో నాట్లు వేయడానికి వచ్చిన కూలీలు మధ్యాహ్నం ఇదిగో ఇలా భోజనాలు చేస్తూ కనిపించారు. శ్రమైక జీవన సౌందర్యానికి అద్దం పట్టే ఈ దృశ్యాన్ని 'సాక్షి' తన కెమెరాలో బంధించింది.

– దేవరకద్ర రూరల్

200 సబ్సిడీ గొర్రెలు పట్టివేత

అలంపూర్: ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామ సమీపంలో ప్రభుత్వం అందించిన సబ్సిడీ గొర్రెలను పట్టుకున్నట్టు ఏఎస్ఐ రామచందర్‌జీ తెలిపారు. అనంతరపురం ప్రాంతానికి చెందిన రామంజనేయులు, సిద్ది పర్వతాలు, సిద్ది విష్ణులు వనపర్తి జిల్లా ప్రాంతంలో ప్రభుత్వం అందించిన గొర్రెలతోపాటు ఇతర గొర్రెలను కొనుగోళ్లు చేశారు. వాటిని జాతీయరహదారి గుండా కాకుండా ఇటిక్యాల, మానవపాడు, ఉండవల్లి మండలాల గ్రామాల మీదుగా పుల్లూరు శివారు వద్ద జాతీయరహదారి ఎక్కడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న పోలీసులు డీసీఎంను పరిశీలించారు. దాదాపు 357 గొర్రెలు ఉండగా అందులో 200 వరకు గొర్రెలు ప్రభుత్వం అందించినవిగా గుర్తించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ అధికారులు శిరిష, మాసుం బాష, సుమలతలను పిలిపించి పరిశీలించారు. వారు నిజం ఒప్పుకోవడంతో రామంజనేయులు, పర్వతాలు, విష్ణు, డ్రైవర్లపై కేసు నమోదుచేశారు.



గొర్రెలను పరిశీలిస్తున్న అధికారులు

కోరికతో వచ్చి.. ఖతమయ్యాడు

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం



లొంగిపోయిన సాదిక్



హత్యకు గురైన గంగిరెడ్డి

హన్వాడ(మహబూబ్‌నగర్): వివాహేతర సంబంధం ఓ వ్యక్తి హత్యకు దారి తీసింది. శనివారం అర్ధరాత్రి చోటు చేసుకున్న ఈ సంఘటన మండలంలో సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళితే.. ప్రకాశం జిల్లా రామయ్యపాలెంకు చెందిన గంగిరెడ్డి (34), అదే జిల్లా మార్కాపురంకు చెందిన సాదిక్ పాష భార్యతో కొన్ని రోజులుగా వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. విషయం తెలుసుకున్న సాదిక్ తన భార్యను గంగిరెడ్డి నుంచి దూరం చేసేందుకు మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం శేక్‌పల్లికి వలసవచ్చి మిషన్‌భగీరథ పనుల్లో మేస్త్రీగా పనికి కుదిరాడు. వారి అడ్రస్ తెలుసుకున్న గంగిరెడ్డి శుక్రవారం అర్ధరాత్రి ఇంటికి వచ్చాడు. సాదిక్ భార్య అతన్ని మందలించి వెళ్లిపొమ్మని చెప్పింది. నిద్రలేచిన సాదిక్ అతన్ని గుర్తించేలోగా గంగిరెడ్డి పరారయ్యాడు. చాలాసేపటి వరకు సాదిక్ ఇంట్లోకి రాకుండా ఆరుబయటే కావలి కాశాడు. గంగిరెడ్డి అతని కళ్లుగప్పి మళ్లీ ఇంటికి వచ్చాడు. కామంతో సాదిక్ భార్యను కలిసే ప్రయత్నం చేయగా గమనించిన సాదిక్ ఇంట్లో ఉన్న చాకుతో పొడిచాడు. గంగిరెడ్డి అరుస్తూ దూషిస్తుండగా అదే కత్తితో గొంతు కోశాడు. అనంతరం పోలీసులకు లొంగిపోయాడు. ఈ సంఘటనపై మహబూబ్‌నగర్ రూరల్ సీఐ, ఏఎస్ఐ వెంకట్‌స్వామి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు. గంగిరెడ్డి మృతదేహాన్ని మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

చిక్కరు.. దొరకరు!

పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగల ముఠా

- వనపర్తి జిల్లాలో వరుస దొంగతనాలు
- రెండు వారాల్లోనే పెబ్బేరు, కొత్తకోట, వనపర్తిలో..
- చోరీ జరిగిన ప్రతీసారి ఐదారు ఇళ్లల్లో బీభత్సం
- దొంగతనాలన్నీ ఒక ముఠా పనే..
- క్లూస్‌టీం తనిఖీల్లో సరిపోలిన వేలిముద్రలు
- వణికిపోతున్న జిల్లా ప్రజలు
- గస్తీ పెంచిన పోలీసు యంత్రాంగం





శివ అలియాస్ జబ్బార్,



మహ్మద్ ఖలీల్



మహ్మద్ సర్వర్

వనపర్తి విద్యావిభాగం: వరుస దొంగతనాలు అటు పోలీసులను.. ఇటు ప్రజలను కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. పోలీసులను సవాల్ విసురుతున్న దొంగలకు పగలూ, రాత్రి చోరీలకు పాల్పడుతూ దొరక్కుండా తప్పించుకుని తిరుగుతున్నారు. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ చిన్న ఆధారం కూడా లభించకుండా పక్కాప్లాన్‌తో ఉడాయిస్తున్నారు. ఒక్కసారి స్కెచ్‌వేస్తే కనీసం నాలుగు ఇళ్లతో ప్రారంభించి ఎనిమిది ఇళ్ల వరకు లూటీ చేస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన వరుస చోరీలన్నీ ఒకే ముఠా సభ్యులు చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. పైగా పెబ్బేరు, కొత్తకోట, వనపర్తి పట్టణాల్లో జరిగిన చోరీల్లో ఒకే రకమైన వేలిముద్రలు లభించినట్లు క్లూస్ టీం తనిఖీల్లో వెలుగుచశాయి.

పగలు రెక్కీ.. రాత్రి చోరీ

ఇప్పటివరకు పెబ్బేరు, కోత్తకోట, వనపర్తి పట్టణాల్లో జరిగిన దొంగతనాలన్ని తాళం వేసిన ఇళ్లను పగలు రెక్కి నిర్వహించి రాత్రి వేళల్లో పక్కా స్కెచ్‌తో చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. దొంగతనాలు నిర్వహించే ముందు చీపుర్లు, బండలు తుడిచే వస్తువులు అమ్మడం, పాతపేపర్లు, పాత ఇనుప సామాన్లు కొంటామంటూ వీధుల్లో తిరుగుతూ రెక్కి నిర్వహిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పగలు తాళం వేసిన ఇళ్లను పక్కాగా గుర్తించి రాత్రి వేళల్లో ఎలాంటి సందడి లేకుండా సులభంగా తాళాలు పగులగొట్టి విలువైన బంగారు, వెండి అభరణాలు, నగదును దోచుకెళ్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన దొంగతనాల్లో దొంగలు ఎలాంటి ఆనవాళ్లు దొరకకుండా జాగ్రత్తలు తీసుకున్నారని పోలీసులు చెబుతున్నారు.

తలనొప్పిగా మారిన చోరీలు

జిల్లాలో వరుస దొంగతనాలు పోలీసులకు తలనొప్పిగా మారితే ఇటు ప్రజలకు ఆందోళనలో నెట్టేశాయి. జిల్లాలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నా దొంగతనాల కేసులు మాత్రం పోలీసులకు అంతుచిక్కని ప్రశ్నగా మారింది. 15 రోజుల వ్యవధిలోనే వరుసగా మూడు ప్రాంతాల్లో పెద్దమొత్తంలో చోరీలు చేశారు. కేసుల దర్యాప్తు కొనసాగుతుండగానే మళ్లీ చోరీలు జరగడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

సీరియస్‌గా స్పందించిన పోలీసుశాఖ

ఈ వరుస దొంగతనాల కేసులపై ప్రజల నుంచి విమర్శలు అధికమవుతుండడంతో పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం జరిగిన అన్ని దొంగతనాల్లో దొంగలు, ఇళ్లు, బీరువాల తాళాలను తెరిచిన తీరు, ఇతర ఆధారాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అయితే శనివారం సాయంత్రానికి కాస్తా పురోగతి కనిపించినట్లు తెలుస్తోంది. దొంగతనం జరిగిన సంఘటనలో లభించిన వేలిముద్రల ఆధారంగా హైదరాబాద్‌కు చెందిన దొంగల ముఠాగా పోలీసులు గుర్తించారు. వీరంతా పాత నేరస్తులు కావడంతో వారి క్లూస్ టీం సేకరించిన వేలిముద్రలలో శివ అలియాస్ జబ్బార్ వేలిముద్రలు సరిపోవడంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ముఠాలో ఒకరిని వనపర్తి జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్లు కూడా సమాచారం. పట్టుబడ్డ నిందితుని సాయంతో మిగిలిన సభ్యుల కోసం గాలించగా గోవా సమీపంలో వారి సెల్‌ఫోన్ సిగ్నల్స్ గుర్తించినట్లు తెలిసింది. ఇటీవల వరుస దొంగతనాల్లో దోచుకున్న డబ్బులతో మిగిలిన సభ్యులు జల్సా చేసేందుకు గోవా, తదితర ప్రాంతాలకు వెళ్లినట్లు అర్థమవుతోంది. ముఠా సభ్యులందరు 30 ఏళ్లలోపు ఉన్న వారేనని తెలుస్తోంది.

అనుమానితుల ఫొటోలు విడుదల

జిల్లాలో విచ్చలవిడిగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా భావిస్తున్న ముగ్గురు పాత దొంగల ఫొటోలను వనపర్తి జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని శనివారం విడుదల చేశారు. హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ ఖలీల్ (29), శివ అలియాస్ జబ్బార్ (27), మహ్మద్ సర్వర్ (29) ఫొటోలను విడుదల చేశారు. ఈ ముగ్గురు హైదరాబాద్ కేంద్రంగా ఉంటూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పర్యటిస్తూ తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం వనపర్తి జిల్లాలో జరిగిన వరుస దొంగతనాల కేసుల్లో శివ అలియాస్ జబ్బార్ వేలిముద్రలు పాత రికార్డుల ప్రకారం సరిపోయాయి. దీంతో ఈ పాత దొంగలే వనపర్తి జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పోలీసుల అనునమానం. ఈ ముగ్గురు జిల్లాలో ఎక్కడ కనబడినా వెంటనే పోలీస్ కంట్రోల్ రూం 08545-233331, సీఐలు 94407 95721, 94407 95726, 94407 95737 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ జిల్లా ప్రజలను కోరారు.

ప్రజల సహకారం అవసరం

పగలైనా, రాత్రయినా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రజల సహకారంతోనే దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుంది.

– నాగశేఖరరెడ్డి, ఎస్ఐ, వనపర్తి

లారీ, కారు ఢీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు

బాలానగర్(జడ్చర్ల): మండల పరిధిలోని పెద్దాయపల్లి గేటు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. నారాయణపేటకు చెందిన లాయక్ అహ్మద్ తన కుటుంబసభ్యులు జరీనాబేగం, నజియాలతో కలిసి హైదరాబాద్‌కు కారులో బయల్దేరారు. పెద్దాయపల్లి గేటు వద్ద బాలానగర్ నుంచి గుండేడ్ వైపు రోడ్డు క్రాస్ చేస్తున్న లారిని కారు వెనక నుంచి వచ్చి ఢీ కొట్టింది. దీంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌కు తరలించారు.

గాయపడిన యువకుడు మృతి

మానవపాడు(అలంపూర్): గద్వాలలో డిసెంబర్ 30న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఖయ్యూం (25) అనే యువకుడు శనివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతిచెందాడు. సంఘటన జరిగిన రోజున కుటుంబ సభ్యులు కర్నూల్ ఆసుపత్రికి తీసుకెళ్లి వారం రోజులపాటు వైద్యం అందించినా లాభం లేకుండా పోయింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అంతర్జాతీయస్థాయికి ఎదగాలి

స్పోర్ట్స్

- శిక్షణను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- అట్టహాసంగా ప్రారంభమైన కస్తూర్బా క్రీడా అకాడమీ చాంపియన్‌షిప్

మహబూబ్‌నగర్ క్రీడలు: కస్తూర్బా గాంధీ క్రీడా అకాడమీ బాలికలు క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పిలుపునిచ్చారు. కస్తూర్బా క్రీడా అకాడమీల చాంపియన్‌షిప్ పోటీలను శనివారం జిల్లా పరిషత్ మైదానంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కస్తూర్బా విద్యాలయాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా క్రీడా అకాడమీలను ఏర్పాటు చేశామన్నారు. అకాడమీల్లో మెరుగైన క్రీడాశిక్షణ లభిస్తుందని, బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వచ్చే ఆరునెలల తర్వాత జరిగే జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు అకాడమీ క్రీడాకారిణులను పంపుతామన్నారు. దేశంలో ఎక్కడ పోటీలు జరిగినా వీరు పాల్గొని బాలికలు ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. నైపుణ్యంగల క్రీడాకారులను స్పోర్ట్స్ స్కూల్, హాస్టళ్లకు ఎంపిక చేస్తామన్నారు.

క్రీడా నైపుణ్యం వెలికి..

జిల్లా యువజన, క్రీడల అధికారిణి టీవీఎల్ సత్యవాణి మాట్లాడుతూ కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సహకారంతో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో కస్తూర్బా క్రీడా అకాడమీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ అకాడమీల గురించి రాష్ట్ర స్థాయిలో చర్చ జరుగుతుండడం సంతోషంగా ఉందన్నారు. బాలికల్లో క్రీడానైపుణ్యాన్ని వెలికితీసి వారిని ప్రతిభగల క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామన్నారు. జిల్లా విద్యాధికారి సోమిరెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎస్‌ఓ టీవీఎల్ సత్యవాణి, జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ పీడీ చెన్నవీరయ్య, కోచ్‌లు సునీల్‌కుమార్, ఖలీల్, పీఈటీలు ఆనంద్, రామన్న, మేరీపుష్ప, నిరంజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



30 మీటర్ల పరుగు తీస్తున్న బాలిక



ఓవరాల్ చాంపియన్ ధన్వాడకు ట్రోఫీ అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ, డీవైఎస్‌ఓ



విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్

ఓవరాల్ చాంపియన్ ధన్వాడ..

100 మీ, 200 మీ, 800 మీ పరుగు పందెంతోపాటు ఫ్లెక్సిబిలిటీ, వర్టికల్ జంప్, స్టాండింగ్ బ్రాడ్‌జంప్, షటిల్‌రన్, మెడిసిన్‌బాల్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్ అంశాల్లో పోటీలు నిర్వహించగా అన్ని విభాగాల్లో ధన్వాడ కస్తూర్బా అకాడమీ బాలికలు ప్రతిభకనబరిచి 28 పాయింట్లతో ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించారు. మాగనూర్ 27 పాయింట్లతో రెండోస్థానం, హన్వాడ 14 పాయింట్లతో మూడోస్థానంలో నిలిచారు. వీరికి మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ, డీవైఎస్‌ఓ సత్యవాణి ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు శ్రీధర్

మహబూబ్‌నగర్ క్రీడలు: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం ప్రారంభమయ్యే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు జిల్లాకేంద్రంలోని మోతీనగర్ ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీధర్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థిని శనివారం పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం రవీందర్, పీఈటీ బాలరాజు అభినందించారు. రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రతిభకనబరచాలని ఆకాంక్షించారు.



విద్యార్థితో హెచ్‌ఎం, పీఈటీ

11న సూపర్‌సెవన్ క్రికెట్ టోర్నీ

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లాకేంద్రంలో ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయస్థాయి సూపర్‌సెవన్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ సురేష్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాపిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఈ టోర్నీ 11న స్థానిక సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందని, 15న ముగింపు కార్యక్రమం ఉంటుందని వారు పేర్కొన్నారు.

వాలీబాల్ పోటీలు

హన్వాడ (మహబూబ్‌నగర్): మండలంలోని టంకరలో ఈ నెల 12 నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నేతాజీ యువజన సంఘం, నెహ్రూ యువకేంద్రం మహబూబ్‌నగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉత్కంఠ పోరులో జీసీసీ గెలుపు

అచ్చంపేట రూరల్: స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నీలో శనివారం జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. మధ్యాహ్నం సెషన్‌లో గద్వాల సీసీ జట్టు వర్సెస్ జీసీసీ హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గద్వాల జట్టు తొలి ఓవర్లలో చతికిలపడింది. 7 ఓవర్లలో 34 పరుగులకు 7 వికెట్లు కోల్పోయింది. ఓ దశలో 50 పరుగులకే కుప్పకూలే అవకాశాలు కన్పించాయి. బ్యాట్‌మెన్ ఫెర్రీ 68 (47), 9 ఫోర్లు, 3 సిక్స్‌లు, ఆబేద్ 19, 2 ఫోర్లతో ఎనిమిదో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యం అందించారు. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేశారు. జీసీసీ బౌలర్ అర్షిత్ 3-20-3 వికెట్లు తీశాడు. అనంతరం బరిలోకి దిగిని జీసీసీ జట్టు 4 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల నష్టానికి 131 పరుగులు చేసి సెమీ ఫైనల్‌కు చేరింది. గద్వాల జట్టు బౌలింగ్ జుబేర్ 4-30-2 వికెట్లు తీశాడు. చివరి ఓవర్‌లో 6 పరుగులు చేయాల్సి ఉండగా బ్యాట్‌మెన్ అర్షిత్ మొదటి బంతి మిస్ అయ్యాడు. రెండో బంతిని సిక్స్ కొట్టి జట్టుకు విజయాన్ని అందించారు. క్రీడా భిమానులు గద్వాల జట్టుకు మద్దతు పలికినా చివరి ఓవర్‌లో ఓటమి పాలైంది. గద్వాల జట్టు ఫీల్డింగ్, బౌలింగ్‌లో ఆకట్టుకుంది. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన జీసీసీ జట్టు అర్షిత్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. ఉదయం సెషన్‌లో రాయిచూర్ సీసీ, ఎస్‌ఈఎం జట్లు ఆడాల్సిన మ్యాచ్ రాయిచూర్ జట్టు రాకపోవడంతో క్రాస్ చేశారు. ఆదివారం ఉదయం మొదటి సెమీ ఫైనల్‌లో ఆర్‌ఎస్ కేఎస్ సీసీ, ఎస్‌ఈఎం జట్లు, మధ్యాహ్నం రెండో సెమీఫైనల్‌లో కేజీ వారియర్స్ వర్సెస్ జీసీసీ జట్లు తలపడనున్నాయని నిర్వాహకులు మంజూర్, గౌరీప్రసాద్, రాజు, అన్వర్, రహ్మతుల్లా తెలిపారు.



గద్వాల బ్యాట్‌మెన్ ఫెర్రీ

హలో సాక్షి..
నాగర్‌కర్నూల్ : 9493080108,
రూరల్ : 9553955696
టౌన్ : 9505219990
విద్యావిభాగం : 9059215121, 9704575988,
నాగర్‌కర్నూల్ క్రైం : 8886289624
కందనూలు : 9705377191
తాడూరు : 9440069118
తెలకపల్లి : 9705347087
తిమ్మాజీపేట : 8500180506

నిరుపయోగంగా చౌకీదార్ భవనం



బిజినేపల్లిరూరల్: అక్రమ కలపను నివారించేందుకు ప్రభుత్వం లక్షల రూపాయలు పెట్టి చౌకీదార్ భవనం మండల పరిధిలోని గంగారంలో నిర్మించారు. కానీ అధికారి లేక నిరుపయోగంగా మారింది. భవనాన్ని వినియోగంలోకి తెచ్చి అధికారిని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

మొక్కుబడి కాదు.. మొక్కే బడి

- అందిపుచ్చుకుంటున్న సాంకేతిక పరిజ్ఞానం
- విద్యార్థుల్లో ఆసక్తి రేకెత్తిస్తున్న ఉపాధ్యాయులు
- ఆదర్శం.. బిజినేపల్లి కస్తూర్బా విద్యాలయం

బిజినేపల్లి రూరల్: దుమ్ము కొట్టుకుపోయే గదులు.. ముట్టుకోగానే విరిగిపోయే సుద్ద ముక్కలు, నల్ల బల్లాలు, కాలు లేని కుర్చీలు, పిల్లలకు పాఠాలు చెప్పే తీరిక లేని ఉపాధ్యాయులు.. కస్తూర్బా అనగానే ఇంచుమించు ఈ దృశ్యాలే మన మదిలో మెదులుతాయి. కానీ వీటికి భిన్నంగా.. కార్పొరేట్‌కు దీటుగా విద్యా బోధన జరుగుతోంది. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా అన్ని సబ్జెక్టుల్లో ముందుకెళ్తున్నారు బిజినేపల్లి కస్తూర్బా విద్యార్థినులు.





బిజినేపల్లిలోని కస్తూర్బా పాఠశాల
డిజిటల్ క్లాసులు వింటున్న పదో తరగతి విద్యార్థులు

ప్రత్యేక పాఠాలు..

స్థానిక కస్తూర్బాలో ఆరు నుంచి పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులే కాక ప్రతిరోజూ డిజిటల్ ద్వారా ఆయా సబ్జెక్టుల్లో విద్యాబోధన చేయడంతో విద్యార్థులకు సులువుగా అర్థం చేసుకుని మెరుగు పడుతున్నారు. ఆంగ్లం, తెలుగు సబ్జెక్టులకు సంబంధించి రైమ్స్ ప్రదర్శించి బోధిస్తున్నారు. దీంతో విద్యార్థులు ఆసక్తిగా తిలకిస్తూ రైమ్స్ నేర్చుకుంటున్నారు. నిరంతరం సమగ్ర మూల్యాంకణం, కృత్యం ద్వారా బోధన, ఆటలతో పాఠశాల బోధనలో విద్యార్థులు త్వరగా గుర్తు పెట్టుకుని ఉపాధ్యాయులకు చెబుతున్నారు. ఉపాధ్యాయులకు ఈ విధానం ద్వారా కొంత సమయం ఆదా కూడా అవుతుంది. సబ్జెక్టుల్లోనే కాక విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, నీతి వ్యాఖ్యాలు, సామాజిక కార్యక్రమాలు తదితర విషయాలను డిజిటల్ క్లాసుల ద్వారా వివరించడంతో ప్రతిభ గల విద్యార్థులు చాలామంది ఆయా పోటీల్లో పాల్గొని ప్రశంసలు పొందుతున్నారు.

డిజిటల్ క్లాసులు బాగున్నాయి



కస్తూర్బాలో విద్యార్థులకు అందిస్తున్న డిజిటల్ బోధనలో ఎంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రయోగాలు కూడా త్వరగానే అర్థమవుతున్నాయి.

– కె.బిందు, పదో తరగతి, కస్తూర్బా

చూస్తేనే జ్ఞాపకం వస్తుంది..



డిజిటల్ క్లాసులలో చెప్పే పాఠాలు చూస్తేనే జ్ఞాపకం ఉంటున్నాయి. ఉదయం లేచి పుస్తకాలను కుస్తీ పట్టి చదవడం కన్నా కొన్ని చిత్రాలు, పాఠాలకు సంబంధించిన విషయాలు చూడటంతో త్వరగా అర్థమవుతున్నాయి. లెక్కల్లో ఇబ్బంది ఉంటే పాఠం చెప్పేటప్పటి కంటే క్లియర్‌గా డిజిటల్ విధానంలో చూడటమే బాగుంది.

– ఈ.సరిత, పదో తరగతి, కస్తూర్బా

క్షుణ్ణంగా తెలుస్తున్నాయి..



డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు సంబంధించిన విషయాలు క్షుణ్ణంగా తెలుస్తున్నాయి. చదువులో వెనకబడిన వారు ఉంటే వారికి డిజిటల్ క్లాసుల్లో బోధన విధానం చాలా నచ్చుతుంది.

– అనిత, ప్రత్యేకాధికారి, కస్తూర్బా

న్యూస్ బాక్స్

రుణాల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ: డీపీఎం



మాట్లాడుతున్న ఐబీ డీపీఎం శ్రీనివాసులు

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల గ్రామ సంఘాల సభ్యులు వివిధ సంక్షేమ పథకాల ద్వారా పొందిన రుణాల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐబీ డీపీఎం శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయ న మాట్లాడారు. గ్రామ సంఘాల పనితీరు, ఇచ్చిన రుణాల వసూళ్లు, లబ్ధిదారులు పొందిన రుణాలతో ఏవిధంగా అభివృద్ధి చెందారన్న అంశాలకు సంబంధించిన వివరాలను సేకరించాలని సిబ్బందిని కోరారు. ఏపీఎం ఈశ్వర్, సీసీ లక్ష్మణ్, జి.లక్ష్మణ్, గ్రామ సంఘం అధ్యక్షుడు పాల్గొన్నారు.

'మందకృష్ణను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం'

నాగర్‌కర్నూల్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ కోసం 23 ఏళ్లుగా శాంతియుత మార్గంలో ఉద్యమాన్ని నడిపిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణను టీఆర్‌ఎస్ నాయకులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని మాదిగ కళా మండలి జిల్లా అధ్యక్షుడు బాలస్వామి శనివారం అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింపచేస్తామని ఇచ్చిన హామీ మూడేళ్లు గడిచినా నేటికీ అలాగే ఉందని ఆరోపించారు. పరుశరాములు,జగదీష్,మశయ్య,బహుజననాయకులుఆంజనేయులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: ఎస్సీ వర్గీకరణ కోసం శాంతి యుతంగా నిరసన చేస్తున్న మందకృష్ణ మాదిగను అరెస్ట్ చేసి జైలుకు పంపడం దారుణమని, వెంటనే ఆయనను విడుదల చేయాలని శనివారం ఎమ్మార్పీస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహసీల్దార్ నుస్రత్‌సుల్తానాకు వినతిపత్రం అందజేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రతిఘటించాలి



మాట్లాడుతున్న ఈర్ల నర్సింహ

నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టేందుకు ప్రజా పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఈర్ల నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కేశవులు గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈర్ల నర్సింహ్మ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం దళితులు, మైనార్టీలపై దాడులకు పూనుకుంటుందని అన్నారు. పెద్ద నోట్ల రద్దు ద్వారా కార్మికుల ఉపాధిని దెబ్బతీశారని, నల్లధనం వెలికితీత, అవినీతి నిర్మూలనపై నోట్ల రద్దుతో మరింత దెబ్బ పడిందని, ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్ అన్ని విధాలా విఫలమైందని ఆరోపించారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోగల్గుతామని అన్నారు. జిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహ్మ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆనంద్‌జీ, వార్ల వెంకటయ్య, వేముల శ్రీను, విజయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొమ్ము భరత్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాల్, బొల్లెద్దుల శ్రీను, మల్లేష్, కిరణ్, బాల మురళి, దర్మతేజ, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తెలకపల్లి: మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రతిఒక్కరూ స్పందించాలని ఎంపీడీఓ కాళిందిని అన్నారు. మండల పరిధిలోని ఆలేరు, పెద్దూరు గ్రామాలను సందర్శించి సమస్యలను పరిశీలించారు. స్వచ్ఛ గ్రామాలుగా మార్చేందుకు అందరూ ముందుకు రావాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఆమెతోపాటు ఆలేరు సర్పంచ్ కోట్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సగరులను ఆదుకోవాలి

తాడూరు: మండల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లోని సగరులను ఆదుకోవాలని జిల్లా సగర సంఘం అధ్యక్షుడు ఆవుల భాస్కర్‌బాబుసాగర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సగరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. జిల్లాలోని సగర కులస్తుల స్థితిగతులను ప్రభుత్వం గుర్తించి వారికి సరైన వనరులు కల్పించి అన్ని రంగాలలో ఎదిగేందుకు కృషిచేయాలని అన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.20లక్షలు బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. సమావేశంలో సగర నాయకులు చిన్నయ్య, నిరంజన్, రామకృష్ణసాగర్, రాములు, కురుమూర్తి, శేఖర్, వెంకటయ్య, భాస్కర్, నిరంజన్ పాల్గొన్నారు.

ఆదివారం జనవరి | 7 | 2018 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

30.4°/15.4°

30.6/16.1

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్



హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

రైతులకు అండగా సీడ్ కార్పొరేషన్



మాట్లాడుతున్న చైర్మన్ బాలకోటేశ్వర్‌రావు

వంగూరు (కల్వకుర్తి): వేరుశనగ రైతులకు తెలంగాణ సీడ్ కార్పొరేషన్ అండగా ఉంటూ.. వారి సమస్యలను పరిష్కరిస్తుందని రాష్ట్ర సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బాలకోటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని తిరుమలగిరి వేరుశనగ విత్తనోత్పత్తి రైతు సహకార సంఘం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వేరుశనగ విత్తనాలను ఉత్పత్తి చేసిన రైతుల నుంచి నేరుగా సీడ్ కార్పొరేషన్ కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లించేందుకు కృషిచేస్తామన్నారు. కార్పొరేషన్‌లో నిధుల కొరత లేదన్నారు. రైతులు తయారు చేసిన విత్తనోత్పత్తిలో నాణ్యతను పాటించాలని సూచించారు. రైతులు సూచించిన అనేక అంశాలపై ఆయన స్పందించారు. రైతులు పండించిన పంటకు కూడా నికరమైన మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం ఆలోచిందన్నారు. అలాగే సేంద్రియ వ్యవసాయానికి సైతం పెద్దపీట వేస్తుందని, రైతులు ఏర్పాటు చేసుకున్న విత్తనోత్పత్తి సహకార సంఘంలో మరికొంత మంది రైతులను చేర్చుకుని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బ్రీడర్ సీడ్‌కు 41 శాతం, పౌండర్ సీడ్‌కు 33 శాతం సబ్సిడీ ఇస్తుందని గుర్తుచేశారు. సమావేశంలో విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ కేశవులు, వనపర్తి డీఎం విష్ణువర్ధన్‌రెడ్డి, సహకార సంఘం కార్యదర్శి అల్వాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు రామకృష్ణారెడ్డి, సరిత, ఏడీఏ శ్రీనివాసరాజు, వ్యవసాయాధికారిణి తనూజరాజు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం బాధ్యతగా భావిద్దాం

కలెక్టర్ రొనాల్డ్‌రోస్



విద్యార్థినులకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

పాలమూరు: ప్రమాదం.. ప్రసవం అయినా.. ఏ ఆపద వచ్చినా రక్తం చాలా అవసరమని అలాంటి పరిస్థితుల్లో రక్తనిల్వలు అధికంగా ఉండాలంటే ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి కలెక్టర్ హాజరై ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రక్తం చాలా అవసరం పడుతుందన్నారు. విద్యార్థినులు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. దీంతోపాటు తలసెమియా వ్యాధి పిల్లలు జిల్లాలో 172మంది ఉన్నారని అలాంటి వారికి కూడా రక్తం అధిక మొత్తంలో అవసరం పడుతుందన్నారు. 18నుంచి 65ఏళ్ల వారు ప్రతి మూడు నెలలకు ఓసారి రక్తదానం చేయడానికి అవకాశం ఉందని దీనివల్ల ఆరోగ్యం మరింత బాగుటుందన్నారు. అనంతరం కలెక్టర్ కళాశాల సమీపంలో మొక్కలు నాటారు.ఎన్‌టీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ బీబీ జైనాబ్, రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ శ్యామూల్, జగపతి రావు, డాక్టర్ ప్రతిభ, మంజుల, అధ్యాపకులు మంజుల, రాజేందర్, పుష్పలత, రాజేశ్వరి పాల్గొన్నారు

మెడికల్ ఇన్వాలిడేషన్ కేసులపై సమీక్ష

మహబూబ్‌నగర్ న్యూటౌన్: జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ ఆనారోగ్యంతో విధులు నిర్వహించలేకపోతున్న ఉద్యోగుల మెడికల్ ఇన్వాలిడేషన్ కేసులకు సంబంధించి శనివారం కలెక్టర్ రొనాల్డ్‌రోస్ తన చాంబర్‌లో కమిటీ సమక్షంలో సమీక్షించారు. మొత్తం 12కేసులకు గాను 10కేసులు పరిశీలించి మెడికల్ ఇన్వాలిడేషన్‌కు అనుమతి ఇచ్చారు. మిగతా రెండు కేసుల విచారణను వాయిదా వేశారు. ఇన్‌చార్జ్ డీఆర్వో వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ రాంచందర్, ఏఓ ప్రేమ్‌రాజ్ పాల్గొన్నారు.



కేసులను సమీక్షిస్తున్న కలెక్టర్

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీగా లేవు
రూ.50 గదులు	– ఖాళీగా లేవు
రూ.100 గదులు	– ఖాళీగా లేవు
రూ.500 గదులు	– ఖాళీగా లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీగా లేవు
వసంతోత్సవం	– ఖాళీగా లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీగా లేవు



నర్వలో ఇళ్ల కూల్చివేతపై విచారణ



క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు, గ్రామస్తులు

నర్వ(మక్తల్): మండల కేంద్రంలో రహదారి విస్తరణలో భాగంగా ఇళ్ల కూల్చివేతపై శనివారం నారాయణపేట డీఎల్‌పీఓ రమేష్ విచారణ చేశారు. నర్వకు చెందిన కె.అయ్యన్న మానవ హక్కుల కమిషన్‌కు బాధితుల తరపున ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆదేశాల మేరకు విచారణ అధికారిగా డీఎల్‌పీఓ వచ్చి గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ జరిపారు. గ్రామపంచాయతీ తీర్మాణాలను కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి చదివి వినిపించారు. ఆర్‌అండ్‌బీ ఏఈని వివరణ కోరగా ఈఎన్‌సీ నివేదిక మేరకు రహదారి విస్తరణ చేశామన్నారు. కూల్చివేతపై మా ప్రమేయం లేదన్నారు. దీనిపై బాధితులు, గ్రామస్తులు రాతపూర్వకంగా సోమవారం వరకు నారాయణపేట డీఎల్‌పీఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ సంఘటనపై గ్రామస్తులు, బాధితులు పెద్ద ఎత్తున రావడంతో ముందస్తుగా మరికల్ ఎస్‌ఐ జములప్ప, ఏఎస్‌ఐ ఖాజామైనోద్దీన్ అక్కడికి వచ్చారు. విచారణలో సిబ్బంది అనంత్‌రావు, ఈఓపీఆర్డీ పాండు, కార్యదర్శి శ్యాంసుందర్, గ్రామస్తులు, బాధితులు పాల్గొన్నారు.

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	154	180



భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

నాగర్‌కర్నూల్
ఆదివారం | జనవరి | 7 | 2018
7 సాక్షి

శ్రీమంతులు

నడిగడ్డ విద్యార్థులను దత్తత తీసుకున్న ఎన్‌ఆర్‌ఐలు

సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అన్నాదమ్ముళ్లు

విద్యాభివృద్ధి, సౌకర్యాల కల్పనకు కృషి

నాటా, ఆటా ఆధ్వర్యాన ఎన్నో కార్యక్రమాలు



పేద విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న నాటా ప్రతినిధులు, ఎమ్మెల్యే డీకే.అరుణ (ఫైల్)

ఓన మాలు దిద్దిన ఊళ్లలో సరస్వతీ నిలయాల అభివృద్ధి, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి వారు నిరంతరంగా పాటు పడుతున్నారు. పేద, ధనిక తేడా లేకుండా విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు తమవంతు కృషి చేస్తున్నారు. నేటి తరం విద్యార్థి లోకానికి బంగారు భవితకు బాట చూపుతున్నారు. నడిగడ్డ ప్రాంతానికి చెందిన ఎన్‌ఆర్‌ఐల ప్రోత్సాహంతో ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ (నాటా) ఆధ్వర్యాన జిల్లాలో పలు సేవా కార్యక్రమాలపై ఈనెల 9న ప్రవాసీ దివస్ జరుపుకోనున్న నేపథ్యంలో ప్రత్యేక కథనాలు..

– గద్వాల / గట్టు



'యాపదిన్నె' సోదరులు

అయిజ మండలం యాపదిన్నె గ్రామానికి చెందిన సోదరులు మురారి రమణారెడ్డి, మురారి మల్లికార్జున్‌రెడ్డి ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. వీరి విద్యాభ్యాసం అయిజ, గద్వాలలో కొనసాగింది. అమెరికాలో ఉద్యోగం చేస్తూ అక్కడి నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ (నాటా)లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ మేరకు ఏటా నాటా ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎన్నారైలు రమణారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి చొరవతో సర్కారుబడుల్లో సౌకర్యాలు సమకూరుతున్నాయి. దాంతోపాటు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించి పేదలకు మెరుగైన చికిత్స అందిస్తున్నారు. అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు.


మాచర్ల పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్డి

అదృష్టంగా భావిస్తాం



అమెరికాలో స్థిరపడినప్పటికీ జన్మనిచ్చిన, విద్యాబుద్ధులు నేర్పిన గడ్డను ఎన్నటికీ మరువం. వ్యక్తిగతంగానే కాకుండా 'నాటా' తరఫున సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం. గతంలో అనేక కార్యక్రమాలకు తమవంతు సహాయ, సహకారాలు అందించాం. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు సేవలందిస్తాం. నడిగడ్డ ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం.

– మురారి రమణారెడ్డి, ఎన్నారై

డిజిటల్ బోధన సులభం



డిజిటల్ తరగతి గదిని ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు దృశ్య రూపకంగా పాఠాలను బోధించడం సులభంగా మారింది. విద్యార్థులకు కూడా పాఠ్యాంశాలపై ప్రత్యక్షంగా పట్టు లభిస్తోంది. మాటల కన్నా దృశ్యాల ద్వారా బోధన చేపడితే విద్యార్థులకు త్వరగా అర్థమవుతుంది. 'ఆటా' వారు అందించిన డిజిటల్ తరగతి గదిని సద్వినియోగం చేసుకుంటున్నాం.

– నాగరాజు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు, మాచర్ల

ఆటా ఆధ్వర్యంలో కొన్ని కార్యక్రమాలు..

- మాచర్ల ఉన్నత పాఠశాలలో రూ.లక్షల వ్యయంతో డిజిటల్ తరగతి గది ఏర్పాటు చేశారు.
- విద్యార్థులకు రూ.లక్షన్నర విలువైన 50 డ్యూయల్ డెస్క్ బెంచీలు అందచేశారు. వీటిని ఇటీవలే కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీ, గద్వాల ఎమ్మెల్యే డీకే. అరుణ చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు.
- ఇదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం రూ.2.20 లక్షల వ్యయంతో మరుగుదొడ్డి నిర్మించారు.
- నెల క్రితం 'ఆటా' ఆధ్వర్యాన మాచర్లలో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.
- ఇప్పటికే మాచర్ల ప్రాథమిక పాఠశాలలో రెండు మరుగుదొడ్లు నిర్మించగా, బల్గెరలో ఒకటి, తప్పెట్లమొర్సులో మూడింటి నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

'నాటా' బాధ్యులకు కృతజ్ఞతలు



నేను ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నా. మండలంలోని వెంకంపేట నుంచి గద్వాలలోని పాఠశాలకు రావాలంటూ ప్రతీరోజు మూడు కిలోమీటర్లు ప్రయాణించాలి. బస్సులు లేక ఆటోలోనే రావాల్సి వచ్చేది. ఇటీవలే 'నాటా' తరఫున సైకిల్ అందించారు. ఇంకేముంది టైముకు బడికి వెళ్తున్నా.

– జ్యోతి, 10వ తరగతి

బాగా అర్థమవుతోంది



డిజిట్ తరగతి చాలా బాటుంది. ఇంతకు ముందు కూడా ఇలాంటి విన్నాం తప్ప ఎక్కడా చూడలేదు. ఉపాధ్యాయులు నోటి మాటగా చెప్పే పాఠాలే మాకు తెలుసు. కానీ ఇప్పుడు చూస్తూ వినడంద్వారా ప్రతీ పాఠం ఈజీగా అర్థమవుతోంది. సైన్స్, భౌతిక శాస్త్రానికి సంబంధించిన పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోగలగుతున్నాం.

– వీరేష్, 7వ తరగతి, మాచర్ల

పేదలకు 'ఆటా' తోడ్పాటు

చదువుకోవాలనే తపన ఉన్నా.. ఆర్థిక, సామాజిక పరిస్థితుల కారణంగా గట్టు మండలంలో చాలామంది పిల్లలు చదువులకు దూరమవుతున్నారు. ఓ వైపు ఉపాధ్యాయుల కొరత, మరో వైపు కనీస వసతుల లేమితో చాలామంది చదువుకు దూరం కావడంతో అక్షరాస్యతలో వెనకబడిన గట్టును గట్టెక్కించేందుకు అమెరికా తెలుగు అసోసియేషన్(ఆటా) ముందుకొచ్చింది. పేద విద్యార్థులు ఎక్కువ చదువుకుంటున్న సర్కారీ బడుల్లో కనీస వసతులను ఏర్పాటు చేసే దిశగా తోడ్పాటును అందిస్తోంది.


మాచర్ల ఉన్నత పాఠశాలకు 'ఆటా' అందజేసిన డ్యూయల్ డెస్క్ బెంచీలపై విద్యార్థులు

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 100మంది పేద బాలికలకు 'నాటా' ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్లను అందజేశారు. పాఠశాలలకు గ్రామాల నుంచి నడుచుకుంటూ, ఆటోల్లో వచ్చే వారి బాధలను గమనించి ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతోపాటు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతిగృహంలోని డిగ్రీ విద్యార్థులకు పది ల్యాప్‌టాప్‌లను అందజేశారు. గద్వాలలో కొనసాగుతున్న అంధుల ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం, పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష అందజేసింది. విద్యార్థుల సంక్షేమంతో పాటు క్రీడాకారులను, క్రీడలను ప్రోత్సహించడానికి తమవంతు బాధ్యతను చేపట్టింది. ప్రతిభ కలిగిన గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి గద్వాల క్రికెట్ అసోసియేషన్ అభివృద్ధికి రూ..3లక్షల చెక్కు అందజేశారు. అదేవిధంగా గ్రామీణ క్రీడల అభివృద్ధికి రూ.లక్ష ఇచ్చారు. ఎన్నారైలు రమణారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి అమెరికాలో ఉన్నప్పటికీ వారి తరఫున సేవా కార్యక్రమాలను సోదరుడు మురారి సోమశేఖర్‌రెడ్డి కొనసాగిస్తున్నారు.



ప్రణాళికాయుతంగా పాఠశాలల అభివృద్ధి



శాయిన్‌పల్లిలో విద్యార్థులకు అందజేసిన డబుల్ డోర్ డెస్కులు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: నాగర్‌కర్నూల్ మండలం మంతటికి చెందిన గడ్డంపల్లి వెంకట్‌రెడ్డి ఉన్నత చదువులు చదివి అమెరికాలో స్థిరపడ్డారు. తాను పుట్టిన ఊర్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు దీన స్థితిలో ఉండటాన్ని గమనించి రూ.లక్షతో విద్యార్థినులకు టాయిలెట్స్ నిర్మాణం చేపట్టారు. విద్యార్థుల కోసం రూ.20వేలతో ల్యాబ్ మెటీరియల్, రూ.1.38లక్షలతో ట్యాంకు, పైపులైన్, మైక్‌సెట్లను అందించారు. దీంతోపాటు రూ.13వేల విలువతో జిరాక్స్ మిషన్లను ఇచ్చారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వారికి నగదు ప్రోత్సాహకాన్ని రెండేళ్లుగా అందిస్తూ వస్తున్నారు. దీంతోపాటు సీపీఎస్ పాఠశాల భవనం కోసం అయ్యే స్థలం కొనేందుకు నగదు అందించారు. ఈ పాఠశాలలో విద్యార్థుల కోసం రూ.50వేల విలువతో డిజిటల్ క్లాస్, ప్రాథమిక పాఠశాలలో రూ.35వేల విలువైన వాటర్ ప్యూరిఫైర్, హనుమాన్ దేవాలయానికి రూ.2లక్షలు బహుకరించారు.

ఆలోచింపచేస్తున్నాయి



ఎన్ఆర్ఐలు కన్నతల్లి లాంటి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్నారు. ఎక్కడ ఉన్నా ఊరు, విద్యార్థుల అభ్యున్నతికి అప్పుడప్పుడు మాతో మాట్లాడుతుంటారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు చాలా మంచిగా చదువుతున్నారు. అందనిపి ఆలోచింపచేస్తున్నారు.

– కంది రాములు, మంతటి



మంతటి పాఠశాలలోని వాటర్ ప్లాంట్

బిజినేపల్లిలో..

బిజినేపల్లి మండలం శాయిన్‌పల్లికి చెందిన కూచకుళ్ల రేఖా రఘునాథ్‌రెడ్డి అమెరికాలో స్థిరపడినా తన తండ్రి కూచకుళ్ల జనార్దన్‌రెడ్డి పేరుతో ఉన్నత పాఠశాల కోసం మూడెకరాల స్థలాన్ని ఇచ్చారు. దాంతోపాటు పాఠశాలకు అవసరమయ్యే మరుగుదొడ్లు, విద్యార్థులకు అవసరమయ్యే బెంచీలు సైతం అందించారు. కూచకుళ్ల జనార్దన్‌రెడ్డి నాగర్‌కర్నూల్ మొట్టమొదటి ఎంపీగా పనిచేశారు. పాఠశాలతోపాటు గ్రామ పంచాయతీ, మహిళా సంఘం భవన నిర్మాణం కోసం స్థలాన్ని అందించారు.

జన్మభూమిని మరువని ఎన్ఆర్ఐలు
స్వగ్రామాల్లో అభివృద్ధి పనులు
పాఠశాలలకు భవనాలు, వాటర్ ప్లాంట్లు
సేవా కార్యక్రమాలకు సైతం చేయూత

రుణం తీర్చుకుంటున్న విజయుడు

నర్వ: పుట్టిన ఊరును అభివృది చేయాలని లంకాలకు చెందిన ఎన్ఆర్ఐ సదువు విజయభాస్కర్‌రెడ్డి సంకల్పించాడు. దానికితోడు గ్రామ యువక మండలి సభ్యుల అభ్యర్థన మేరకు గ్రామంలోని ప్రాథమిక, తను చదివిన నర్వ ఉన్నత పాఠశాలకు సాయం చేస్తున్నాడు. ప్రస్తుతం యూఎస్ఏలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కొనసాగుతూ ప్రాథమిక పాఠశాలకు రూ.1.50 లక్షలతో నీటి శుద్ధి యంత్రాన్ని అందించాడు. నర్వ ఉన్నత పాఠశాలలో మూడేళ్లుగా పదో విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నాడు. పాఠశాల వార్షికోత్సవాలకు రూ.10వేలు అందించాడు. జన్మభూమి రుణం తీర్చుకునేందుకు ఎలాంటి అవకాశం వచ్చినా ముందుంటానని, మన ఉన్నతికి కారణమైన పాఠశాలలను ప్రతి ఎన్ఆర్ఐ బలోపేతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. – విజయభాస్కర్‌రెడ్డి, ఎన్ఆర్ఐ



లంకాల పాఠశాలలో నీటి శుద్ధికేంద్రం



సామాజిక సేవలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్


సాక్షి వనపర్తి: కన్న ఊరు, విద్యాబుద్ధులు నేర్పిన బడి, ఉపాధ్యాయులే కాకుండా చిన్నతనంలో తాను పెరిగిన ప్రాంతాన్ని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగిన ఎప్పటికీ మరిచిపోకూడదు అంటారు వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చిన్నమందడికి చెందిన తెలంగాణ హాకీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొత్త అమరేందర్‌రెడ్డి.

మధ్య తరగతి కుటుంబంలో
వరకు వనపర్తిలోని ప్రభుత్వ
ఉన్నత చదువుల తర్వాత
స్థిరపడిన ఆయన హైదరాబాద్,
చేస్తున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
వ్యవహరిస్తున్నారు. ఈ సంస్థ 2
లాపాలు నిర్వహిస్తోంది. సుమారు
వేర్ ఇంజనీర్లకు ఉపాధి కల్పి
తీరిక లేకుండా ఉన్నా కొద్దిపా
వచ్చి సామాజిక సేవా కార్య



గ్రంథాలయానికి రూ.10లక్షలు

- ఓడీఎఫ్ లక్ష్య సాధనలో వెచ్చించాలని కలెక్టర్ నిర్ణయం
- బిల్లులు వచ్చాక గ్రంథాలయం ఏర్పాటు
- రెండు సత్కార్యాలకు దోహద పడిన ఎన్ఆర్ఐ హేమంత్‌రెడ్డి



కలెక్టర్ శ్వేతామహంతికి రూ.10లక్షల విరాళం చెక్కు అందజేస్తున్న ఎన్ఆర్ఐ హేమంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు(ఫైల్)

వనపర్తి: ప్రవాస భారతీయుడు వల్లపురెడ్డి హేమంత్‌రెడ్డి తన తండ్రి పేరుతో ఒక గ్రంథాల యం ఏర్పాటు చేయాలని నిశ్చయించుకున్నాడు. అందుకు కావాల్సిన రూ.10లక్షలను విరాళంగా చెక్కురూపంలో కలెక్టర్ శ్వేతామహంతికి అందజేశారు. హేమంత్ రెడ్డి ఇచ్చిన డబ్బును.. మరుగుదొడ్లు నిర్మించుకోలేని పేదలకు అందజేసి బిల్లులు వచ్చాక గ్రం థాలయానికి వెచ్చించాలని కలెక్టర్ నిర్ణయించారు. దీనికి హేమంత్‌రెడ్డి సమ్మతించారు. కలెక్టర్ ఈ నిధులను తన అధీనంలో ఉంచు కుని డబ్బులు వెచ్చించలేని పేద కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఈ నిధుల్లో నుంచి డబ్బులను ఉపయోగిస్తున్నారు. దాదాపుగా లక్ష్యం పూర్తికా వచ్చింది. 101కుటుంబాల కు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రవాస భారతీయుడు ఇచ్చిన విరాళం ఉపయోగపడిందని అధికారులు వెల్లడిస్తున్నారు.

పది వరకు ప్రభుత్వ పాఠశాలలోనే..

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే హేమంతచదువు పూర్తి చేశారు. ఆ తర్వాత ఉన్నత చదువులు, ఎంబీబీఎస్ హైదరాబాద్‌లో పూర్తి చేశారు. 20 ఏళ్ల క్రితం యూఎస్ఏకు వెళ్లి వైద్య వృత్తి చేసి అక్కడే స్థిరపడ్డారు.

1964లో ప్రైవేట్ స్కూల్ ఏర్పాటు

విద్యాభివృద్ధి తొలి అడుగులు పడుతున్న కాలంలోనే.. సుమారు 1964లో ఇక్కడి ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేదుకు ఎన్ఆర్ఐ హేమంత్‌రెడ్డి తండ్రి బాల్‌రెడ్డి రవీంద్రఠాగూర్ పేరుతో పాఠశాలను ఏర్పాటు చేశారు. పాలమూరు జిల్లా కేంద్రంగా సమత పేరుతో ఈ ప్రాంతవాసుల్లో చైతన్యం నింపేందుకు తొలితెలుగు వారపత్రికను ఏర్పాటు చేసి సుమారు ఎనిమిదేళ్లపాటు నడిపించారు. ప్రజల్లో విజ్ఞానాన్ని పెంచాలన్న తండ్రి కోరికను తనవంతుగా నెరవేర్చేందుకు ఈ విరాళం ఇచ్చినట్లు హేమంత్‌రెడ్డి వెల్లడించారు.

అడ్డాకుల: ఆయన ఉన్నత చదువులు చదివాడు.. అమెరికా వెళ్లి కుటుంబంతో స్థిరపడ్డాడు.. అయితే, షిరిడీసాయి భక్తుడు కావడంతో గ్రామంలో సాయి ఆలయం నిర్మించి తన భక్తిని చాటుకున్నాడు అడ్డాకులకు చెందిన డాక్టర్ గంగుల విజ

వారంతా ఉన్నత చదువులు పూర్తి చేశారు.. ఉద్యోగ రీత్యా విదేశాల్లో స్థిరపడ్డారు.. అయితేనేం కన్న తల్లి మాదిరిగానే ఉన్న ఊరును సైతం మరిచిపోలేదు.. ఊరికి ఉపకారులుగా మారి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.. రూ.లక్షలు వెచ్చించి స్వగ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు భవనాలు, ఆలయాలు నిర్మిస్తుస్తూ ఇంకొందరికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.. డబ్బు ఇచ్చి ఊరుకోకుండా స్వగ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు తరచుగా హాజరై భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశకత్వం చేస్తున్నారు. ఇలాంటి పలువురిపై ఈ వారం ప్రత్యేక కథనాలు...

ఊరిపై మమకారం.. సాయి ఆలయం

యభాస్కర్‌రెడ్డి. గంగుల నాగిరెడ్డి, బాలమ్మ దంపతుల పెద్ద కుమారుడు విజయభాస్కర్‌రెడ్డి 20ఏళ్ల క్రితం అమెరికా వెళ్లి న్యూజెర్సీలో స్థిరపడ్డాడు. పీహెచ్‌డీ చేసి గౌరవ డాక్టరేట్ పొందిన ఆయన మెర్క్ మందుల పరిశ్రమలో సీనియర్ కెమిస్ట్‌గా పని చేస్తున్నాడు. ఆయన భార్య జీ.గీత సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఉద్యోగం చేస్తోంది. తండ్రి నాగిరెడ్డి జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో అడ్డాకులలోని అంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సాయి ఆలయ నిర్మించాడు. 2007 నవంబర్ 28న బాబా విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేశారు. అంతేకాకుండా ఆలయంలో దీప నైవేద్యాలు, పూజారి వేతనాన్ని తనే చెల్లిస్తున్నాడు. అంతేకాకుండా సొంత ఊరిలో పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు అందజేసేందుకు ఏటా రూ.50వేల వరకు ఖర్చు చేస్తున్నట్లు విజయ్‌భాస్కర్‌రెడ్డి సోదరుడు విజయమోహన్‌రెడ్డి తెలిపారు.



అడ్డాకులలో నిర్మించిన సాయి మందిరం



కుటుంబ సభ్యులతో విజయభాస్కర్‌రెడ్డి



క్రీడాపోటీల ప్రారంభ సమావేశంలో కలెక్టర్, ఎస్పీలతో అమరేందర్‌రెడ్డి (కుడి నుంచి రెండో వ్యక్తి) (ఫైల్)

ఊరిపై ఉన్న మమకారంతో..



మా అన్న విజయభాస్కర్‌రెడ్డి అమెరికాలో స్థిరపడినా సొంత ఊరిపై మమకారం మాత్రం మరువలేదు. గ్రామంలో ఎప్పుడు గుర్తుండే విధంగా సాయిబాబా ఆలయం నిర్మించారు. పేద విద్యార్థులకు ఏటా సాయం చేస్తున్నారు. క్షణం తీరిక లేకుండా ఉండే ఉద్యోగం చేస్తున్నా తీరిక చేసుకుని ఊరి బాగుకు తనవంతు సాయం చేయడం గొప్ప విషయమే.

– **జీ.విజయమోహన్‌రెడ్డి, సోదరుడు, అడ్డాకుల**

చైనాలో ఉన్నా.. దాసర్‌పల్లిపై శ్రద్ధ

చిన్నచింతకుంట: పేదకుటుంబంలో పుట్టిన సుదర్శన్‌రెడ్డి చైనా దేశంలోని జియాంజి యూనివర్సిటీ ఎగ్జిస్ట్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ ఎకనామిక్స్ నాన్‌చాంగ్ చైనాలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. అయినా పుట్టిన ఊరు.. బడిని మరిచిపోలేదు. దాసర్‌పల్లిలోని యూపీఎస్ పాఠశాలలో కరెంట్ వైరింగ్ చేయించి ఫ్యాన్లను ఫిట్ చేయించాడు. అలాగే తాను చదువుకున్న జెడ్పీహెచ్‌ఎస్‌లో పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని అలాగే చదువుపై మక్కువ పెంచుకోవాలన్న ఉద్దేశంతో 10వ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నారు.

పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటా..



దాసర్‌పల్లిలో పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నాను. పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిద్దేందుకు జూన్ నెలలో గ్రామంలో దాదాపుగా 600కొబ్బరి మొక్కలు నాటించాను. గ్రామ స్టేజీవద్ద బస్‌షెల్టర్ ఏర్పాటుకు కృషిచేస్తాను. ముఖ్యంగా పేద విద్యార్థుల పైచదువులకు నావంతు సహాయసహకారాలు అందిస్తాను.

– **సుదర్శన్‌రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్‌ఆర్‌ఐ**

రికి ఉపకారులు

జన్మించిన ఆయన ఇంటర్ విద్యాసంస్థల్లో పూర్తిచేశారు. స్ట్రేలియాలో మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా కేంద్రంగా పని సర్వీసెస్ కంపెనీకి ఎండీగా 5 దేశాల్లో వ్యాపార కార్యక 100 మందికి పైగా సాఫ్ట్ చిన ఆయన వ్యాపారంలో టి ఖాళీ దొరికినా వనపర్తికి క్రమాల్లో పాల్గొంటున్నారు.

సారు సేవలు గర్వకారణం

అమరేందర్ రెడ్డి సారు మా పాఠశాలలోనే చదువుకోవడం గర్వంగా ఉంది. మాకు ఇటీవల కంప్యూటర్లు బహుకరించాడు. వాటి సహాయంతో చాలా విషయాలు నేర్చుకుంటున్నాం. మేము కూడా కష్టపడి చదువుకుని సారు మాదిరిగా ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే లక్ష్యం.

– **ఆర్.శ్రీకాంత్, 9వ తరగతి**





అమరేందర్‌రెడ్డి అందజేసిన కంప్యూటర్ల సాయంతో చదువుకుంటున్న విద్యార్థులు

ఎవరు కష్టపడొద్దని..

చిన్నతనంలో చదువుకునే రోజుల్లో తాను పడిన కష్టాలు ఇప్పటి విద్యార్థులు ఎదుర్కోవద్దనే ఉద్దేశంతో అమరేందర్‌రెడ్డి తాను చదువుకున్న పాఠశాలతో పాటు జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులకు అవసరమైన బెంచీలు, వాటర్ ప్యూరీఫైర్లు, డిజిటల్ విద్యాబోధనకు పరికరాలు అందజేస్తున్నాడు. జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే ముందుగా చదువు అవసరమని ఆయన నమ్ముతారు. భవిష్యత్‌లో ప్రజల ఆరోగ్యంపైన దృష్టి సారించి సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తానని తెలిపారు. కాగా, అమరేందర్‌రెడ్డి.. వనపర్తిలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయించడంతో పాటు చిన్నమందడిలోని పాఠశాలకు 5 కంప్యూటర్లు, మనిగిల్ల పాఠశాలలో డిజిటల్ తరగతి, 20మంది నిరుపేద విద్యార్థులు ఇంటర్, ఇంజనీరింగ్, పీజీ తదితర కోర్సులు చదివేందుకు ఆర్థిక సాయం, వనపర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్లు, ల్యాబ్ పరికరాలు, ఇతర సామగ్రి సమకూర్చారు. ఇంకా పెద్దమందడి, కొత్తకోటలోని ఆర్‌బీవీఆర్‌ఆర్, గద్వాల, వనపర్తి, గోపాల్‌పేటకు చెందిన క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందజేయడంతో పాటు 120మంది క్రీడాకారులు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సహకారం అందించారు. కళ్లులేని వారిని ఆదుకునే సాయినేత్ర ఫౌండేషన్‌కు ఆర్థిక సహకారం, కృష్ణా పుష్కరాల సమయంలో డిజిటల్ స్క్రీన్ బహుకరణ, రోటరీ క్లబ్ సభ్యుడిగా ఉండి పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు.

ప్రభుత్వ పాఠశాలకు సేవ



టీవీ ద్వారా విద్యార్థులకు డిజిటల్ పాఠ్యాంశాల బోధన

దామరగిద్ద: మండలంలోని మద్దెల్‌బీడ్‌కు చెందిన సూర్య భాస్కర్‌రెడ్డి స్వగ్రామంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఉన్నత చదువులు చదివిన ఆయన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా లండన్‌లో స్థిరపడ్డాడు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు గత సెప్టెంబర్‌లో రూ.60వేల విలువైన వివిధ సామగ్రిని ప్రదానం చేశారు. వచ్చే ఏడాది నుంచి పాఠశాల విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు అందించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇంకా మద్దెల్‌బీడ్ పాఠశాలకు తన కొడుకు సూర్య శ్రేయాంష్‌రెడ్డి పుట్టిన రోజు గతేడాది సెప్టెంబర్ 9న రూ.60వేల విలువైన ఎల్‌ఈడీ టీవీ, ఆటవస్తువులు (రంగులరాట్నం, జారడుబండ) ప్రదానం చేశారు.



లండన్‌లో ఉంటున్న భాస్కర్‌రెడ్డి దంపతులు



విద్యాభివృద్ధికి చేయూత



ఎందరో పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలకు అందులో మా సొంత ఊరి పాఠశాలకు చేయుతనివ్వడం నా కనీస ధర్మంగా భావిస్తాను. మా నాన్న గారి పేరుతో పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం పొందడంలో ఆనందంగా ఉంది. డబ్బు, పేరు ప్రఖ్యాతులు శాశ్వతంకాదు. ఉన్నంత కాలంలో చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయి. పేదల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేతనైనంతలో చేయూతనివ్వాలి.

– జైపాల్‌రెడ్డి, యూఎస్‌ఏ



జెపాల్‌రెడ్డి నిర్మించిన పాఠశాల భవనం

నాన్న జ్ఞాపకం.. ఊరిపై మమకారం

కోస్గి: సొంత కుటుంబాన్ని, చివరకు జన్మనిచ్చి న తల్లిదండ్రులను సైతం పట్టించుకోని వారు ఉన్న ఈ రోజుల్లో.. తన తండ్రిని స్మరించుకుంటూ పుట్టిన ఊరికి సేవ చేసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు ఎన్‌ఆర్‌ఐ జైపాల్‌రెడ్డి. మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన జైపాల్‌రెడ్డి 20ఏళ్ల క్రితం యూఎస్‌ఏకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. తాను పుట్టిన ఊరికి ఏదో చేయాలనే సంకల్పంతో తన కుటుంబ సభ్యులతో చర్చించాడు. గ్రామంలో ఉన్న పాఠశాలలో ఒకే తరగతి గది ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్నాడు. ఈ క్రమంలో 2005లో సొంతంగా రూ.10లక్షల వ్యయంతో తన తండ్రి దివంగత పుల్లంగారి వెంకట్‌రెడ్డి స్మారకంగా రెండు గదులను నిర్మించాడు. నాటి నుంచి నేటి వరకు పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తూ అడిగిన సహాయం అందిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. గతేడాది పాఠశాలకు కంప్యూటర్లను సైతం అందించారు.



జనవరి 9న ప్రవాసీ దివస్

రైతుల కోసం

కేకే రెడ్డి ట్రస్టు

దేవరకద్ర: ఎన్‌ఆర్‌ఐగా ప్రత్యేకత ఉన్న వ్యక్తి కొత్త బసిరెడ్డి ఇటు సాంకేతింగా తన ముద్రను వేస్తు మరోపక్క రాజకీయంగా సుపరిచితునిగా స్థానం సంపాదించుకున్నాడు. డిజిటల్ రంగంలో వస్తున్న మార్పులను పుష్కర కాలం క్రితమే గుర్తించి సీని పరిశ్రమకు మొదటగా పరిచయం చేసి వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారు. నేడు డిజిక్వెస్ట్ స్టూడియోను స్థాపించి నూతన ఒరవడులు సృష్టిస్తున్నాడు.

పేరూర్ టు అమెరికా..

దేవరకద్ర మండలం పేరూర్‌కు చెందిన రాజకీయ దురంధరుడు మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయాలలో కీలకంగా పనిచేసిన జడ్పీ చైర్మన్ కేకే రెడ్డి, రాష్ట్రంలో మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యేగా అలంపూర్ నుంచి ఎన్నికయిన జయలక్ష్మీదేవమ్మ కుమారుడు కొత్త బసిరెడ్డి. హైదరాబాద్‌లో అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తిచేసిన తరువాత జర్మనీలో పీజీ పూర్తి చేశారు. ఆ తరువాత యూఎస్‌ఏలో ప్రొడ్యూసర్ డిప్లోమా చేసి అక్కడే మూడు దశాబ్దాల పాటు స్థిరంగా ఉండి వ్యాపారంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు. బసిరెడ్డికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆమెరికా తెలుగు సంఘానికి ఉపాధ్యక్షులుగా ఉంటు ప్రవాసాంధ్రులకు విశేష సేవలందించారు.

పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు

మనిషికి కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు. లక్ష్యంతో పాటు సాధించాలనే పట్టుదల ఉండాలి. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. క్రమశిక్షణ సమయపాలనతో ఉంటే ఏరంగంలో అయినా రాణించవచ్చు. – కె.బసిరెడ్డి

హాలీవుడ్ హీరో ఆర్నాల్డ్ స్వార్జ్ నెగర్‌తో..



రీల్ నుంచి డిజిటల్..

సినీ పరిశ్రమలో మార్పుకు మొదట శ్రీకారం చుట్టిన ఘనత బసిరెడ్డికి దక్కుతుంది. హైదరాబాద్‌లో డిజిక్వెస్ట్ స్టూడియో స్థాపించి నూతన ఒరవడికి నాందిగా నిలిచారు. రీల్ లేకుండానే సినిమాను తీసే విధానం అమలు చేశారు. మొదటగా సొంతఊరు సినిమా డిజిటల్ విధానంలో తీసి అందరి మన్ననలు పొందారు. ఏపీ ప్రభుత్వం హయాంలో ఉత్తమ చిత్రంగా అవార్డుతో పాటు నాలుగు నంది అవార్డులను దక్కించుకుంది. తరువాత గంగపుత్రులు సినిమా తీసి మూడు నంది అవార్డులు సాధించారు.

రైతులకు సహాయం..

రెండు దశాబ్దాల క్రితమే కేకే రెడ్డి ట్రస్టు ద్వారా పేరూర్ గ్రామ రైతులకు ఆర్థికంగా సహకారం అందించారు. ఇంకా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఎందరికో చదువుకోవడానికి విద్యాదానం చేశారు. ఇంకా పలు సేవా కార్యక్రమాలలో తనవంతుగా సహాయ పడుతున్నాడు.



దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో బసిరెడ్డి

రుణం తీర్చుకుంటున్న రమణ

జడ్చర్ల టౌన్: పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాలను విస్మరించకుండా తనవంతుగా సామాజిక సేవ చేస్తున్నాడు జడ్చర్లకు చెందిన ప్రవాస భారతీయుడు నందం రమణ. బాదేపల్లికి చెందిన నందం రమణ 13ఏళ్ల క్రితం సింగపూర్ వెళ్లి సాఫ్ట్‌వేర్ కంపెనీలో మేనేజర్‌గా అక్కడే స్థిర పడ్డాడు. అయితే, తన ప్రగతికి కారణమైన పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు 2015నుంచి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మీడియంలలో పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన ఒక్కో మీడియంలో బాలురు, బాలికలకు వేరు వేరుగా ఆరుగురు విద్యార్థులకు రూ.3వేలు చొప్పున పురస్కారం అందజేశారు. 2016, 2017ల్లోనూ ఇదే ఆనవాయితీ కొనసాగించాడు. ఈ ఏడాది జనవరి 26న సైతం విద్యార్థులకు నగదు పురస్కారం ఇచ్చేందుకు సింగపూర్ నుంచి రానున్నారు. అంతేకాకుండా బాదేపల్లి జెడ్పీహైస్కూల్ అభివృద్ధికి రూ.లక్ష అందజేస్తానని నందం రమణ తెలిపారు.

ఆలయానికి రూ.7లక్షలు

బాదేపల్లిలోని రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయానికి ప్రవాస భారతీయుడు రాకేష్ రూ.7లక్షల విరాళాన్ని అందజేశాడు. హైదరాబాద్‌కు చెందిన రాకేష్ పదేళ్లుగా ఆస్ట్రేలియాలో ఉంటున్నాడు. జడ్చర్ల మహాలక్ష్మి సేవాట్రస్టుకు చెందిన చిత్తనూరి రామకృష్ణకు హైదరాబాద్‌లో ఎంసీఏలో క్లాస్‌మేట్ కావటం వల్ల ఆలయ నిర్మాణాన్ని తెలపగా ఆస్ట్రేలియా నుంచి స్వామికి అవసరమైన వెండి తొడుగుకోసం గతేడాది ఫిబ్రవరిలో నిర్వహించిన బ్రహ్మోత్సవాల సమయంలో రూ.7లక్షలను అందజేశారు.

వాసవీ క్లబ్ ద్వారా..

బాదేపల్లికి చెందిన చిత్తనూరి ప్రవీణ్ కుమార్, అమరవాది శ్రీకాంత్ కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలో ఉంటున్నారు. రెండేళ్లక్రితం ఆస్ట్రేలియాలో వాసవీక్లబ్‌ను ప్రారంభించారు. అక్కడ నిధులు సేకరించి జడ్చర్లలో సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా జడ్చర్ల డిగ్రీకళాశాల మైదానంలో గతేడాది సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఊరుకొండపేట హైస్కూల్‌లో విద్యార్థులకు నోటుపుస్తకాలు అందజేశారు.

పోలేపల్లిలో చవ్వా విజయ్‌కుమార్ సేవలు

బాదేపల్లి పట్టణానికే చెందిన చవ్వా విజయ్‌కుమార్ ప్రస్తుతం న్యూయార్క్‌లో ఉంటున్నాడు. పాతికేళ్లక్రితం విదేశాలకు వెళ్లిన ఆయన దశాబ్దం క్రితమే పోలేపల్లి జెడ్పీహైస్కూల్‌లో విద్యార్థులకు నోట్స్, బుక్స్ పంపిణీచేశారు. వాటర్‌ట్యాంక్ సైతం బహుకరించారు.



బాదేపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థికి నగదు పురస్కారం అందజేస్తున్న రమణ దంపతులు (ఫైల్)



చెంగావి రంగుచీర...

అడవి పందుల నుంచి పంటను కాపాడుకునేందుకు రైతులు పొలం చుట్టూ పాతచీరలు కడుతున్నారు. రాత్రివేళ పందులు పంటను నాశనం చేస్తుండటంతో ఈ ఉపాయం అమలుచేస్తున్నారు. దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్ సమీపంలో వేరుశనగ సాగు చేస్తున్న ఓ రైతు, పొలంచుట్టూ కట్టిన రంగురంగుల చీరలు ఇవి.

– దేవరకద్ర రూరల్

ఈడీని దూషించిన వారిని శిక్షించాలి

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జేఏసీ నాయకులు



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నాయకులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్ : ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయ్‌కుమార్‌ను అసభ్యకర పదజాలంతో దూషించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం కలెక్టరేట్‌లోని డీఆర్వో చాంబర్‌లో జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని జేఏసీ నాయకులు రామకృష్ణగౌడ్, రామకృష్ణారావు, శ్రీనివాస్ ఆరోపించారు. ఉద్యోగులను వేధించే వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కొందరు సంఘాల పేరుతో అధికారులను వేధిస్తూ, వసూళ్లకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇన్‌చార్జ్ డీఆర్వో వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ అధికారి దుర్గయ్య, యూనియన్ నాయకులు చంద్రానాయక్, జ్ఞానేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీటీసీ బరిలో ఏడుగురు..

ఉమ్మడి జిల్లాలో 3స్థానాలకు ఉప ఎన్నికలు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) / పాన్‌గల్ : ఉమ్మడి జిల్లాలో మూడు ఎంపీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. మక్తల్ మండలంలోని లింగంపల్లి, నర్వలోని కనుమనూర్, పాన్‌గల్ మండలంలోని గోపల్ దిన్నె ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. గతనెల 27వ తేదీ నుంచి ఈనెల 2వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించారు. నామినేషన్ల ఉపసంహరణకు శనివారం నాటితో గడువు ముగిసింది. దీంతో పోటీలు ఉన్న అభ్యర్థులు ఎవరనేది తేలింది. మక్తల్ మండలంలోని లింగంపల్లిలో ముగ్గురు ఇండిపెండెంట్లు బరిలో ఉన్నారు. నర్వలోని కనుమనూర్ మండలంలో టీఆర్ఎస్, కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కొక్కరు బరిలో ఉన్నారు. వనపర్తి జిల్లాలోని పాన్‌గల్ మండలంలోని గోపల్‌దిన్నెలో టీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి ఒక్కొక్కరు బరిలో ఉన్నారు. 11వ తేదీన ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్, 13న కౌంటింగ్ ఉంటుందని అధికారులు తెలిపారు.

గోపల్‌దిన్నెలో ఇద్దరు..

పాన్‌గల్ ఉమ్మడి మండలంలోని గోపల్‌దిన్నె ఎంపీటీసీ స్థానానికి పోటీలో ఇద్దరు ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్వరణ్‌సింగ్ తెలిపారు. టీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయగా శనివారం టీడీపీ అభ్యర్థి కుర్మయ్య పోటీ నుంచి తప్పుకున్నారని తెలిపారు. దీంతో టీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీదేవమ్మ, కాంగ్రెస్ అభ్యర్థి పెద్ద వెంకటయ్య మాత్రమే బరిలో ఉన్నారని చెప్పారు.

అన్ని ఏర్పాట్లు చేశాం..



ఉమ్మడి జిల్లాలో 3 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు 11న నిర్వహిస్తాం. పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసు కుంటున్నాం. ఎన్నికల నియమావళి ప్రకారం అన్ని ఏర్పాటు చేశాం.

– కొమరయ్య, జెడ్పీ సీఈఓ

సెక్షన్ 30ను వెంటనే ఎత్తివేయాలి

మహబూబ్‌నగర్ రూరల్ : 1891లో బ్రిటీష్ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులపై రాజద్రోహం కింద పెట్టిన సెక్షన్ 30ని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అమలుచేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు కుట్ర పన్నిందని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహయ్య అన్నారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా అధ్యక్షుడు బాలరాజు అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే సెక్షన్ 30ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ప్రేమ్‌కుమార్, నరేందర్‌రాజ్, లక్ష్మయ్య, బాలకిష్టయ్య, ఆంజనేయులు, మునిస్వామి, అశోక్‌కుమార్, గోపాల్ పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి..



వాగ్వాదానికి దిగిన టీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూర్ : రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలే మళ్లీ అధికారంలోకి తెస్తాయని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆశిరెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆత్మకూర్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో టీఆర్ఎస్‌వీ నాయకులతో సమావేశమయ్యారు. కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. కార్యక్రమంలో కల్యాణ్‌రెడ్డి, అనిల్‌ముదిరాజ్, నర్సింహనాయుడు, అంజి, సుల్తాన్, రిజ్వాన్, మనోహర్, నవీన్, భీంరాజ్, శివ ఉన్నారు.

ఇరువర్గాల మధ్య తోపులాట..

స్థానిక ఎమ్మెల్యేకు, ఇక్కడి నాయకులకు సమాచారం లేకుండా ప్రత్యేక సమావేశాలు ఏమిటని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, ఆశిరెడ్డితో వాగ్వాదానికి దిగారు. వెంటనే వెళ్లిపోవాలని పట్టుబట్టారు. సమాచారం లేకుండా సభలు నిర్వహిస్తే సహించబోమని స్పష్టం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు కల్పించుకుని శాంతింపజేయడంతో గొడవ సద్దుమనిగింది.

న్యాయవాదుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

గద్వాల క్రైం: న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా న్యాయవాదుల అధ్యక్షుడు అనంతరెడ్డి అన్నారు. శనివారం గద్వాల బార్ అసోసియేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 20న మహబూబ్‌నగర్‌లో న్యాయవాదుల సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లానుంచి న్యాయవాదులు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం తెలంగాణ స్టేట్ ఫెడరేషన్ న్యాయవాదుల క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణమూర్తి, వసంతరావు, విజయ్‌కుమార్, వెంకటేష్, మధుసూదన్‌బాబు, రమేష్, రాములు, సోంశేఖర్, రవి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

యాక్షన్ ప్లాన్‌తోనే పోలియో నివారణ



మాట్లాడుతున్న రాఘవేంద్ర పటేల్

వనపర్తిటౌన్ : పల్స్ పోలియో నివారణే లక్ష్యంగా రిపోర్టింగ్ సూపర్‌వైజర్‌ల యాక్షన్ ప్లాన్ పర్‌ఫెక్ట్‌గా ఉండాలని పోలియో నిర్వహణ నిఘా రాష్ట్ర మెడికల్ అధికారి రాఘవేంద్రపటేల్ అన్నారు. ఈనెల 28నుంచి 30వరకు నిర్వహించే పోలియో కార్యక్రమంపై శనివారం డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా ప్రభుత్వ ఉద్దేశానికి భంగం కలుగుతుందన్నారు. జిల్లాలోని పలు పీహెచ్‌సీల సూపర్‌వైజర్‌ల యాక్షన్ ప్లాన్ సక్రమంగా లేదని మండిపడ్డారు. రిమోట్ ఏరియాల్లో ఏ విధంగా చుక్కల మందు వేయాలో ముందస్తుగా గుర్తిస్తేనే లక్ష్యం చేరుకుంటామని అన్నారు. కాగా, పోలియో నివారణకు మూడు రోజుల కార్యక్రమం చేపడుతున్నామని, ఒక్క చిన్నారి కూడా మిగలవద్దని చెప్పారు.

నిధుల ఖర్చుపై సమీక్ష

నేషనల్ హెల్త్ మిషన్ బడ్జెట్‌లో భాగంగా శనివారం డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ఎన్‌ఎంఎస్ అడ్మిస్ట్రేషన్ ఆఫీసర్ నాగరాజు సమీక్షించారు. వనపర్తి జిల్లాలోని పీహెచ్‌సీల్లో ఉండే జూనియర్ అకౌంటెంట్స్, సీనియర్ అకౌంటెంట్స్‌తో ఎన్ని నిధులు, ఏ ప్రాతిపదికన, ఎక్కడెక్కడ ఖర్చు చేశారు? మిగులు బడ్జెట్ ఎంత.. ఇలా పలు అంశాలపై సమీక్ష సాగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ.శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్ జె.శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ మద్దిలేటితో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు అచ్చంపేటకు ఉప ముఖ్యమంత్రి కడియం

అచ్చంపేట : అచ్చంపేట పట్టణంలోని స్మృతి వనం దగ్గర ఈనెల7న ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు విద్యాశాఖ మంత్రి కడియం శ్రీ హరి చేతుల మీదుగా వాటర్‌గ్రిడ్ పనులను ప్రారంభించనున్నట్లు న గరపంచాయతీ చైర్మన్ కె.తులసీరాం చెప్పారు. మిషన్ భగీరథ ప థకం ద్వారా అచ్చంపేట పట్టణానికి మంచినీటి సరఫరా చేసే పనులను ఆయన ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం అగిరేకుల శేఖ రయ్య ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. ప్రజాప్రతనిధులు, అధికారులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

మంత్రి పర్యటన ఇలా..

ఉదయం 11.30గంటలకు పదర మండలం రాయలగండి వద్ద ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు కడియం శ్రీహరి శంకుస్థాపన చేస్తారు. 12.15 గంటలకు అమ్రాబాద్‌లో పూర్వవిద్యార్థుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం అచ్చంపేటకు చేరుకుని మధ్యాహ్నం 2గంటలకు మిషన్ భగీరథ పనులు ప్రారంభిస్తారు. 3గంటలకు కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు.

అభివృద్ధి పథంలో తెలంగాణ

రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ సామ్యేల్



మాట్లాడుతున్న సామ్యేల్

సాక్షి, గద్వాల : సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సామ్యేల్ అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలోని పుటాన్‌పల్లిలో గిడ్డంగులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 3లక్షల మెట్రిక్ టన్నుల ప్రైవేటు గిడ్డంగులు, 18లక్షల మెట్రిక్ టన్నుల ఏఎంసీ గిడ్డంగులు, 4లక్షల మెట్రిక్ టన్నుల సీడబ్ల్యూసీ గిడ్డంగులు, 4లక్షల మెట్రిక్ టన్నుల ఎఫ్‌సీఐ గిడ్డంగులు ఉన్నాయని అన్నారు. అవసరం మేరకు గద్వాలలోనూ కొత్త గోడౌన్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వాలు గిడ్డంగులలో పనిచేస్తున్న హమాలీలను నిర్లక్ష్యం చేశాయని పేర్కొన్నారు. అయితే, తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత హమాలీలకు పీఎఫ్, ఈఎస్‌ఐ వర్తింపజేయాలని లేబర్ కాంట్రాక్టర్లను ఆదేశించడం జరిగిందన్నారు. మార్కెట్ కమిటీల్లో ఎప్పుడూ లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేశవ్, గద్వాల ఎంపీపీ సుభాన్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సాక్షి
నాగర్‌కర్నూల్
ఆదివారం | జనవరి | 7 | 2018
మన నాగర్‌కర్నూల్
12



వెండితెర



నాగర్‌కర్నూల్‌లో

రవి: ఎంసీఏ

రమణ: ఒక్కడు మిగిలాడు

రామకృష్ణ: నేను నాప్రేమ కథ

అథ్లెటిక్స్ శిక్షణ శిబిరం ప్రారంభం

బిజినేపల్లిరూరల్: జిల్లా గురుకుల పాఠశాలలో జిల్లా జట్టుకు ఎంపికైన 25మంది క్రీడాకారులకు రెండు రోజులపాటు బిజినేపల్లి సాంఘిక సంక్షేమ గురుకులాల్లో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని కోచ్ శ్రీనుయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణలో పరుగు పందెం, షార్ట్‌పుట్, లాంగ్ జంప్, హైజంప్‌లలో క్రీడాకారులకు మెళకువలు నేర్పించి హైదరాబాద్‌లో జరగబోయే నాలుగో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ అండర్–10,12,14 సంవత్సరాల్లోపు బాల, బాలికలకు శిక్షణనిచ్చి వారు పోటీలో పాల్గొనేందుకు పంపుతామని వారు తెలిపారు. ప్రిన్సిపాల్‌బాలీశ్వరయ్య, అసోసియేషన్ సభ్యుడు విజయ్‌కుమార్,వ్యాయామఉపాధ్యాయులు రాజేందర్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



తెలకపల్లిలో బహుమతులు అందజేస్తున్న సర్పంచ్



వనపట్లలో ముగ్గును పరిశీలిస్తున్న నాయకులు



ముగ్గులను పరిశీలిస్తున్న సర్పంచ్, పాఠశాల సిబ్బంది

తెలకపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండలంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో పలువురు విద్యార్థులు, మహిళలు పోటీ పడ్డారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి కింద పద్మ, ద్వితీయ బహుమతికి జోత్స్న, తృతీయ బహుమతికి సరిత ఎంపికయ్యారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఎంపీటీసీ భాగ్యమ్మ, నర్మద, సత్యనారాయణ, కురుమూర్తి, వెంకటేష్ ఉన్నారు. లక్నారంలో సర్పంచ్ పల్లవి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం వనపట్ల, ఉయ్యాలవాడ ఆలయాల వద్ద టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతికి లావణ్య, రెండో బహుమతికి బన్ని, మూడో బహుమతికి పద్మలు ఎంపికకాగా వారికి బహుమతులు అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌వెంకటయ్య, టీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, బాల్‌రెడ్డి, రాంరెడ్డి, విజయ్‌రావు, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాడూరు: ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కుమ్మెర ఉన్నత పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలను సర్పంచ్ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. గెలుపొందిన వారికి సామాజిక సేవా కార్యకర్త మనుసాని రమేష్ రూ.1200 నగదు బహుమతిగా అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గుడిపల్లి నిరంజన్, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకటయ్య, ఎంపీటీసీ చెన్నయ్య, గ్రామస్తులు బాలస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు జగపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: మండలంలోని అవంచ, నేరళ్లపల్లి, చేగుంట, బాజీపూర్ గ్రామాల్లో ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడో రోజు శనివారం కొనసాగాయి. మహిళలు, యువతులు, ఆయా గ్రామాల్లో ఉత్సహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. చేగుంటలో భూమిక, చందన, శిరీష, అవంచలో సరిత, మౌనిక, భాగ్యలక్ష్మి గెలుపొందారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ సువర్ణ,సర్పంచ్ కవిత బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకటమ్మ, కాంతయ్యగౌడ్, అంకాలమ్మ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, ప్రదీప్, వెంకటేష్, గాలిరాజు, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లిరూరల్: సంక్రాంతి పండగ సందర్భంగా ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నాగర్‌కర్నూల్ కమిటీ సభ్యులు ప్రోత్సాహక బహుమతులను శనివారం అందజేశారు. మండల పరిధిలోని ఖానాపూర్‌లో మొత్తం 17 మంది సభ్యులు ముగ్గుల పోటీలలో పాల్గొనగా ముగ్గురిని ఎంపిక చేసి ముందుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. తిమ్మాజిపేట జెడ్పీటీసీ సువర్ణ, ఎంపీపీ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ సంధ్యారాణి, ఖానాపూర్ సర్పంచ్ తిర్పతయ్య, పాలెం సర్పంచ్ సుమలత, ఎంపీటీసీ పద్మ, రామన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల సమ్మెను జయప్రదం చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఈ నెల 17న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న స్కీం వర్కర్ల సమ్మెను జయప్రదం చేయా లని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌పిలుపునిచ్చా రు. శనివారం స్థానిక సీఐటీ యూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. స్కీం వర్కర్లకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేక పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఈ నెల 17న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో స్కీం వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వర్థం పర్వతాలు, రామయ్య, ఆయా సంఘాల నాయకులు లక్ష్మి, భాగ్య, పార్వతమ్మ, సుచరిత, జయశ్రీ, వసంత పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

తిమ్మాజిపేట:మండలంలోని గొరిట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఎంఓగా మౌనిక, హెచ్‌ఎం జ్యోతి, కలెక్టర్‌గా శ్రీకాంత్, జేసీగా ఇంద్రజ వ్యవహరించారు. పాఠాలు చక్కగా బోధించిన వారికి పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు, చైర్మన్ చిన్నయ్య బహుమతులు అందజేశారు.

గాలి కుంటు నివారణ టీకాల పంపిణీ

తాడూరు: పశువైద్యశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాన్ని విజయవంతమైంది. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ మండలంలోని చర్లయిటిక్యాల, ఎత్మతాపూర్‌లో నిర్వహించిన శిబిరాల్లో 518 పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో జేఈఓ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల కోసమే టీమాస్



మాట్లాడుతున్న కందికొండ గీత

తెలకపల్లి: బడుగు, బలహీన వర్గాల కోసమే టీమాస్ ఏర్పడిందని జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు కందికొండ గీత అన్నారు. శనివారం మండల పరిధిలోని బొప్పల్లి, నడిగడ్డ గ్రామాల్లో టీమాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టీమాస్ పనిచేస్తుందన్నారు. రాష్ట్రాన్ని దొరల పాలన నుంచి విముక్తి చేయాలని, అందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా ఏకం కావాలని, బహుజనులు రాజ్యాధికారం సాధించుకోవాలని అన్నారు. రైతులు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బహుజనులంగా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో టీమాస్‌జిల్లా కోకన్వీనర్ గోపాస్ లక్ష్మణ్, నాయకులు నందిపేట భాస్కర్, కొంగరి కాశన్న, చిట్టిబాబు, మాజీ సర్పంచ్ బిజ్జలు, నర్సింహ్మా, సురేష్, రాజు పాల్గొన్నారు.

శిఖం భూమి అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి

బిజినేపల్లి రూరల్: మండలంలోని మంగనూర్ శివారులో ఊర చెరువు శిఖం భూములను పంచాయతీ వార్డు సభ్యుల అనుమతి లేకుండా గ్రామానికి చెందిన కొందరు నేతలు నల్లమట్టి తరలింపునకు ఓ ప్రైవేట్ కంపెనీకి అక్రమంగా అమ్ముకున్నారంటూ శనివారం 12 మంది వార్డుసభ్యులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి దళితులు సాగు చేసుకుంటున్న శిఖం భూముల్లో ప్రాజెక్టుల పేరుతో నల్లమట్టిని తరలించేందుకు గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు పంచాయతీ సభ్యుల తీర్మానం లేకుండా అక్రమంగా రూ.40 లక్షలకు 78 ఎకరాల భూమిని అమ్మారని ఈ విషయమై తహసీల్దార్, ఎస్‌ఐలకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. నాయకులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఆందోళన చేపడుతామని చౌరస్తాలోని ప్రధాన రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ తన సిబ్బందితో చేరుకుని వార్డు సభ్యులతో మాట్లాడారు. నాగర్‌కర్నూల్ సీఐ దగ్గరకు తీసుకెళ్తానని, జరిగిన విషయం చెప్పి చర్యలు తీసుకునేందుకు సహకరిస్తానని చెప్పడంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో మల్లికార్జున్‌రెడ్డి, బాలస్వామి, శ్రీనివాసులు, నాగయ్య, కృష్ణయ్య, బాబు, శేఖర్, కె.శ్రీనివాసులు, నరేష్, శేఖర్, టి.కురుమూర్తి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

మొబైల్స్ నూతన కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని మొబైల్స్ వ్యాపారస్తులు శనివారం స్థానిక సీఎన్‌రెడ్డి సేవా సదన్‌లో సమావేశం నిర్వహించుకుని నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడు మజీద్‌బిన్‌అబీద్, ఆల్ మార్ప్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా తవిటి శంకర్, ఉపాధ్యక్షుడిగా రఫిక్‌ఖాన్, శివారెడ్డి, కార్యదర్శిగా హబీబ్‌ఉస్సేన్, జాయింట్ సెక్రెటరీగా చైతన్య, కోశాధికారిగా రఘు, గౌరవ అధ్యక్షుడిగా బాదం పరమేశ్వర్, మరో పదిమంది సభ్యులు ఎన్నికయ్యారు.

నేటి నుంచి మంతటి ఉత్సవాలు

నాగర్‌కర్నూల్‌రూరల్: మండల పరిధిలోని మంతటి దేవానందనగర్‌లో ఆదివారం నుంచి ఈనెల 9 వరకు ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఈర్ల వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

బిజినేపల్లిరూరల్: మండల పరిధిలోని అల్లీపూర్‌లో కాంగ్రెస్ జెండావిష్కరణ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేతలు అమృత్‌రెడ్డి దేవరకొండ రాంచందర్ తెలిపారు. ఆదివారం ఉదయం పది గంటలకు అల్లీపూర్‌లో జెండావిష్కరణ తర్వాత గ్రామంలో కాంగ్రెస్‌లోకి ఆయా పార్టీల నుంచి వచ్చే కార్యకర్తలు చేరుతారని తెలిపారు. కార్యక్రమానికి ఆయా గ్రామాల నుంచి అధికంగా ప్రజలు, కాంగ్రెస్ అభిమానులు హాజరు కావాలన్నారు.

రోగులకు దుప్పట్ల పంపిణీ

కందనూలు : శ్రీ సత్యసాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో శనివారం రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి సేవా ట్రస్టు కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. సాయి సేవ కార్యక్రమాల ద్వారా పేదలను ఆదుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏలిమే ఈశ్వరయ్య, మధుసూదన్, శ్రీను, గిరి, బాలకృష్ణ, అనంద్, అస్పత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

మహాగర్జనను విజయవంతం చేయాలి



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

తెలకపల్లి: ఆరె కటికలను ఎస్సీలలో చేర్చాలని పోరాటం చేస్తూ ఈ నెల 8న అచ్చంపేట పట్టణంలో నిర్వహించే ఆరె కటికల మహాగర్జనను విజయవంతం చేయాలని ఆరె కటికల సంఘం నాయకులు జమల్‌పూర్ లక్ష్మణ్, మండికారి లక్ష్మోజీ, లింగకారి బాలోజీలు పిలుపునిచ్చా రు. తెలకపల్లిలో ఆరె కటికల పోరాట సమితి ఆధ్వర్య ంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 8న అచ్చంపేటలో నిర్వహించే ఆరె కటిక మహాగర్జనకు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంగళగిరి లక్ష్మోజీ, నాగోజీ, మల్లేష్, నాగరాజు, పాల్గొన్నారు.

'భవదీయార్చన సేయుచో(బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..'



కె. శ్రీనివాస చారి
తెలుగు పండిట్,
సూర్యాపేట.

6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి.
(మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచో(బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెండవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్ఠా సమోత్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యోగవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం
సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్టా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమన్ చిత్తంబునన్ సన్మనోహర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతి!**

ప్రతిపదార్థం
నీతి వాచస్పతి = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషితుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. **పొత్తంబై కడునేర్పుతో.........స్త్రీలొంక రామేశ్వరా!**
పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సంవిత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వాయత్తంబైన కృపాణమై యరుల నాహారించు మిత్రుండు, ప్రోచ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!

భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వాధీనమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనసై సుఖాన్ని ఇస్తాడు.

2. **ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!**
ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్గల్గవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః పూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. **ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!**
ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ, క్షంబూని సర్వం సహా జన దైన్యస్థితి బోనడంచి సకలశాపేశలానంద జీవన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!

భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. **ధూర్జటి**
రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.
శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు 'శ్రీకాళహస్తి మహాత్మ్యం'. రాయల ఆస్థానంలో ఉండి కూడా 'రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.

2. **ఎలకూచి బాలసరస్వతి**
అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి
జీవిత కాలం: 17వ శతాబ్దం
(**మూలం:** భర్తృహరి – సంస్కృతం)
ఎలకూచి బాలసరస్వతి జలప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన 'రాఘవ యాదవ పాండవీయం'ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన 'సుభాషిత త్రిశతి'ని తెలుగులోకి అనువదించారు.

3. **కంచర్ల గోపన్న:**
రాసిన శతకం: దాశరథి శతకం
జీవిత కాలం: 17వ శతాబ్దం
కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన వారు. ఈయన 'భక్త రామదాసు'గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.

4. **కాకుత్థ్సం శేషప్ప కవి**
రాసిన శతకం: నరసింహ శతకం
జీవితకాలం: 18వ శతాబ్దం
కాకుత్థ్సం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహ, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. 'ధర్మపురి రామాయణం' అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.



5. **గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ**
రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం
గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన 'కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆద్యమాతృక, పద్యోద్యానం' అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. 'అవధాని శశాంక, ఆశుకవితా కేసరి' అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.

6. **నంబి శ్రీధరరావు:**
రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం
నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన 'శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం' అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. 'శతక మధురిమ' పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు
(మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నిచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ – దెస
2. సముద్రం– సంద్రం
3. రాజు – రాయడు
4. పుస్తకం – పొత్తము
5. పృథివి – పుడమి
6. భిక్షము – బిచ్చం
7. ఆకాశం – ఆకసం
8. కార్యము –కర్జము
9. శ్రీ – సిరి

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1. భండన | భీముఁడా | ర్తాజన | బాంధవుఁ
U I I | U I U | I I I | U I I
డుజ్వల | బాణతూ | ణకో
U I I | U I U | I U
పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2. ఊరూరం | జనులె | ల్ల భిక్ష | మిడరో
U U U | I I U | I U I | I I U
యుండంగ | హల్గల్గ | వో
U U I | U U I | U
పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director, DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Awareness Special

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982
2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above
3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru
4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri
5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made
6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India
7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above
8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company
9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years
10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching
11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above
12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above
13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d
14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above
15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank
16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic
17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days
18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971
19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax
20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above
21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA
22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above
23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above
24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF
25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above
26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru
27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above
28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can now be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper
29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true
30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above
31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true
32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits
33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI
34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years
35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC
36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year
37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya
38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996
39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	



నాన్నా, చెప్పవా


రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మరమనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పనిసరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY


పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

పూరించండి – జవాబు – Snowfall

ప్రజాసంక్షేమం కోసమే ప్రభుత్వం

● ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అమ్రాబాద్‌: రాష్ట్రంలో ఎన్నో వినూత్న పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తోందని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి మాజీ మంత్రి టీఆర్‌ఎస్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములుతో కలిసి పదర మండలం చిట్లంకుంట వచ్చిన ఎమ్మెల్యే అనివార్య కారణాల వల్ల ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని రాత్రి తిరిగి వెళ్లారు. తాగునీరు, డబుల్‌ బెడ్‌రూంఇళ్లతో పాటు మర్రికుంటవాగును చెరువులోకి మలపాలని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి చెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల ఏలుబడిలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణను బంగారు తెలంగాణగా చేయాలన్నదే సీఎం కేసీఆర్‌ లక్ష్యమని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌, మిషన్‌ భగీరథ, మిషన్‌ కాకతీయ, విద్యార్థులకు సన్నబియ్యం తదితర పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వ ప్రజలకోసమే పని చేస్తుందని ప్రజలు కూడా అధికారులతో పనులు చేయించుకోవాలని మాజీ మంత్రి రాములు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు టీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వెంట రాంబాబునాయక్‌, వెంకటయ్య, బక్కయ్య, రామ్మూర్తి ఉన్నారు.

చదువు సాగేదెట్లా?

- నల్లమలలో కుంటుపడుతున్న విద్య
- ఉపాధ్యాయుల కోసం విద్యార్థులు రోడ్డెక్కినా ఫలితం శూన్యం
- ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఆశ్రమ, సంక్షేమ పాఠశాలల్లో 293 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ
- అచ్చంపేట కోర్టుకు లేఖ రాసిన రాయలగండి కస్తూర్బా విద్యార్థులు
- విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి రాకతోనైనా పరిష్కారమయ్యేనా!



అచ్చంపేట కస్తూర్బాలో ఇంగ్లిష్‌ మీడియం టీచర్లు లేక బోధన చేస్తున్న తెలుగుమీడియం సీఆర్‌టీ

అచ్చంపేట: 'కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లు' ఉంది సర్కార్‌ నిర్ణయం. 2009–10లో జరిగిన కౌన్సెలింగ్‌లో జీఓ నం.3ని అమలు చేయడంతో నల్లమలలో విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారింది. గిరిజనేతర ఉపాధ్యాయులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేసిన అధికారులు వెంటనే ఉపాధ్యాయులను నియమించలేకపోవడంతో విద్యార్థుల భవిష్యత్‌ అంధకారమైంది. ఈ జీఓ ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలోని పాఠశాలల్లో ఆ ప్రాంత గిరిజనులనే ఉపాధ్యాయులుగా నియమించాలి. వారి స్థానాలలో ఇంతవరకు ఉపాధ్యాయులను నియమించకపోవడంతో ఎనిమిది ఏళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. 'మా బదులకు పంతుళ్లు కావాలి' అంటూ విద్యార్థులు రోడ్డెక్కినా పాలకులు గానీ అధికారులు గానీ పరిష్కార మార్గం చూపడం లేదు. ఉపాధ్యాయులు లేనికారణంగా ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ఇతర పాఠశాలలకు వలస వెళ్తున్నారు. కొందరు చదువులు మానేసి ఇంటి పని, ఇతర పనుల్లో నిమగ్నమైయ్యారు. ప్రతి ఏటా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుకుంటున్నారు. విద్యాశాఖ పాఠశాల పున:ప్రారంభానికి ముందు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడం వల్ల ఈ దుస్థితి వస్తోందని విద్యావంతులు, మేధావులు అంటున్నారు. దీంతో నల్లమలలోని ఏజెన్సీ, ఇతర పాఠశాలల విద్యార్థుల చదువులు అటకెక్కనున్నాయి.

➡ అమ్రాబాద్‌ మండలం రాయలగండి కస్తూర్బా గాంధీ(ఇంగ్లిష్‌ మీడియం)విద్యాలయం విద్యార్థినులు ఉపాధ్యాయులు నియమించాలని కోరుతూ అచ్చంపేట కోర్టుకు లేఖ రాశారు. విద్యార్థుల లేఖను పరిగణంలోకి తీసుకున్న న్యాయమూర్తి దశరథరామయ్య జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ)ని కోర్టుకు పిలిపించి ఉపాధ్యాయుల విషయం తెలుసుకున్నారు. పోస్టులు మంజూరు కాగానే ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని తాత్కాలికంగా బోధన జరిగే విధంగా చూస్తామని డీఈఓ తెలిపారు.

➡ ఇదే మండలానికి చెందిన జంగంరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ఉపాధ్యాయుల కోసం పాదయాత్ర ద్వారా మన్ననూర్‌ ఐటీడీఏ కార్యాలయానికి వస్తుండగా మార్గ మధ్యలో ఐటీడీఏ పీఓ వెంకటయ్య వారిని నిలిపి సమస్య పరిష్కరిస్తామని చెప్పి డిప్యూటేషన్లు రద్దు చేయకుండా సిద్దాపూర్‌ నుంచి ఒక సీఆర్‌టీని నియమించారు.

➡ అచ్చంపేట, అమ్రాబాద్‌, లింగాల, వంగూరు, బల్మూర్‌, ఉప్పునుంతల, పదర, చారకొండ మండలాల పరిధిలో 188 ప్రాథమిక, 48 ప్రాథమికోన్నత, 38 జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో సుమారు 720 ఉపాధ్యాయ పోస్టులకు 198 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికే చాలా పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్న చోట పిల్లలు లేరు..పిల్లలు ఉన్న దగ్గర టీచర్లు లేని పరిస్థితి నెలకొంది. అచ్చంపేటలో 15, ఉప్పునుంతల 8, లింగాల5, అమ్రాబాద్‌లో16, బల్మూర్‌లో 7, వంగూరులో 14 పాఠశాలల్లో ఏకోపాధ్యాయులే విధులు నిర్వర్తిస్తున్నారు.

➡ జిల్లాలో మొత్తం 13 ఆశ్రమ పాఠశాలలు ఉండగా.. ఇందులో పది అచ్చంపేట నియోజకవర్గంలోనే ఉన్నాయి. వీటిలో 2,430 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మొత్తం 150 ఉపాధ్యాయ పోస్టులకు 80 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. 70 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

➡ అచ్చంపేట నియోజకవర్గంలో ఐటీడీఏ పరిధిలో 38 గిరిజన సంక్షేమ పాఠశాలలకు కేవలం 13మంది రెగ్యులర్‌ ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. 25 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 23 పాఠశాలలో సీఆర్‌టీలతో నెట్టుకొస్తున్నారు.

నిరసనలు వెల్లువెత్తినా చలనం ఏదీ...

ఏజెన్సీ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని 2011 జూలైలో ఏజెన్సీ హక్కుల సాధన కమిటీ ఆధ్వర్యంలో అమ్రాబాద్‌ మండలం మన్ననూర్‌లో రిలే నిరాహార దీక్ష చేపట్టింది. మండల మహిళా సమాఖ్య అప్పట్లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలపై సర్వే చేసి జాతీయ బాలల హక్కుల కమిషన్‌కు లేఖ రాశారు. ఇందుకు స్పందించిన కమిషన్‌ చైర్‌పర్సన్‌ శాంతాసిన్హా, ప్రాథమిక విద్యాశాఖ కమిషనర్‌ చందనాకాంత్‌, అప్పటి జిల్లా కలెక్టర్‌ పురుషోత్తంరెడ్డి 2011 జూలై 18న అమ్రాబాద్‌ మండలం తిర్మలాపూర్‌(బీకే) మూతపడిన పాఠశాలను సందర్శించి పరిస్థితి తెలుసుకున్నారు. ఆ తర్వాత విద్యావలంటీర్లను నియమించారే గానీ రెగ్యూలర్‌ పోస్టులను భర్తీ చేయలేకపోయారు.



రాత్రి పడక.. ఉదయం ఊయల!

“ అడవి పందులు, ఇతర జంతువుల బారి నుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇందుకోసం రాత్రంతా పంట పొలాల వద్దే కాపలగా పడుకో వాల్సి వస్తోంది. దీంతో మంచం, దుప్పట్లు అక్కడే ఏర్పాటు చేసుకుంటున్నారు. ఉదయం రైతులు ఇంటికి వెళ్లక, అడవి జంతువులు దుప్పట్లు, మంచాన్ని పాడు చేస్తాయని భావించిన ఓ రైతు ఇలా చెట్టుకు వేలాడదీసి వెళ్లారు. ఈ దృశ్యం గోపాల్‌పేట నుంచి ఏదుల వెళ్లే దారిలో కనిపించింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్‌, వనపర్తి

ప్రతికూలాన్ని అనుకూలంగా మార్చుకోవాలి

● అలా చేస్తే విజయం తథ్యం: కలెక్టర్‌ ఈ.శ్రీధర్‌



మాట్లాడుతున్న కలెక్టర్‌ ఈ.శ్రీధర్‌

నాగర్‌కర్నూల్‌: చేస్తున్న పనిని విశ్లేషించుకుని ప్రతికూలతలను అనుకూలంగా మార్చుకుంటే విజయం తథ్యమని కలెక్టర్‌ ఈ.శ్రీధర్‌ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్‌ ఉన్న పాఠశాల ఆవరణలో గ్రూప్స్‌ ప్రిపరేషన్‌ అభ్యర్థులకు నిర్వహిస్తున్న ప్రేరణ తరగతులలో భాగంగా శనివారం కలెక్టర్‌ పోటీ పరీక్షలకు ఏవిధంగా సిద్ధం కావాలో వివరించారు. నేను కూడా సాధించగలనని ఆలోచన విధానంలో అనుకూలంగా మార్చుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ముందుగా తనపై తనకు నమ్మకం ఏర్పడినప్పుడే ఏదైనా విజయం వారి వశమవుతుందని, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఇది అత్యంత అవసరమని అన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని సమయానుగుణంగా ఆలోచించి చదువుకోవాలని సూచించారు. చదువుకున్న విషయాలను ఎప్పటికప్పుడు విశ్లేశించుకోవాలన్నారు. పోటీపరీక్షల్లో సగం విషయం సంబంధం, మిగతా సగం విశ్లేషణ సంబంధ ప్రశ్నలు ఉంటాయన్నారు. ఏ లక్ష్యాన్ని అయినా 25ఏళ్లలోపు సాధిస్తే మిగతా జీవితం ఆనందంగా గడపవచ్చని అన్నారు. జీవితంలో జయాపజయాలు సహజమని విజయం కోసం అవసరమయితే మళ్లీమళ్లీ కష్టపడాల్సి వస్తుందని అన్నారు. అపజయం ఎదురయితే ఎక్కడ తప్పు చేశామో పునర్‌ పరిశీలించుకుని, దానిని సరిదిద్దుకోవాలని సూచించారు. పోటీ పరీక్షల్లో ఏ భాషలో పరీక్ష రాస్తామో ఆ భాషపై పూర్తిస్థాయిలో పట్టు అవసరమని అన్నారు. అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్న ఎక్సైజ్‌ సీఐ ఏడుకొండలు మాట్లాడుతూ ఈ తరగతులు ప్రారంభించినపుడు 150మంది వచ్చారని, ప్రస్తుతం 755మంది అభ్యర్థులు హాజరవుతున్నారని అన్నారు. మహబూబ్‌నగర్‌, అమ్రాబాద్‌, మద్దిమడుగు, తదితర ప్రాంతాల నుంచి అభ్యర్థులు వస్తున్నారని, వీరికి నిర్వహించిన పరీక్షల్లో 70శాతం మార్కులు సాధించారని అన్నారు. కార్యక్రమంలో డీఈఓ రామ్మోహన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్‌, తదితరులు హాజరయ్యారు.

పెండింగ్‌ కేసులపై శ్రద్ధ వహించాలి



మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌

నాగర్‌కర్నూల్‌ ఎడ్యుకేషన్‌: కోర్టు, పోలీస్‌స్టేషన్‌ పరిధిలో 2012కు ముందు పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించడంలో జిల్లా పోలీసు అధికారులు శ్రద్ధ వహించాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌ అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నెలవారీ క్రైం సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు పోలీస్‌ వ్యవస్థపై నమ్మకం కలిగేలా, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ పటిష్టం కావాలంటే విలేజ్‌ పోలీస్‌ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు. వీటి నుంచే నేరాలను పరిశోధించడంలో నూ సులువవుతుందన్నారు. కోర్టులో పోలీస్‌డిపార్ట్‌మెంట్‌ తరపున పెండింగ్‌ కేసు లు ఉంటే వాటిని పరిష్కరించాలన్న ఆదేశాలు సుప్రీం కోర్టు నుంచి వచ్చాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌ కేసులపై శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లా, పట్టణ కేంద్రాల్లో నేరాల నియంత్రణ కోసం రాత్రివేళ పోలీస్‌ అధికారులు గస్తీ, నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. పాత నేరస్తులు, కేడీలు, రౌడీలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్‌ వ్యవస్థ ప్రజల రక్షణ కోసం పనిచేయాలని, ప్రజా ఫిర్యాదులలో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోలీస్‌ స్టేషన్‌ రికార్డులు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నేరాల నియంత్రణతో పాటు దర్యాప్తు చేసేందుకు దోహదపడే సీసీ కెమెరాలను వినియోగించుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పిటిషన్లకు వెంటనే రిప్లై ఇవ్వాలని, గ్రామాలకు కేటాయించిన విలేజ్‌ పోలీస్‌ అధికారి క్రమం తప్పకుండా ఆయా గ్రామాలను సందర్శించాలన్నారు. ప్రతి రోజూ ఆయా సమస్యలపై పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను, ఎఫ్‌ఐఆర్‌ పార్ట్‌–1,2, రిమాండ్‌ సీడీ, చార్జిషీట్‌, కోర్టు డిస్పోజల్‌ వంటి వాటిని ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో ఎంటర్‌ చేయడంలో నిర్లక్ష్యం పనికి రాదన్నారు. నేరం చేసి కోర్టుకు హాజరు కాకుండా ఇతర ప్రాంతాల్లో సంచరిస్తున్న వారిపై నిఘా ఉంచాలన్నారు. ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించిన వాహన యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ హెచ్చరిం చారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపినా చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఏఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీలు ఎల్‌సీ నాయక్‌, డీఎస్పీ రవికుమార్‌, సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

ఉమామహేశ్వరంలో ప్రసాదం ధరల నిర్ణయం

అచ్చంపేట రూరల్‌: శ్రీశైల ఉత్తర ముఖద్వారం ఉమామహేశ్వర క్షేత్రంలో శనివారం దేవస్థాన కమిటీ చైర్మన్‌ కందూరి సుధాకర్‌ అధ్యక్షతన పాలక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరలో ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలపై చర్చించారు. ఆలయం తరుపున కొబ్బరికాయ రూ.25, పులిహోర రూ.10, లడ్డు రూ.10లుగా నిర్ణయించారు. ఆలయం ఆధ్వర్యంలో ప్రసాదాలు తయారు చేసి అమ్మాలని నిర్ణయించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సత్యనారాయణ, మోతీలాల్‌, సుధాకర్‌, జయమ్మ, సీతారాం, సర్పంచు శాంతాబాయి లోక్యనాయక్‌, ఉప సర్పంచు వెంకటయ్య, అర్చకుడు వీరయ్యశాస్త్రి, సిబ్బంది రామకృష్ణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

5

మన అచ్చంపేట
సాక్షి
నాగర్‌కర్నూల్
ఆదివారం | జనవరి | 7 | 2018

అసంపూర్తిగా వదిలేశారు

అచ్చంపేట: అచ్చంపేట పట్టణంలోని 7వ వార్డులోని మహేంద్రనగర్ కాలనీలో 2104లో ట్యాంకు నిర్మాణం ప్రారంభించారు. ఇంతవరకు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. ఈ ట్యాంకు కింద నిలబడితే చెక్క ఊడి ఇదివరకు ఒకరి చేయి కూడా విరిగింది. కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయకుండానే బిల్లులు తీసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి



– కోట్ల శ్రీకాత్, మహేంద్రనగర్ కాలనీ, అచ్చంపేట

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 9440032423

తెగులు.. దిగులు

- వేరుశనగకు వేరు కుళ్లతెగులు, ఆకుముడత, పచ్చశనగ పురుగు
- విచ్చలవిడిగా మందుల పిచికారీ
- ఆందోళనలో రైతులు

అచ్చంపేట: ఖరీఫ్‌లో తీవ్రంగా నష్టపోయారు. రబీలోనైనా గట్టెక్కుదామని ఆశించి వేరుశనగ సాగు చేశారు. ఆ పంటకు తెగుళ్ల సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విత్తనం విత్తిన నాటి నుంచి ఇప్పటివరకు నిత్యం పిచికారీ మందులు కొడుతునే ఉన్నారు. రైతులు గుక్కతిప్పుకోకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేరు కుళ్ల తెగులు, ఆకుముడత, పచ్చశనగ తెగుళ్ల సోకడంతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. అచ్చంపేట నియోజకవర్గంలో ఖరీఫ్ పంటలైన పత్తి, మొక్కజొన్న పంటలు వర్షాకాలం చివరలో కురిసిన వర్షాలతో పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. దాంతో తీవ్రంగా రైతులు నష్టపోయారు. ఈసారి తెగుళ్ల సోకడంలో ఆందోళన చెందుతున్నారు.



తెగులుతో ఎదుగుదల లేని వేరుశనగ

కేఎల్ఐ నీటి రాకతో..

అయితే కేఎల్ఐ నీటి రాకతో పెరిగిన భూగర్భ జలాల కారణంగా రబీలో ఎక్కువ శాతం వేరుశనగ సాగుచేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 50వేల ఎకరాలకు పైగా వేరుశనగ సాగుచేశారు. ఎకరాకు రూ.20వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. మొదట్లో ఆశాజనకంగా ఉన్న పంట ఇప్పుడు తెగుళ్లతో రైతులను ఆందోళనకు గురి చేస్తుంది.

మందులు కొట్టినా...

రబీ పంటను కాపాడుకునేందుకు రైతులు విచ్చలవిడిగా రసాయనిక మందులను పిచికారీ చేస్తున్నారు. అయినా తెగుళ్ల అదుపులోకి రావ డం లేదు. ఈ పరిస్థితుల్లో రసాయనిక మందుల అమ్మకందారులు చెప్పిందే వేద మంత్రంగా వారిచ్చిన మందులనే పిచికారీ చేస్తూ డబ్బును నీళ్లలా ఖర్చు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పంటను ఆశిస్తున్న తెగుళ్ల నివారణకు మార్గాలు చూపించాల్సిన అధికారులు అందుబాటులో లేకుండా పోతున్నారనే విమర్శలు రైతుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

అధికారులు చెప్పిన మందులు వేస్తే..

అధికారులు చెప్పిన మందులు పిచికారీ చేస్తే ఏమాత్రం ఫలితం లేకుండా పోతుందని, వ్యాపారి ఇచ్చిన మందులై కొంత మేలు జరుగుతుందన్న అభిప్రాయాలు రైతుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంటలను కాపాడేందుకు తగు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

న్యూస్ బాక్స్

పెద్దమ్మతల్లి దేవస్థాన కమిటీ ఎన్నిక

అచ్చంపేట రూరల్: అచ్చంపేట పెద్దమ్మతల్లి దేవస్థాన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బెల్లి తిరుపతయ్య, ఉపాధ్యక్షులుగా లక్ష్మయ్య, బాలపీరు, ప్రధాన కార్యదర్శిగా మంత్రాల లాలు, కోశాధికారిగా సాయిలు, రవిని ఎన్నుకున్నారు.

పల్కపల్లి పాఠశాలలో వాటరింగ్ డే

అచ్చంపేట: అచ్చంపేట మండలం పల్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం వాటరింగ్‌డే జరుపుకున్నారు. కలెక్టర్ ఈ.శ్రీధర్ ఆదేశాల మేరకు పాఠశాల ఆవరణలోని 500 మొక్కలకు చుట్టూ పాదులు చేసి నీళ్లు పట్టారు. మొక్కల మధ్యలో ఉన్న పిచ్చిమొక్కలను తీసివేసి శుభ్రపరిచారు. పాఠశాధ్యావరణలో ఒక ఎకరా విస్తీర్ణంలో వివిధ రకాల మొక్కలు పెంచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంతటి నారాయణ, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సునిత, కరుణాకర్, జనార్ధన్, విద్యావలంటీర్లు రమాదేవి, రాము, జగన్ తదితరులులు పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం 'వాటరింగ్ డే' నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రాజేశ్వరీ, విద్యా వలంటీర్లు పాల్గొన్నారు.

చెంచు పెంటల్లో వైద్యశిబిరం నిర్వహించాలి

మన్ననూర్: జన సంచారానికి దూరంగా అటవీ లోతట్టు ప్రాంతాల్లో నివశిస్తూ అనారోగ్యానికి గురవుతున్న చెంచులకు వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యధర్శి శంకర్‌జీ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ భౌరాపూర్, రాంపూర్, సంఘిడిగుండాలు, ఈర్లపెంట, అప్పాపూర్ తదితర పెంటల్లోని చెంచులు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి లోతట్టు చెంచు పెంటల్లో వైద్యశిబిరంతో పాటు తాగునీరు, కప్పుకునేందుకు దుప్పట్లు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నోట్ పుస్తకాలు, బోధన సామగ్రి వితరణ

ఉప్పునుంతల: మండలంలోని దేవదారికుంట తండా, యూపీఎస్ జప్తీ సదగోడు, ఉప్పునుంతల బాలికల, బాలుర ప్రాథమిక పాఠశాలల్లో శనివారం హైదరాబాద్ టీం విజన్ సభ్యులు విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలు, బోధన సామగ్రిని పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల్లో రూ.24 వేలు విలువ చేసే నోట్ పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లను అందజేశారు. వాటితోపాటు ఉప్పునుంతల జీపీఎస్‌కు ఒక తరగతికి సరపడా బెంచీలను సమకూర్చడానికి రూ.10వేలు అందించారు. ఈ సందర్భంగా టీం విజన్ సభ్యుడు ప్రసాద్ మాట్లాడుతూ.. సాఫ్ట్‌వేర్ జాబులు చేస్తున్న తాము 70 మందితో కలిసి టీం విజన్‌గా ఏర్పడి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ చన్ను, టీం విజన్ సభ్యులు ప్రసాద్, మురళీ, ప్రశాంత్, నరేష్, తుమ్మెన్‌పేట్ హెచ్‌ఎం శంకర్, ఉపాధ్యాయులు విజయకుమార్, విష్ణుమూర్తి, వెంకటలక్ష్మి, శేఖర్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

తరాలు మారిన మారని తలరాతలు

లింగాల: తరాలు, ప్రభుత్వాలు మారినా ఆరెకటికల తలరాతలు మారడం లేదని ఆరెకటిక పోరాట సమితి (ఏకేపీఎస్) డివిజన్ ఉపాధ్యక్షుడు మండెకారీ బాలాజీ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో జరిగిన ఆరెకటిక కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈనెల 8న ఆరెకటిక పోరాట సమితి ఆధ్వర్యంలో అచ్చంపేటలో జరిగే 'ఆరెకటికల మహాగర్జన' కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరెకటిక బీసీ–డీ గ్రూపులో ఉండడంతో అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. దేశంలోని 18 రాష్ట్రాలలో ఆరెకటికలు ఎస్సీ జాబితాలో ఉన్నారని, ఇక్కడ మాత్రం అన్యాయం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల ఆరెకటిక సంఘం నాయకులు రానోజీ, నర్సోజీ, హనుమంతు, శంకర్, నర్సింగ్, రమేష్, దేవేందర్, నాగేశ్వర్, బాబునర్సోజీ, పాండు, నిరంజన్, అశోక్, మైబూజీ, శ్రీనుజీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాలాజీ

లోకల్ వాయిస్

డ్రెయినేజీలు నిర్మించాలి



అచ్చంపేట రూరల్: పట్టణంలోని సాయినగర్ కాలనీలో డ్రెయినేజీలు నిర్మించాలి. కాల్వలు లేక రోడ్డుపైనే మురుగు పారుతుంది. దుర్వాసన వస్తుంది. దోమల బెడద తీవ్రంగా ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి.

– చిక్కి, సాయినగర్ కాలనీ

పందుల బెడద




అచ్చంపేట రూరల్: పట్టణంలోని మారుతీనగర్ కాలనీలో పందుల బెడద తీవ్రంగా ఉంది. చిన్న పిల్లలపై దాడులు చేస్తున్నాయి. ఇంటి పరిసరాలను అపరిశుభ్రంగా చేస్తున్నాయి. నగరపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇళ్లకు దూరంగా పందులు ఉండేలా చూడాలి.

– లింగం గౌడ్, మారుతీనగర్ కాలనీ

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
నాగర్‌కర్నూల్
ఆదివారం | జనవరి | 7 | 2018

మన అచ్చంపేట



వెండితెర



అచ్చంపేటలో

సాయిరాం: ఎంసీఏ

సత్యలక్ష్మి: ఒక్క క్షణం

లక్ష్మి: 2 కంట్రీస్

అక్రమాలకు స్వస్తి

- ఈపోస్ విధానంతో రేషన్ పంపిణీ
- డీఎస్‌ఓ మోహన్‌బాబు

ఉప్పునుంతల: రేషన్ దుకాణాల్లో కొత్తగా అమలుచేస్తున్న ఈపోస్ విధానంతో సరకుల పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగడానికి అవకాశం ఉండదని జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్‌బాబు అన్నారు. శనివారం ఆయన ఉప్పునుంతలలో విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 558 రేషన్ దుకాణాలు ఉండగా వాటిలో ఇప్పటివరకు 200 రేషన్ దుకాణాల్లో ఈ–పోస్ ద్వారా రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుందని తెలిపారు.



మాట్లాడుతున్న డీఎస్‌ఓ మోహన్‌బాబు

15వరకు అన్ని షాపుల్లో..

జిల్లాలోని అన్ని షాపుల్లో ఈనెల 15వరకు ఈపోస్ విధానం అమల్లోకి వస్తుందని మోహన్‌బాబు తెలిపారు. రేషన్ వినియోగదారులకు తూకాల్లో ఎలాంటి మోసం లేకుండా, నెలనెలా సరకులు అందేలా ఈ విధానం దోహదం చేస్తుందన్నారు. వినియోగదారులు షాపునకు వెళ్లి వేలిముద్రను వేసి తన కుటుంబానికి అందాల్సిన సరకులను పొందాలని సూచించారు. డీఎస్‌ఓతోపాటు డీఎం బాల్‌రాజు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రవి ఉన్నారు.

కొనసాగుతున్న పరిశీలన

అచ్చంపేట రూరల్: నగరపంచాయతీ పరిధిలోని కాలనీల్లో కేంద్ర బృందం పరిశీలన కొనసాగుతుంది. శనివారం పట్టణంలోని మారుతీనగర్ కాలనీలో కార్వీ సంస్థకు చెందిన భూపాల్ స్వచ్ఛ కార్యక్రమాలపై కాలనీవాసుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. చెత్త సేకరణ, సిబ్బంది పనితీరు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల వివిధ అంశాలపై ఆయన కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. రహస్యంగానే కాలనీల్లో ఆయన తిరిగి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్నారు.

Zone Guide

నేడు ఉప ముఖ్యమంత్రి కడియం రాక

అమ్రాబాద్: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదివారం అమ్రాబాద్, పదర మండలాలకు వస్తున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, రాంబాబునాయక్, రాయలగండి దేవస్థాన కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్రాబాద్‌లో నిర్వహించే పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మంత్రి పాల్గొని రాయలగండి దేవస్థానం వద్ద కల్యాణ మండపానికి శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు.

8న 'ఆరెకటిక గర్జన'

బల్మూర్: అచ్చంపేటలో ఈనెల 8న నిర్వహించనున్న ఆరెకటిక గర్జన వాల్ పోస్టర్లు శనివారం మండలంలోని అనంతవరంలో ఆ సంఘం నాయకులు విడుదల చేశారు. ఆరెకటికలు అధికసంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మండికారి బాలాజీ, మల్లాజీ, జహంగీర్‌జీ, నాగేశ్వర్‌జీ, బాలస్వామి, రమేష్, అమరేష్, కార్తిక్, సుల్తాన్, శ్రీరంగమ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా మహేంద్రనాథ్



నియామకపత్రం అందజేస్తున్న బాలీశ్వరయ్య

అచ్చంపేట: నాగర్‌కర్నూల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా అచ్చంపేటకు చెందిన ఎలికంటి మహేంద్రనాథ్ ఎన్నికయ్యారు. జిల్లా మాజీ అధ్యక్షులు జిలకర బాలీశ్వరయ్య అధ్యక్షత జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రెవెల్లి హుస్సేన్ (అచ్చంపేట), బోల్లె రాజన్న (కల్వకుర్తి), మద్దెలబండ స్వామినాథ్ (బల్మూర్), బండి శ్రీను(కొల్లాపూర్), నానివర్మ (అచ్చంపేట), జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిళ్లపల్లి బుచ్చయ్య (నాగర్‌కర్నూల్), జిల్లా సహాయ కార్యదర్శులుగా బుద్దుల కళ్యాణ్ (అచ్చంపేట), బోట్కా హుస్సేన్ (బల్మూర్), జిల్లా ప్రచార కార్యదర్శులుగా ఎం.సైదులు (అమ్రాబాద్), బి.లలక్ష్మయ్య(ఉప్పునుంతల), బి.పరమేశ్వర్ (లింగాల), జిలకర బాలస్వామి (వంగూరు)తో పాటు అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పెర్ముల పరమేశ్వర్, ప్రచార కార్యదర్శులుగా తోట నాగరాజు, బీసమళ్లదాసును ఎన్నుకున్నారు.

పింఛన్ లబ్ధిదారుల పరిశీలన



ఆధార్ వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

అచ్చంపేట రూరల్: నగర పంచాయతీ పరిధిలో ఆసరా పింఛన్లు పొందుతున్న 1826 లబ్ధిదారులను 10 బృందాలతో శనివారం వివిధ కాలనీల్లో పరిశీలించారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్లను సేకరించారు. మరణించిన, కాలనీలను విడిచి వెళ్లిన వారి పేర్లను లిస్టుల నుంచి తొలగిస్తామని నగరపంచాయతీ కమిషనర్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం కూడా పరిశీలన జరుగుతుందని లబ్ధిదారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుంకరి నిర్మల బాల్‌రాజు, యాదమ్మ, శైలజ, శివ, శ్రీను, మనోహర్‌ప్రసాద్, నగరపంచాయతీ సిబ్బంది వెంకటయ్య, జగదీష్, శంకర్, ఆంజనేయులు, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా కార్యక్రమాలు చేపట్టాలి

అచ్చంపేట రూరల్: ప్రతి విద్యార్థి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వ జూనియర్ బాలురు కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, వైస్ ప్రిన్సిపాల్ సైదులు కోరారు. శనివారం మండలంలోని బొమ్మన్‌పల్లిలో ఎన్ఎస్ఎస్ క్యాంపును ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచు బోడ్కనాయక్, అధ్యాపకబృందం, వలంటీర్లు పాల్గొన్నారు.

వైన్‌షాప్‌లో ఆకస్మిక తనిఖీ

అమ్రాబాద్: మండల కేంద్రంలోని వైన్‌షాప్‌ను శనివారం సాయంత్రం ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారి పరమేశ్వర్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. పలు మద్యం బాటిళ్ల మూతలు తీసి పరీక్షలు నిర్వహించారు. షాప్‌లో అక్రమ మద్య అమ్ముతున్నట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వచ్చాయని ఎక్సైజ్ ప్రొబేషనరీ డీఎస్పీ ఆదేశాల మేరకు షాప్‌ను తనిఖీ చేసినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించుకుందాం

లింగాల: కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని టీ–మాస్ జిల్లా కన్వీనర్ దేశ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని అంబట్‌పల్లి, రాయవరం గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సామాజిక న్యాయం ద్వారా సమగ్రాభివృద్ధి సాధన కోసం టీ–మాస్ ఏర్పాటు అయ్యిందని అన్నారు. అంబట్‌పల్లి గ్రామ కమిటీ చైర్మన్‌గా సత్యనారాయణగౌడ్, కన్వీనర్‌గా భీముడు అదే విధంగా రాయవరం కమిటీ చైర్మెన్‌గా కృష్ణయ్య, కన్వీనర్‌గా సలేశ్వరం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పర్వతాలు, అరుణ్ కుమార్, బోట్కరాజు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా తిరుపతయ్య

అచ్చంపేట: నియోజకవర్గ వర్గం ప్రకారం విద్యాపరమైన అంశాలపై జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు డీఈఓ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులను ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అచ్చంపేట మండల నడింపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తిరుతపయ్యను అచ్చంపేట నియోజకవర్గ విద్యా పరిశీలన ఇన్‌చార్జ్‌గా నియమించారు. వీరు జిల్లా కలెక్టర్, డీఈఓ, ఎంఈఓలను అనుసంధాన కర్తగా వ్యవరిస్తారు.

కాంగ్రెస్ బూత్ కమిటీ ఎన్నిక

అచ్చంపేట: పట్టణంలోని 3వ వార్డు ఆటోనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సయ్యద్ సమీద్దిన్, ఉపాధ్యక్షుడిగా మహ్మద్ ఫయాజ్, ప్రధాన కార్యదర్శిగా వినోద్‌కుమార్‌తో పది మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, రామనాథం, ప్రమోద్, ఫటేల్, హాజీపాష, జావీద్, అజ్జు, కపిలవాయి శేఖర్, రాములు, బానుప్రసాద్ పాల్గొన్నారు.

మాదిరి ఎన్నికలపై అవగాహన

ఉప్పునుంతల: మండలంలోని కాంసానిపల్లి జెడ్పీ పాఠశాలలో శనివారం మాదిరి గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సర్పంచుకు 5గురు విద్యార్థులు పోటీలో ఉండగా గోర్ల అరుణ్‌కుమార్ అనే విద్యార్థి గెలుపొందారు. 6వ తరగతి సాంఘిక శాస్త్రంలో మాధిరి ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని హెచ్ఎం మురళీ తెలిపారు.



ఎన్నికలలో పాల్గొన్న విద్యార్థులు

కాంగ్రెస్‌లో టీఆర్ఎస్ నాయకుల చేరిక



కండువాలతో ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

బల్మూర్: మండలంలోని మహాదేవ్‌పూర్, గట్టుతుమ్మెన్ గ్రామాలకు చెందిన టీఆర్ఎస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీపతిరావు, మధుగౌడ్, విష్ణుమూర్తి, సుధాకర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, సునిల్, కాశన్నయాదవ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే టీ-మాస్



ఉప్పునుంతల (బీకే)లో పర్యటిస్తున్న సభ్యులు

అమ్రాబాద్: సమస్యల పరిష్కారం కోసమే టీ–మాస్ ఉద్యమిస్తుందని టీమాస్ ఫోరం రాష్ట్ర నాయకులు ధర్మానాయక్ అన్నారు. శనివారం అమ్రాబాద్ మండలం ఉప్పునుంతల (బీకే) గ్రామంలో ఫోరం నాయకులు తిరిగి సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమస్యలపై ఈనెల 11, 12న తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేస్తామని, పరిష్కారం కాకపోతే పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, రవీందర్, రణదీర్, రాజ్‌గోపాల్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

లింగాల: వల్లభాపూర్, మానాజీపేట గ్రామాల్లో 'స్వచ్ఛ భారత్ మిషన్' పథకంలో లబ్ధిదారులకు శనివారం ఎంపీటీసీ సుధీర్‌గౌడ్, సర్పంచ్ నారాయణ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చందర్, ఫీల్డు అసిసెంట్లు స్వామి, మల్లయ్య, పీఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

చెంచు మహిళకు సాధారణ కాన్పు

మన్ననూర్: ఓ నిండు గర్భిణికి 108 సిబ్బంది ఇంటివద్దే సాధారణ కాన్పు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. అమ్రాబాద్ మండలం కుడిచింతలబైలు గ్రామానికి చెందిన చిగుర్ల లింగమ్మకు పురిటినొప్పులు రావడంతో వెంటనే 108కు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే గ్రామానికి చేరుకుని ఆమె పరిస్థితిని గమనించి అక్కడే సాధారణ కాన్పు చేశారు. అనంతరం తల్లీబిడ్డను అచ్చంపేట ఆస్పత్రికి తరలించారు.

రహదారిని బాగుచేయండి



కొల్లాపూర్: కొల్లాపూర్ నుంచి అమరగిరి వెళ్లే దారిగుండా పాలమూరు ప్రాజెక్టు పనులకు ఒండ్రుమట్టిని తరలించే టిప్పర్లు ప్రతిరోజూ పదుల సంఖ్యలో తిరుగుతున్నాయి. దీంతో ఆ రోడ్డునిండా ఒండ్రుమట్టి పేరుకుపోవడంతో పాటు, పలు చోట్ల రోడ్డు బాగా దెబ్బతింది. పాడైపోయిన రోడ్డును బాగుచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

ఎప్పుడు పూర్తవుతుందో..?

- నార్లాపూర్, మారెడుమాన్ దిన్నె గ్రామాల మధ్య వాగుపై నిర్మిస్తున్న మినీ బ్రిడ్జి
- ఆరేళ్లుగా కొనసాగుతున్న పనులు

కొల్లాపూర్: కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్లాపూర్ , మారెడుమాన్ దిన్నె గ్రామాల మధ్య పెద్దవాగుపై నిర్మిస్తున్న మినీ బ్రిడ్జి నిర్మాణం సంవత్సరాల కాలంగా కొనసాగుతూనే వస్తోంది. నిర్మాణ పనులు ప్రారంభించి ఆరు సంవత్సరాలు దాటుతున్నా పనులు మాత్రం పూర్తికావడం లేదు. ఆరునెలలకోసారి పనులు చేపట్టడం... మళ్లీ రెండు నెలల తర్వాత పనులు నిలిపివేయడం... ఇలా బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతున్నాయి.

రూ. 5.20కోట్ల నిధులతో పనులు ప్రారంభం

కొల్లాపూర్ నుంచి నార్లాపూర్ మీదుగా అచ్చంపేటకు వెళ్లేందుకు వీలుగా 2012లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. నార్లాపూర్ నుంచి మారెడుమాన్ దిన్నె, యాపట్ల గ్రామాల వరకూ బీటీ రోడ్డును నిర్మించి అచ్చంపేట బీటీ రోడ్డుకు అనుసంధానించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నార్లాపూర్ నుంచి యాపట్ల వరకూ 12 కి.మీ మేర రోడ్డును నిర్మించేందుకు రూ.4.70కోట్లు ఆర్ అండ్‌బీ శాఖ మంజూరు చేసింది. తర్వాతి కాలంలో ఆ మొత్తాన్ని రూ.5.20కోట్లకు పెంచారు. ఈ పనులు చెన్నపురావుపల్లికి చెందిన ఓ కాంట్రాక్టర్ చేపట్టారు. పనులు ప్రారంభమైన నాటి నుం చి కూడా నత్తనడకను తలపిస్తున్నారు.

మంత్రి చొరవతో

పనుల నిర్వహణలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని ఆర్అండ్‌బీ అధికారులు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవ చూపి బ్రిడ్జి పనులు పూర్తిచేయాలని బీఎస్ఆర్ కంపెనీకి సూచించారు. అధికారికంగా ఆర్అండ్‌బీ శాఖ పనులను బీఎస్ఆర్ కంపెనీకి అప్పగించింది. ఆ కంపెనీ వాగుపై పిల్లర్స్ నిర్మించింది. కానీ వాటిపై స్లాబ్ రోడ్డును మాత్రం నిర్మించకుండానే వదిలిపెట్టింది. మూడునెలలుగా అక్కడ ఎటువంటి పనులు జరగడం లేదు. బీఎస్ఆర్ కంపెనీ నియోజకవర్గంలో పలుచోట్ల రోడ్ల నిర్మాణాలు చేపడుతోంది. బ్రిడ్జి పనులను మాత్రం పక్కనబెట్టింది. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే కొల్లాపూర్ నుంచి అచ్చంపేటకు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు వెళ్లే వెసలుబాటు కలుగుతుంది. బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాంట్రాక్టర్‌కు చెబుతున్నాం..

బ్రిడ్జి నిర్మాణం పనులు గత మూడు నెలలుగా కొనసాగడం లేదు. పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు చెబుతున్నాం. వాళ్లు చేస్తామని చెబుతున్నారు .ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు, స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లాం. శాఖాపరంగా కాంట్రాక్టు కంపెనీతో మాట్లాడి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూస్తామని జేఈ, రమాదేవి వెల్లడించారు.



అసంపూర్తిగా మినీ బ్రిడ్జి నిర్మాణ పనులు

రోడ్డు పనులు పూర్తిచేయాలి



కొల్లాపూర్ నుంచి నార్లాపూర్, యాపట్ల మీదుగా అచ్చంపేట వరకూ బీటీ రోడ్డు ఉంది. ఈ బ్రిడ్జి ఒక్కటి పూర్తయితే ఈ రోడ్డు వెంట ఆర్టీసీ బస్సులు వేరే వాహనాలు తిరిగేందుకు వీలుంటుంది. ఈ రోడ్డు పనులు పూర్తయితే శ్రీశైలం వెళ్లేందుకు చాలా దూరం తగ్గుతుంది. అధికారులు జోక్యం చేసుకుని పనులు పూర్తయ్యేలా చూడాలి.
– మహేశ్వర్‌రెడ్డి, నార్లాపూర్

న్యూస్ బాక్స్

ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలి



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంఈఓ

పెద్దకొత్తపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని ఆదిరాల పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా అందించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు త్రీఆర్స్ టెస్టులు నిర్వహించి వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

కస్తూర్బాను తనిఖీ చేసిన ఎంఈఓ

స్థానిక కస్తూర్బాను ఎంఈఓ శ్రీనివాసులు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగాపాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయినీలుస్థానికంగా ఉంటూ విద్యార్థినులకు నాణ్యమైన విద్యనందించాలన్నారు. కేజీబీవీ ఏఎస్ఓ సుదర్శనమ్మ పాల్గొన్నారు.

'మందకృష్ణను బేషరతుగా విడుదల చేయాలి'

కొల్లాపూర్‌రూరల్: దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు, సామాజిక పరివర్తకుడు మందకృష్ణను ప్రభుత్వం అకారణంగా జైల్లో పెట్టిందని, ఆయనను బేషరతుగా విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉద్యమాలకు సిద్ధమవుతామని దండోరా జిల్లా యువసేన ఇన్‌చార్జి పుట్టపాగ రాము ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం పట్టణంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రిని కోరగా మందకృష్ణ మాదిగను జైళ్లో పెట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వర్గీకరణ ఉద్యమాన్ని నీరుగార్చేందుకే కుట్ర చేస్తుందన్నారు. సమావేశంలో దండోరా జిల్లా, మండల నాయకులు ఉన్నారు.

'సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధే టీ-మాస్ లక్ష్యం'



మాట్లాడుతున్న జిల్లా నాయకులు ఈశ్వర్

కొల్లాపూర్‌రూరల్: సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధే టీమాస్ లక్ష్యమని టీమాస్ ఫోరం జిల్లా నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో టీమాస్ ఫోరం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నుంచి కొల్లాపూర్ మండలంలో ప్రతి గ్రామంలో తిరుగుతూ సర్వేలు చేస్తూ గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు మండలంలోని కొన్ని గ్రామాల్లో టీమాస్ కమిటీలు వేసినట్లు తెలిపారు. కుడికిళ్ల టీమాస్ ఫోరం కన్వీనర్‌గా కుబేరుడు, అంకిరావుపల్లి కురుమయ్య, చౌటబెట్ల వెంకటేష్, ముకిడిగుండం క్రాంతికుమార్, మొలచింతలపల్లి కాశీనాథ్, నార్లాపురం శివుడులను ఆయా గ్రామాల్లో టీమాస్ కన్వీనర్లుగా నియమించినట్లు చెప్పారు. ప్రజా, కుల సంఘాలతో కలిసి టీమాస్ కార్యక్రమాలు ముమ్మరం చేస్తామన్నారు. సమావేశంలో టీమాస్ ఫోరం నాయకులు అశోక్, బాలపీరు, భాస్కర్, తారాసింగ్, రాజేందర్, శివవర్మ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

కొల్లాపూర్: స్థానిక స్కాలర్స్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఈ పోటీలు ఏర్పాటుచేశారు. పర్వదినం విశిష్టతను విద్యార్థులకు తెలియజెప్పేందుకోసమే ఈ పోటీలు ఏర్పాటుచేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శైలజ, కరస్పాండెంట్ రాముయాదవ్ వెల్లడించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

లోకల్ వాయిస్

సబ్సిడీ గొర్రెలు పంపిణీ చేయాలి



కొల్లాపూర్ నగరపంచాయతీలో సబ్సిడీ గొర్రెల యూనిట్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి సంవత్సర కాలం అవుతోంది. అయినా ఇప్పటికీ కాపరులకు గొర్రెలు పంపిణీ చేయలేదు. నగరపంచాయతీలోని యాదవ కులస్తులపై పాలకులు కక్షసాధింపు మానుకోవాలి. – వేణుగోపాల్‌యాదవ్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు

చర్య తీసుకోవాలి



కొల్లాపూర్‌లో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు గతంలో అధికారులు పక్కదారి పట్టించారు. ఆ నిధులను ఎస్సీ కాలనీల్లో కాకుండా ఇతర కాలనీల్లో ఖర్చు చేశారు. కనీసం ఈ సారైనా ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను ఎస్సీ కాలనీల్లోనే ఖర్చుచేసి, దళితవాడల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి.
– కలమంద శేఖర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర

సాక్షి మన కొల్లాపూర్ 12

నాగర్‌కర్నూల్

ఆదివారం | జనవరి | 7 | 2018



కొల్లాపూర్‌లో
వెంకటేశ్వర: ఎంసీఏ
సత్యసాయి: ఒక్క క్షణం

మెనూ ప్రకారం భోజనం అందించాలి

పాన్‌గల్: విద్యార్థులకు మధ్యాహ్నభోజనం మెనూ ప్రకారం అందించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి ప్రార్థనలో పాల్గొన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ వంట ఏజెన్సీలు విద్యార్థులకు అందించే భోజనం మెనూ ప్రకారం, నాణ్యతగా అందించాలన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సామర్థ్యాలను పెంచాలన్నారు. హెచ్‌ఎం భీమయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగా ఆసనాల్లో అర్జున్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

కొల్లాపూర్: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని పతంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ అన్నారు. మండలంలోని రామాపురంలో ప్రభుత్వ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నాలుగో రోజు పలు కార్యక్రమాలు నిర్వహించింది. పారిశుద్ధ్య అంశాలు పాటించాలని, ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ర్యాలీలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు నినదించారు. శిబిరంలో శనివారం సాయంత్రం యోగా శిక్షణ ఏర్పాటుచేశారు. పతంజలి యోగా జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ యోగా ఆసనాలు వేసి, వాటితో కలిగే ఉపయోగాలను విద్యార్థులకు, గ్రామస్తులకు వివరించారు. వజ్రాసనం, పద్మాసనం, సూర్యనమస్కారాలతో పాటు పలు ఆసనాలను వేసి చూపించారు. విద్యార్థుల్లో ఏకాగ్రత పెంపొందించడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణకు యోగా ఆసనాలు ఉపయోగపడతాయని తెలిపారు.కార్యక్రమంలోఎన్‌ఎస్‌ఎస్‌కోఆర్డినేటర్ వెంకటేశం పాల్గొన్నారు.

గొర్రెలు అమ్మితే చర్యలు

పెంట్లవెల్లి: ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ గొర్రెలను లబ్ధిదారులు ఎవరికైనా అమ్మితే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని, గ్రామాల్లో ప్రతి వారానికోసారి పశువైద్య సిబ్బంది గొర్రెలను పరిశీలిస్తారని, ఎవరితోనైనా గొర్రెలు లేకపోతే చర్యలు ఉంటాయని అన్నారు. గొర్రెలకు సంబంధించిన పలు మందులను కూడా ప్రభుత్వమే పంపిణీ చేస్తుందని తెలిపారు.

సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

పాన్‌గల్: విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ అన్నా రు. మండలంలోని బహు దూర్‌గూడెంలో ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరంను శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శిబిరంలో విద్యార్థులు పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సర్పంచ్ సురేఖరాముయాదవ్, ఎన్‌ఎస్‌ఎస్ ఫోగ్రామ్ అఫీసర్ సుదర్శన్‌రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

జటప్రోల్‌లో స్వచ్ఛ భారత్

పెంట్లవెల్లి: మండల పరిధిలోని జటప్రోల్ మదనగోపాల స్వామి ఆలయంలో శనివారం సాక్షరభారత్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని వీపనగండ్ల ఎంపీడీఓ సుజాత ప్రారంభించారు. మదనగోపాల స్వామి ఆలయం, హరిత హోటల్, పలు కాలనీల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం, గుడి, బడి శుభ్రంగా ఉండాలన్నారు. ఎంపీపీ లావణ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ నూర్‌పాష, చందన్‌కుమార్‌గౌడ్, కృష్ణయ్య, బాలీశ్వరమ్మ పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని మహాసముద్రం గ్రామానికి చెందిన రామకృష్ణ అనే వ్యవసాయ కూలీ పూరి గుడిసె శనివారం సాయంత్రం దగ్ధమై రూ. లక్షా 50వేల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. వ్యవసాయ కూలీ కోసం వెళ్లిన రామకృష్ణ పూరి గుడిసెకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. ఈ ప్రమాద విషయంపై వీఆర్‌ఓ భువనేశ్వరికి ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి వెళ్లి అగ్ని ప్రమాదాన్ని పరిశీలించారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

పెద్దకొత్తపల్లి: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నీటి దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నాటిన మొక్కలకు పాదులు చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలకు నీటిని అందించారు. ఈ సందర్భంగాహెచ్‌ఎం రాజశేఖర్‌రావు మాట్లాడుతూ నాటిన విద్యార్థులు మొక్కలను దత్తత తీసుకుని ప్రతినిత్యం నీళ్లు పోసి సంరక్షించాలన్నారు.

ఇంగ్లిష్ డిక్షనరీల పంపిణీ

కొల్లాపూర్: పట్టణంలోని ఆర్‌ఐడీ పాఠశాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్థిక సాయంతో కొనుగోలు చేసిన ఇంగ్లిష్ డిక్షనరీలను విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలను రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ పాపల్‌రావు, పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు పంపిణీ చేశారు. విద్యార్థులు ఇంగ్లిష్‌లో పట్టు సాధించాలనే ఉద్దేశంతోనే ఈ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, సభ్యుడు అర్జున్‌గౌడ్, అబ్దుల్‌రహీం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళికలు



రామాపురంలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

కొల్లాపూర్‌రూరల్: మండల పరిధిలోని రామాపురంలో సర్పంచ్ బచ్చలకూర బాల్‌రాజు ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికోసం ప్రజలతో కలిసి ప్రణాళికలు తయారు చేశారు. శనివారం పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో స్వచ్ఛభారత్ మిషన్, వాటర్ గ్రిడ్, గ్రామ అభివృద్ధి పనులపై గ్రామస్తులతో చర్చించారు. పంచాయతీ సభ్యులతో కలిసి ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషిచేయడానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, ఉప సర్పంచ్ నర్సింహ్మా, గోపాల్, నిరంజన్, మధుతోపాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహారాష్ట్ర సీఎంను భర్తరఫ్ చేయాలి

కొల్లాపూర్: మహారాష్ట్రలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో విఫలమవుతున్న మహారాష్ట్ర సీఎంను భర్తరఫ్ చేయాలని తెలంగాణ మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. అంకిరావుపల్లికి చెందిన తెలంగాణ మాలమహానాడు నాయకులు జైపాల్ శనివారం విలేకరులతో మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో దళితులపై దాడులు పెచ్చుమీరుతున్నాయని ఆరోపించారు. హిందుత్వ సంఘాలలో ఉన్న దళిత నా యకులు ఈ అంశాలను ప్రశ్నించాలని కోరారు. దళితులపై జరుగుతున్న దాడులను ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు. నా యకులు గోవిందు, తిరుపతయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని ఎన్మన్‌బెట్లలో ఎంపీపీ చిన్న నిరంజన్‌రావు తల్లి అనారోగ్యంతో మృతిచెందడంతో శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధిపై అక్కడే కార్యకర్తలతో సమాలోచనలు చేశారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ హన్మంతునాయక్, సింగిల్‌విండో చైర్మన్ రఘుపతిరావు, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సినిమా టికెట్ల ధరలు పెంచితే ఉద్యమం

కొల్లాపూర్‌రూరల్: సినిమా టికెట్ల రేట్లను పెంచితే డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు నల్లవల్లి రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ ఎండీ. ఎక్బాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేతగానితనంతో సినిమా థియేటర్ల రేట్లను పెంచడానికి యజమానులకు పర్మిషన్లు ఇచ్చారని అన్నారు. ఈ పెంపును డీవైఎఫ్ఐ పూర్తిగా ఖండిస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి టికెట్ల రేట్ల పెంపుదలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ నాయకులు రమేష్, శివకుమార్ ఉన్నారు.

Zone Guide

కొల్లాపూర్ సీఐగా శ్రీరాం సైదాబాబు



కొల్లాపూర్: కొల్లాపూర్ సీఐ శ్రీనివాసరావు అకస్మాత్తుగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొల్లాపూర్ సీఐగా శ్రీరాం సైదాబాబు నియమితులయ్యారు. 2007 బ్యాచ్‌కు చెందిన ఈయన హైదరాబాద్‌లో విధులు నిర్వర్తించి ఇటీవలి కాలంలోనే పదోన్నతి పొందారు. శనివారం భాధ్యతలు స్వీకరించేందుకు కొల్లాపూర్ వచ్చారు. అయితే బదిలీ అయిన సీఐ శ్రీనివాసరావు ఎస్పీ కార్యాలయంలో సమావేశానికి వెళ్లడంతో అధికారికంగా ఇంకా విధులు స్వీకరించలేదు.

జానపద కళాకారుల కమిటీ ఎన్నిక



పెద్దకొత్తపల్లి: మండలంలోశనివారం తెలంగాణ జానపదకళాకారులు సమా వేశమై మండల నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు గౌరవాధ్యక్షుడు సంజీవరావు తెలిపారు.అధ్యక్షుడిగా వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా లక్ష్మయ్య, యాదమ్మ, ప్రధాన కార్యదర్శిగా నర్సింహ్మా, కోశాధికారి గాశంకర్‌తో మరో20మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఆర్యవైశ్య సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఆర్యవైశ్యులు శనివారం సమావేశమై పెద్దకొత్తపల్లి నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు పోల చంద్రమౌళి తెలిపారు. ఉపాధ్యక్షుడిగా పోల రాజశేఖర్, సోమిశెట్టి రాజశేఖర్, కార్యదర్శిగా జనుంపల్లి సాయిప్రకాష్, సహాయ కార్యదర్శిగా కరుణాకర్, కోశాధికారిగా పోల భాస్కర్, వీరితో పాటు కమిటీ సభ్యులుగా 40 మందిని ఎన్నుకున్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మంచాలకట్టలో ఆదివారం వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రవీందర్ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన హయత్‌నగర్ శ్రీనివాస ఆస్పత్రి నుంచి డాక్టర్ రవీందర్, సుదర్శన్‌రావు, వెంకట్‌రావు, తదితరుల వైద్య బృందం మంచాలకట్టలోని ప్రజలకు బీపీ, షుగర్, జ్వరం, తలనొప్పి వంటి వ్యాధులకు ఉచితంగా చికిత్స నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు

పెంట్లవెల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఇసుక దళారులు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం అందుతుందని తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. ఇప్పటి నుంచి ఏ గ్రామంలోనైనా అక్రమంగా ఇసుక తరలిస్తే ట్రాక్టర్లు, యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కొందరి ఇళ్లలో అక్రమంగా ఇసుక డంప్ చేసుకుంటున్నారని, అలా జరిగినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

పందుల స్వైరవిహారం



కల్వకుర్తి రూరల్: బస్టాండ్ సమీపంలోని పోస్టాఫీసు గల్లీలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. కాల్వలోని మురుగు తీసి రోడ్డు పైనే వేస్తున్నారు. దాంతో ఆ మురుగులోనే పందులు విహారం చేస్తూ ఉండటంతో దుర్గంధం వెదజల్లుతుంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 9440032423

ప్రాణాలు హారీ!

రక్తం కావాలి.. వెంటనే కావాలి.. బ్లడ్ బ్యాంకుకు ఫోన్ చేయాలి. స్వచ్ఛంద సంస్థలను సంప్రదించాలి.. తెలిసిన వారికి ఎస్ఎంఎస్ ఇవ్వాలి.. సమయం మించిపోతుంది, ప్రతి నిమిషం అమూల్యమైందే. ప్రతి రక్తం చుక్క విలువైందే. ఆపదలో ఉన్న వారు పడే బాధలు అన్ని ఇన్నీ కావు.
- కల్వకుర్తి రూరల్

- అత్యవసర సమయాల్లో ప్రాణాలు కోల్పోతున్న క్షతగాత్రులు
- రక్తనిధి కేంద్రం ఏర్పాటు చేయాలని వేడుకోలు
- నెలకు 150వరకు ప్రమాదాల సంఖ్య



కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రి

కల్వకుర్తి – దేవరకొండ, జడ్చర్ల ప్రధాన రహదారితోపాటు ఐదు మండలాలకు ముఖ్య కూడలిగా ఉన్న కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తనిధి, రక్త నిల్వ కేంద్రం లేకపోవడంతో ఎన్నో ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. రక్తనిధి కేంద్రం కోసం ఎన్నోమార్లు విజ్ఞప్తులు, వినతులు చేసినా ఇంతరవకు నిధి కేంద్రం లేకపోవడంతో క్షతగాత్రులు ప్రాణాలు ప్రాణాలు కోల్పోతున్నారు.

ప్రతినెలా 150 ప్రమాదాలు

గత మూడేళ్లుగా కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రి పరిధిలో ప్రమాదాల సంఖ్య ఆరా తీస్తే 150కి పైగా ప్రమాదాలు నమెదు అవుతున్నాయి. అక్టోబర్‌లో 156, నంవంబర్‌లో 158, డిసెంబర్‌లో 200 ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ మూడు నెలల్లో రక్తం అందక 20 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 150మందికి పైగా ప్రమాద తీవ్రత అధికంగా ఉండడంతో హైదరాబాద్, మహబూబునగర్ ప్రాంతాలకు పంపించారు.

ఆపరేషన్లుకు ఇబ్బందే..

ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంది. ప్రభుత్వం సైతం ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరికీ వచ్చే వారికి సంక్షేమ పథకం అమలు చేస్తుండంతో గర్భిణులు చికిత్స కోసం వస్తున్నారు. రక్తనిధి, నిల్వ కేంద్రం కల్వకుర్తిలో లేకపోవడంతో ఆపరేషన్ల సమయంలో ఇబ్బంది ఎదురైతు వైద్యులు నాగర్‌కర్నూల్‌కు పంపిస్తున్నారు.

నిత్యం ప్రమాదాలే..

దేవరకొండ, జడ్చర్ల, హైదరాబాద్ – శ్రీశైలం ప్రధాన రహదారి కల్వకుర్తి గుండానే వెళ్తుంది. దీంతో వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ప్రతినిత్యం ఐదు ప్రమాదల చొప్పున నమోదు అవుతున్నాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి రక్తం అందించే పరిస్థితి లేక ప్రాథమిక చికిత్స చేసి హైదరాబాద్‌కు పంపిస్తున్నారు.

ప్రతిపాదనలు పంపాం



ఇప్పటికే ఎన్నోమార్లు రక్తనిధి కేంద్రం కోసం ప్రతిపాదనలు పంపాం. రక్తనిధి కేంద్రంలో మంజూరు చేస్తే ప్రమాదాలు, ఆపరేషన్ల సమయంలో రోగులకు మేలు జరుగుతుంది.
– రమేశ్ చంద్ర, సూపరింటెండెంట్


న్యూస్ బాక్స్

టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ కార్యదర్శిగా జహంగీర్


జహంగీర్‌కు నియమాకపత్రం అందజేస్తున్న వెంకటేష్

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన జహంగీర్‌ను టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు శనివారం నియోజకవర్గ అధ్యక్షుడు పదకంటి వెంకటేష్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, నాయకులు శివప్రసాద్, నరేష్, గంగచారి, రమేష్, శివ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం అందిస్తున్న కార్యకర్తలు

కల్వకుర్తి రూరల్: అంగన్‌వాడీ స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 17న జరిగే స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. శనివారం ఐసీడీఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రతలేకుండా చేస్తూ జీఓ 14 తీసుకొచ్చిందన్నారు. 60ఏళ్లు దాటిన అంగన్‌వాడీలకు పింఛన్ లేకుండా ఇంటికి పంపేందుకు జీఓ 19 జారీ చేశారని చెప్పారు. అనంతరం ఐసీడీఎస్ జూనియర్ అసిస్టెంట్ అనుసూయమ్మకు సమ్మె నోటీసు అందించారు. కార్యక్రమంలో మాసమ్మ, రాములమ్మ, లక్ష్మి, లలిత, అనసూయమ్మ, జయమ్మ, అలివేలు, జానకమక్మ, పద్మజ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి


విద్యార్థులతో కలిసి ప్రార్థన చేస్తున్న ఎంఈఓ రాంగోపాల్

వెల్దండ: విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈఓ రాంగోపాల్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ హైస్కూల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి ప్రార్థన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణప్రాంత పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. మోడల్ హైస్కూల్ ఏర్పాటు చేసి కార్పొరేట్‌కు దీటుగా విద్యను అందిస్తుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రాధకిషన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న న్యాయమూర్తి భవాని

కల్వకుర్తి రూరల్: మండలంలోని మార్చాలకు చెందిన రిటైర్డ్ ఎల్ఐసీ అధికారి మోహన్‌రావు ధాతృత్వాన్ని చాటుకున్నారు. శనివారం తన మనమడి శౌర్య పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలోని అన్ని పాఠశాల విద్యార్థులకు 700 బ్యాగులు, స్వీట్లు పంపిణీ చేశారు. రూ.లక్ష రూపాయలు ఖర్చు చేసి పేద విద్యార్థులకు చేయూతనిచ్చారు. ఈ సందరగా న్యాయమూర్తి భవాని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు చేయూతనివ్వడాన్ని అభినందిచారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాధవయ్య, ప్రధానోపాధ్యాయుడు వివేకానంద స్వామి, వెంకటయ్య, మురళీధర్, మల్లయ్య, కవిత, రవిచంద్ర, సర్పంచ్ కృష్ణయ్య, ఉప సర్పంచ్ మదనమోహన్‌రావు ఎంపీటీసీ జలాల్, చైర్మన్ ఎల్లమ్మ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సమస్యలు పరిష్కరించాలి



కల్వకుర్తి రూరల్: పట్టణంలోని విద్యానగర్‌లో సమస్యలు తిష్టవేశాయి. సీసీ రోడ్లు, డ్రైయినేజీలు లేవు. తాగునీటి ఎద్దడి నెలకొంది. వారానికోసారి కూడా తాగునీరు రావడం లేదు. వెంటనే సమస్యలు పరిష్కరించాలి.
– శేఖర్‌రెడ్డి, విద్యానరగ్, కల్వకుర్తి

నాయీబ్రాహ్మణులకు రుణాలు ఇవ్వాలి



కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి మండలంలోని నాయీబ్రాహ్మణులు అనేక సమస్యలతో సతమవతవుతున్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు కొన్ని వర్గాలకే పరిమితం అవుతున్నాయి. నాయీబ్రాహ్మణులకు ప్రత్యేకంగా రుణ సౌకర్యం కల్పించాలి. – తిరుపతయ్య, సుద్దకల్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



కల్వకుర్తిలో..
పార్థసారధి : ఆక్సిజన్
అశోక : ఇంద్రసేన
నేషనల్ : జవాన్

తూకాల్లో చేతివాటం

- పత్తి రైతులను మోసం చేసిన వ్యాపారులు
- పట్టుకున్న చౌదర్‌పల్లి రైతులు
- పత్తిలారీ స్టేషన్‌కు తరలింపు
- వ్యాపారుల దోపిడీపై పలువురి విస్మయం



పత్తి కొనుగోలు చేసేందుకు వచ్చిన బ్రోకర్‌ను చుట్టుముట్టిన రైతులు



పత్తి తీసుకెళ్తున్న లారీ

వంగూరు: ఆరుగాలం కష్టంచేసి పండించిన పంట దోపిడీదారుల పాలవుతుంది. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని పత్తి వ్యాపారులు తూకాల్లో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి సంఘటన వంగూరు మండలం చౌదర్‌పల్లిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇవి..

చౌదర్‌పల్లిలో..

చౌదర్‌పల్లికి చెందిన అంజయ్య, వెంకటయ్య, సోమయ్య, మల్లయ్య వారి వారి వ్యవసాయపొలంలో సాగుచేసిన పత్తిని అదే గ్రామానికి చెందిన ఒక వ్యాపారికి విక్రయించేందుకు సిద్ధమయ్యారు. అయితే సదరు వ్యాపారి మహారాష్ట్రకు చెందిన మరోపత్తి వ్యాపారిని పరిచయం చేసుకుని ఈ రైతుల వద్ద ఉన్న పత్తిని ఆ వ్యాపారికి విక్రయించేలా ఏర్పాటు చేశాడు. చౌదర్‌పల్లికి లారీ తీసుకొచ్చి అంజయ్య వద్ద 20.70, వెంకటయ్య వద్ద 23.70, సోమయ్య వద్ద 13.03, మల్లయ్య వద్ద 6 క్వింటాళ్ల పత్తి చొప్పున తూకం చేసుకుని లారీ నింపాడు.

అనుమానం రావడంతో..

పత్తి జోకిన రైతులకు తూకాల మీద అనుమానం వచ్చింది. ఎంతో కావాల్సిన పత్తి తక్కువ తూకం వచ్చిందేమని ఆలోచించారు. వెంటనే గ్రామపెద్దలను సమీకరించుకుని పత్తి తూకాల్లో మోసం జరిగిందని సమీపంలోని వేబ్రిడ్జ్ వద్దకు పత్తిలారీని తీసుకెళ్లి తూకం చేశారు. రైతుల దగ్గర కొనుగోలు చేసిన పత్తికంటే అదనంగా 26 క్వింటాళ్ల పత్తి ఉందని తేలింది. దీంతో కోపోద్రిక్తులైన రైతులు పత్తిలారీని, తూకంచేసిన కాంటను సంబంధిత మహారాష్ట్ర వ్యాపారిని తీసుకుని స్టేషన్‌కు వచ్చారు. కేవలం 64 క్వింటాళ్ల పత్తి కొనుగోలులోనే 26 క్వింటాళ్ల పత్తిని అదనంగా తూకం చేసుకోవడంతో రైతులు సదరు వ్యాపారిని నిలదీశారు.

దోపిడీ కేసును నీరుగార్చిన వైనం

మహారాష్ట్ర ప్రాంతం నుంచి కొంతమంది వ్యాపారులు ఇక్కడి పత్తి రైతులను మోసం చేసి అధిక తూకాలకు పాల్పడి దోచుకుపోతున్నప్పటికీ కొందరికి మాత్రం ఇవేవీ పట్టడం లేదు. అధికంగా తూకాలు చేసుకున్నారని నిర్ధారణ అయినప్పటికీ కొందరు నేతలు తలదూర్చి సదరు మహారాష్ట్ర వ్యాపారి నుంచి రైతులకు రావాల్సిన 26 క్వింటాళ్ల పత్తి డబ్బును ఇప్పించి పోలీసులకు ఫిర్యాదు చేయకుండా చేశారు. ఇదిలా ఉండగా ఉప్పునుంతల మండలంలోని కొరటికల్లు, వెల్టూరు గ్రామాల్లో కూడా ఈ మహారాష్ట్ర వ్యాపారే పత్తి కొనుగోలు చేసాడని ఆ గ్రామస్తులు శనివారం వంగూరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఎస్‌ఐ అందుబాటులో లేకపోవడంతో వారు వెళ్లిపోయారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

చారకొండ: టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జూలూరి రాములు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ కృషి చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు శిల్పాదేవీలాల్, గురువయ్యగౌడ్, గజ్జె యాదయ్య, పద్మవెంకటయ్య, ఇదమయ్య, గుండే యాదగిరి, సవారి జంగయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి


వెల్దండ: గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కిసాన్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పోతేపల్లిలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం బీసీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా బుచ్చన్నగౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా బాలయ్య, ఎస్టీసెల్ అధ్యక్షుడిగా హన్మంత్‌నాయక్‌తో సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతీలాల్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు నారాయణ, ఎస్టీసెల్ అధ్యక్షుడు విమల్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ఎరువుల లెక్క పక్కా

శ్రీనివాసరాజు, ఏడీఏ, కల్వకుర్తి

(అంశం : ఆధార్‌తో ఎరువుల కొనుగోలు)



కల్వకుర్తి రూరల్: ప్రభుత్వం ఎరువుల పంపిణీకి ఆధార్ కార్డు నంబర్‌ను అనుసంధానం చేసిందని ఏడీఏ శ్రీనివాసరాజు తెలిపారు. ఆధార్ కార్డులో పేరు ఉన్న కుటుంబ సభ్యులు ఎవరైనా కొనుగోలు చేయవచ్చని, ఇకనుంచి ఎరువుల లెక్క పక్కాగా ఉంటుందని ఆయన శనివారం సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ప్రశ్న: కల్వకుర్తి పరిధిలో మిషన్లు ఏర్పాటు చేశారా.?
జవాబు: రేషన్ షాపుల్లో ఈ పోస్ మిషన్లు ఏర్పాటు చేశాం.
ప్రశ్న: డివిజన్ పరిధిలో ఎన్ని ఫర్టిలైజర్ షాపులు ఉన్నాయి. ?
జవాబు: ఏడీఏ పరిధిలో 24 ఫర్టిలైజర్ షాపులు ఉన్నాయి.
ప్రశ్న: ఈపోస్ యంత్రాల ఏర్పాటు ఉద్దేశం ఏమిటి.?
జవాబు: ఎరువుల వాడకం స్టాక్ వివరాలు పక్కాగా ఉంటాయి.
ప్రశ్న: ఇవి ఎలా పని చేస్తాయి.?
జవాబు: ఆధార్ కార్డు ఉన్న రైతులు ఈ మిషన్లో వేలి ముద్ర వేస్తే ఎన్ని బస్తాల యూరియా తీసుకెళ్తున్నారో తెలుస్తుంది.
ప్రశ్న: పీఓఎస్ మిసన్ల ఏర్పాటు చేశారు కదా.?
జవాబు: ప్రతి షాపు యజమాని తనకు వచ్చిన స్టాక్ వివరాల మొత్తం ఇందులో నమోదు చేస్తారు. ఏ రైతు ఎంత తీసుకున్నది నమోదు అవుతుంది. పెరిగిపోతున్న రసాయనిక ఎరువులను తగ్గించే చర్యల్లో భాగంగా ఈ చర్యలు చేపట్టింది. ఇది కమీషనరేట్‌కు అనుసంధానంగా ఉంటుంది.

ఉత్సాహంగా క్రీడోత్సవాలు

కల్వకుర్తి: స్వామి వివేకానంద జయంతి యువజనోత్సవాల సందర్భంగా ఏబీవీపీ కల్వకుర్తి శాఖ పరిధిలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలు రెండో రోజు శనివారం కొనసాగాయి. క్రీడల్లో భాగంగా బాలికల విభాగంలో నిర్వహించిన ఖోఖో పోటీల్లో తోటపల్లి ప్రభుత్వ పాఠశాల బాలికలు మొదటి స్థానంలో, రంగాపూర్ ప్రభుత్వ పాఠశాల బాలికలు రెండో స్థానంలో నిలిచారు. వీరికి క్రీడల ముగింపు సందర్భంగా బహుమతుల ప్రదానం జరుగతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాశ్, భాగ్ కన్వీనర్ లక్ష్మీకాంత్, నగర కార్యదర్శి లాలు ప్రసాద్, పీఈటీలు శారద, వరలక్ష్మి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

డీ-72 కాల్వ సందర్శన

కల్వకుర్తి: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట, గుండూరు, లింగసానిపల్లి, పంజుగుల, ముకురాలకు వెళ్లే డిస్ట్రిబ్యూటరీ కాల్వ పనులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. అక్కడే ఉన్న రైతులతో కలిసి మాట్లాడారు. కాల్వ కింద భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ వెంట వైస్ ఎంపీపీ గిరి పర్వతాలు, నాయకులు సురేందర్ రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

‘2019లో అధికారం కాంగ్రెస్‌దే’

చారకొండ: 2019లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా అధికార ప్రతినిధి కాయితి విజయకుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జూపల్లిలో బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయకుమార్‌రెడ్డి మాట్లాడారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. మండలంలోని ప్రతి గ్రారమంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనుయాదవ్, బాల్‌రాజు, జంగయ్య, మైబుయాదవ్, శ్రీను, ముత్తయ్య, సోను, నిరంజన్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్ యజమానిపై ఫిర్యాదు చేసిన డీఎస్‌ఓ



తిప్పారెడ్డిపల్లిలో ఉన్న రైస్‌మిల్లు

వంగూరు: వంగూరు మండలం తిప్పారెడ్డిపల్లి స్టేజీ సమీపంలో ఉన్న రైస్‌మిల్లులో అక్రమ రేషన్‌బియ్యం వ్యాపారం సాగుతుందని భావించిన జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు శనివారం రాత్రి సంబంధిత మిల్లు యజమానిపై చర్యలు తీసుకోవాలని వంగూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ మిల్లులో అక్రమ బియ్యం నిల్వలు ఉన్నాయని శుక్రవారం సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్‌డీ విశ్వనాథం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సమయంలో మిల్లు యజమాని, సంబంధించిన మిల్లు రికార్డులు లేకపోవడంతో ఈనెల 10న పూర్తి విచారణ జరపనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఇటీవల ఈమిల్లు పేరుతో సివిల్ సప్లై గోదాముకు వెళ్లిన బియ్యంలో రేషన్‌బియ్యం ఉన్నట్లు టెక్నికల్ సిబ్బంది గుర్తించడంతో సదరు రైస్‌మిల్లు యజమానిపై కేసు నమోదు చేయాలని డీఎస్‌ఓ ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

చారకొండ: మండలంలోని జూపల్లికి చెందిన నసీమకు సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ.25వేల చెక్కును టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి శనివారం అందజేశారు. ఇటీవల ఆమె అనారోగ్యానికి గురికావడంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుందని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు జయప్రకాష్, నాగులు, నాయకులు వెంకటయ్య, రాజు పాల్గొన్నారు.

‘నిరంతర విద్యుత్ ఘనత బీజేపీదే’

కల్వకుర్తి రూరల్: రాష్ట్రంతోపాటు దేశంలోని 19రాష్ట్రాల్లో నిరంతర విద్యుత్ అందించిన ఘనత బీజేపీకే సాధ్యమైందని బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ బాదం రాఘవేందర్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 24గంటల విద్యుత్ సరఫరాలో టీఆర్‌ఎస్ గొప్పతనం ఏమీలేదన్నారు. విద్యుత్ వ్యస్థలో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో అవినీతి



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

ఊర్కొండ: ఊర్కొండపేట అభయాంజనేయస్వామి ఆలయంలో అవినీతి జరుగుతుందని, ఆలయంలో నిర్వహించిన వేలంపాటలో వచ్చిన డబ్బును బ్యాంక్‌లో జమ చేయడం లేదని బీజేపీ మండల అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెంకాయ టెండర్లు, తలనీలాలు, లడ్డూ ప్రసాదాల ద్వారా వచ్చే డబ్బును ఈఓ సొంతానికి వాడుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జలాల్, వెంకటేష్, నరేందర్, కొండల్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం | జనవరి | 7 | 2018

ఊరికి ఉపకారులు

- జన్మభూమిని మరువని ఎన్‌ఆర్‌ఐలు
- స్వగ్రామాల్లో అభివృద్ధి పనులు
- పాఠశాలలకు భవనాలు, వాటర్ ప్లాంట్లు
- సేవా కార్యక్రమాలకు సైతం చేయూత

వారంతా ఉన్నత చదువులు పూర్తి చేశారు.. ఉద్యోగ రీత్యా విదేశాల్లో స్థిరపడ్డారు.. అయితేనేం కన్న తల్లి మాదిరిగానే ఉన్న ఊరును సైతం మరిచిపోలేదు.. ఊరికి ఉపకారులుగా మారి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.. రూ.లక్షలు వెచ్చించి స్వగ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు భవనాలు, ఆలయాలు నిర్మిస్తుస్తూ ఇంకొందరికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.. డబ్బు ఇచ్చి ఊరుకోకుండా స్వగ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు తరచుగా హాజరై భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశకత్వం చేస్తున్నారు. ఇలాంటి పలువురిపై ఈ వారం ప్రత్యేక కథనాలు...

ప్రణాళికాయుతంగా పాఠశాలల అభివృద్ధి


శాయిన్‌పల్లిలో విద్యార్థులకు అందజేసిన డబుల్ డోర్ డెస్కులు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: నాగర్‌కర్నూల్ మండలం మంతటికి చెందిన గడ్డంపల్లి వెంకట్‌రెడ్డి ఉన్నత చదువులు చదివి అమెరికాలో స్థిరపడ్డారు. తాను పుట్టిన ఊర్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు దీన స్థితిలో ఉండటాన్ని గమనించి రూ.లక్షతో విద్యార్థినులకు టాయిలెట్స్ నిర్మాణం చేపట్టారు. విద్యార్థుల కోసం రూ.20వేలతో ల్యాబ్ మెటీరియల్, రూ.1.38లక్షలతో ట్యాంకు, పైపులైన్, మైక్‌సెట్లను అందించారు. దీంతోపాటు రూ.13వేల విలువతో జిరాక్స్ మిషన్లను ఇచ్చారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వారికి నగదు ప్రోత్సాహకాన్ని రెండేళ్లుగా అందిస్తూ వస్తున్నారు. దీంతోపాటు సీపీఎస్ పాఠశాల భవనం కోసం అయ్యే స్థలం కొనేందుకు నగదు అందించారు. ఈ పాఠశాలలో విద్యార్థుల కోసం రూ.50వేల విలువతో డిజిటల్ క్లాస్, ప్రాథమిక పాఠశాలలో రూ.35వేల విలువైన వాటర్ ప్యూరిఫైర్, హనుమాన్ దేవాలయానికి రూ.2లక్షలు బహుకరించారు.

ఆలోచింపచేస్తున్నాయి



ఎన్‌ఆర్‌ఐలు కన్నతల్లి లాంటి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్నారు. ఎక్కడ ఉన్నా ఊరు, విద్యార్థుల అభ్యున్నతికి అప్పుడప్పుడు మాతో మాట్లాడుతుంటారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు చాలా మంచిగా చదువుతున్నారు. అందనిపి ఆలోచింపచేస్తున్నారు.

– కంది రాములు, మంతటి


మంతటి పాఠశాలలోని వాటర్ ప్లాంట్

బిజినేపల్లిలో..

బిజినేపల్లి మండలం శాయిన్‌పల్లికి చెందిన కూచకుళ్ల రేఖా రఘునాథ్‌రెడ్డి అమెరికాలో స్థిరపడినా తన తండ్రి కూచకుళ్ల జనార్దన్‌రెడ్డి పేరుతో ఉన్నత పాఠశాల కోసం మూడెకరాల స్థలాన్ని ఇచ్చారు. దాంతోపాటు పాఠశాలకు అవసరమయ్యే మరుగుదొడ్లు, విద్యార్థులకు అవసరమయ్యే బెంచీలు సైతం అందించారు. కూచకుళ్ల జనార్దన్‌రెడ్డి నాగర్‌కర్నూల్ మొట్టమొదటి ఎంపీగా పనిచేశారు. పాఠశాలతోపాటు గ్రామ పంచాయతీ, మహిళా సంఘం భవన నిర్మాణం కోసం స్థలాన్ని అందించారు.

ఊరిపై మమకారం.. సాయి ఆలయం


అడ్డాకులలో నిర్మించిన సాయి మందిరం

అడ్డాకుల: ఆయన ఉన్నత చదువులు చదివాడు.. అమెరికా వెళ్లి కుటుంబంతో స్థిరపడ్డాడు.. అయితే, షిరిడీసాయి భక్తుడు కావడంతో గ్రామంలో సాయి ఆలయం నిర్మించి తన భక్తిని చాటుకున్నాడు అడ్డాకులకు చెందిన డాక్టర్ గంగుల విజయభాస్కర్‌రెడ్డి. గంగుల నాగిరెడ్డి, బాలమ్మ దంపతుల పెద్ద కుమారుడు విజయభాస్కర్‌రెడ్డి 20ఏళ్ల క్రితం అమెరికా వెళ్లి న్యూజెర్సీలో స్థిరపడ్డాడు. పీహెచ్‌డీ చేసి గౌరవ డాక్టరేట్ పొందిన ఆయన మెర్క్ మందుల పరిశ్రమలో సీనియర్ కెమిస్ట్‌గా పని చేస్తున్నాడు. ఆయన భార్య జీ.గీత సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఉద్యోగం చేస్తోంది. తండ్రి నాగిరెడ్డి జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో అడ్డాకులలోని అంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సాయి ఆలయ నిర్మించాడు. 2007 నవంబర్ 28న బాబా విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేశారు. అంతేకాకుండా ఆలయంలో దీప నైవేద్యాలు, పూజారి వేతనాన్ని తనే చెల్లిస్తున్నాడు. అంతేకాకుండా సొంత ఊరిలో పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు అందజేసేందుకు ఏటా రూ.50వేల వరకు ఖర్చు చేస్తున్నట్లు విజయ్‌భాస్కర్‌రెడ్డి సోదరుడు విజయమోహన్‌రెడ్డి తెలిపారు.


కుటుంబ సభ్యులతో విజయభాస్కర్‌రెడ్డి

ఊరిపై ఉన్న మమకారంతో..



మా అన్న విజయభాస్కర్‌రెడ్డి అమెరికాలో స్థిరపడినా సొంత ఊరిపై మమకారం మాత్రం మరువలేదు. గ్రామంలో ఎప్పుడు గుర్తుండే విధంగా సాయిబాబా ఆలయం నిర్మించారు. పేద విద్యార్థులకు ఏటా సాయం చేస్తున్నారు. క్షణం తీరిక లేకుండా ఉండే ఉద్యోగం చేస్తున్నా తీరిక చేసుకుని ఊరి బాగుకు తనవంతు సాయం చేయడం గొప్ప విషయమే.


– జీ.విజయమోహన్‌రెడ్డి, సోదరుడు, అడ్డాకుల


క్రీడాపోటీల ప్రారంభ సమావేశంలో కలెక్టర్, ఎస్పీలతో అమరేందర్‌రెడ్డి (కుడి నుంచి రెండో వ్యక్తి) (ఫైల్)

చైనాలో ఉన్నా.. దాసర్‌పల్లిపై శ్రద్ధ

చిన్నచింతకుంట: పేదకుటుంబంలో పుట్టిన సుదర్శన్‌రెడ్డి చైనా దేశంలోని జియాంజి యూనివర్సిటీ ఎగ్జిస్ట్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ ఎకనామిక్స్ నాన్‌చాంగ్ చైనాలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. అయినా పుట్టిన ఊరు.. బడిని మరిచిపోలేదు. దాసర్‌పల్లిలోని యూపీఎస్ పాఠశాలలో కరెంట్ వైరింగ్ చేయించి ఫ్యాన్లను ఫిట్ చేయించాడు. అలాగే తాను చదువుకున్న జెడ్పీహెచ్‌ఎస్‌లో పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని అలాగే చదువుపై మక్కువ పెంచుకోవాలన్న ఉద్దేశంతో 10వ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నారు.

పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటా..



దాసర్‌పల్లిలో పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నాను. పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు జూన్ నెలలో గ్రామంలో దాదాపుగా 600కొబ్బరి మొక్కలు నాటించాను. గ్రామ స్టేజీవద్ద బస్‌షెల్టర్ ఏర్పాటుకు కృషిచేస్తాను. ముఖ్యంగా పేద విద్యార్థుల పైచదువులకు నావంతు సహాయసహకారాలు అందిస్తాను.

– సుదర్శన్‌రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్‌ఆర్‌ఐ

రుణం తీర్చుకుంటున్న విజయుడు

నర్వ: పుట్టిన ఊరును అభివృది చేయాలని లంకాలకు చెందిన ఎన్‌ఆర్‌ఐ సదువు విజయభాస్కర్‌రెడ్డి సంకల్పించాడు. దానికితోడు గ్రామ యువక మండలి సభ్యుల అభ్యర్థన మేరకు గ్రామంలోని ప్రాథమిక, తను చదివిన నర్వ ఉన్నత పాఠశాలకు సాయం చేస్తున్నాడు. ప్రస్తుతం యూఎస్‌ఏలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కొనసాగుతూ ప్రాథమిక పాఠశాలకు రూ.1.50 లక్షలతో నీటి శుద్ధి యంత్రాన్ని అందించాడు. నర్వ ఉన్నత పాఠశాలలో మూడేళ్లుగా పదో విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నాడు. పాఠశాల వార్షికోత్సవాలకు రూ.10వేలు అందించాడు. జన్మభూమి రుణం తీర్చుకునేందుకు ఎలాంటి అవకాశం వచ్చినా ముందుంటానని, మన ఉన్నతికి కారణమైన పాఠశాలలను ప్రతి ఎన్‌ఆర్‌ఐ బలోపేతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

– విజయభాస్కర్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ


లంకాల పాఠశాలలో నీటి శుద్ధికేంద్రం



గ్రంథాలయానికి రూ.10లక్షలు

- ఓడీఎఫ్ లక్ష్య సాధనలో వెచ్చించాలని కలెక్టర్ నిర్ణయం
- బిల్లులు వచ్చాక గ్రంథాలయం ఏర్పాటు
- రెండు సత్కార్యాలకు దోహద పడిన ఎన్‌ఆర్‌ఐ హేమంత్‌రెడ్డి


కలెక్టర్ శ్వేతామహంతికి రూ.10లక్షల విరాళం చెక్కు అందజేస్తున్న ఎన్‌ఆర్‌ఐ హేమంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు(ఫైల్)



వనపర్తి: ప్రవాస భారతీయుడు వల్లపురెడ్డి హేమంత్‌రెడ్డి తన తండ్రి పేరుతో ఒక గ్రంథాల యం ఏర్పాటు చేయాలని నిశ్చయించుకున్నాడు. అందుకు కావాల్సిన రూ.10లక్షలను విరాళంగా చెక్కురూపంలో కలెక్టర్ శ్వేతామహంతికి అందజేశారు. హేమంత్ రెడ్డి ఇచ్చిన డబ్బును.. మరుగుదొడ్ల నిర్మించుకోలేని పేదలకు అందజేసి బిల్లులు వచ్చాక గ్రం థాలయానికి వెచ్చించాలని కలెక్టర్ నిర్ణయించారు. దీనికి హేమంత్‌రెడ్డి సమ్మతించారు. కలెక్టర్ ఈ నిధులను తన అధీనంలో ఉంచు కుని డబ్బులు వెచ్చించలేని పేద కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఈ నిధుల్లో నుంచి డబ్బులను ఉపయోగిస్తున్నారు. దాదాపుగా లక్ష్యం పూర్తికావచ్చింది. 101కుటుంబాల కు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రవాస భారతీయుడు ఇచ్చిన విరాళం ఉపయోగపడిందని అధికారులు వెల్లడిస్తున్నారు.

పది వరకు ప్రభుత్వ పాఠశాలలోనే..

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే హేమంతచదువు పూర్తి చేశారు. ఆ తర్వాత ఉన్నత చదువులు, ఎంబీబీఎస్ హైదరాబాద్‌లో పూర్తి చేశారు. 20 ఏళ్ల క్రితం యూఎస్‌ఏకు వెళ్లి వైద్య వృత్తి చేసి అక్కడే స్థిరపడ్డారు.

1964లో ప్రైవేట్ స్కూల్ ఏర్పాటు

విద్యాభివృద్ధి తొలి అడుగులు పడుతున్న కాలంలోనే.. సుమారు 1964లో ఇక్కడి ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేదుకు ఎన్‌ఆర్‌ఐ హేమంత్‌రెడ్డి తండ్రి బాల్‌రెడ్డి రవీంద్రఠాగూర్ పేరుతో పాఠశాలను ఏర్పాటు చేశారు. పాలమూరు జిల్లా కేంద్రంగా సమత పేరుతో ఈ ప్రాంతవాసుల్లో చైతన్యం నింపేందుకు తొలితెలుగు వారపత్రికను ఏర్పాటు చేసి సుమారు ఎనిమిదేళ్లపాటు నడిపించారు. ప్రజల్లో విజ్ఞానాన్ని పెంచాలన్న తండ్రి కోరికను తనవంతుగా నెరవేర్చేందుకు ఈ విరాళం ఇచ్చినట్లు హేమంత్‌రెడ్డి వెల్లడించారు.

సామాజిక సేవలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

సాక్షి వనపర్తి: కన్న ఊరు, విద్యాబుద్ధులు నేర్పిన బడి, ఉపాధ్యాయులే కాకుండా చిన్నతనంలో తాను పెరిగిన ప్రాంతాన్ని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగిన ఎప్పటికీ మరిచిపోకూడదు అంటారు వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చిన్నమందడికి చెందిన తెలంగాణ హాకీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొత్త అమరేందర్‌రెడ్డి. మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన ఆయన ఇంటర్ వరకు వనపర్తిలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో పూర్తిచేశారు. ఉన్నత చదువుల తర్వాత ఆస్ట్రేలియాలో మెల్‌బోర్న్‌లో స్థిరపడిన ఆయన హైదరాబాద్, ఆస్ట్రేలియా కేంద్రంగా పని చేస్తున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్ కంపెనీకి ఎండీగా వ్యవహరిస్తున్నారు. ఈ సంస్థ 25 దేశాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. సుమారు 100 మందికి పైగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు ఉపాధి కల్పించిన ఆయన వ్యాపారంలో తీరిక లేకుండా ఉన్నా కొద్దిపాటి ఖాళీ దొరికినా వనపర్తికి వచ్చి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

సారు సేవలు గర్వకారణం



అమరేందర్ రెడ్డి సారు మా పాఠశాలలోనే చదువుకోవడం గర్వంగా ఉంది. మాకు ఇటీవల కంప్యూటర్లు బహుకరించాడు. వాటి సహాయంతో చాలా విషయాలు నేర్చుకుంటున్నాం. మేము కూడా కష్టపడి చదువుకుని సారు మాదిరిగా ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే లక్ష్యం.

– ఆర్.శ్రీకాంత్, 9వ తరగతి


అమరేందర్‌రెడ్డి అందజేసిన కంప్యూటర్ల సాయంతో చదువుకుంటున్న విద్యార్థులు

ఎవరు కష్టపడొద్దని..

చిన్నతనంలో చదువుకునే రోజుల్లో తాను పడిన కష్టాలు ఇప్పటి విద్యార్థులు ఎదుర్కోవద్దనే ఉద్దేశంతో అమరేందర్‌రెడ్డి తాను చదువుకున్న పాఠశాలతో పాటు జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులకు అవసరమైన బెంచీలు, వాటర్ ప్యూరిఫైర్లు, డిజిటల్ విద్యాబోధనకు పరికరాలు అందజేస్తున్నాడు. జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే ముందుగా చదువు అవసరమని ఆయన నమ్ముతారు. భవిష్యత్‌లో ప్రజల ఆరోగ్యంపైన దృష్టి సారించి సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తానని తెలిపారు. కాగా, అమరేందర్‌రెడ్డి.. వనపర్తిలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయించడంతో పాటు చిన్నమందడిలోని పాఠశాలకు 5 కంప్యూటర్లు, మనిగిళ్ల పాఠశాలలో డిజిటల్ తరగతి, 20మంది నిరుపేద విద్యార్థులు ఇంటర్, ఇంజనీరింగ్, పీజీ తదితర కోర్సులు చదివేందుకు ఆర్థిక సాయం, వనపర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్లు, ల్యాబ్ పరికరాలు, ఇతర సామగ్రి సమకూర్చారు. ఇంకా పెద్దమందడి, కొత్తకోటలోని ఆర్‌బీవీఆర్‌ఆర్, గద్వాల, వనపర్తి, గోపాల్‌పేటకు చెందిన క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందజేయడంతో పాటు 120మంది క్రీడాకారులు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సహకారం అందించారు. కళ్లులేని వారిని ఆదుకునే సాయినేత్ర ఫౌండేషన్‌కు ఆర్థిక సహకారం, కృష్ణా పుష్కరాల సమయంలో డిజిటల్ స్క్రీన్ బహుకరణ, రోటరీ క్లబ్ సభ్యుడిగా ఉండి పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు.

ప్రభుత్వ పాఠశాలకు సేవ


టీవీ ద్వారా విద్యార్థులకు డిజిటల్ పాఠ్యాంశాల బోధన

దామరగిద్ద: మండలంలోని మద్దెల్‌బీడ్‌కు చెందిన సూర్య భాస్కర్‌రెడ్డి స్వగ్రామంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఉన్నత చదువులు చదివిన ఆయన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా లండన్‌లో స్థిరపడ్డాడు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు గత సెప్టెంబర్‌లో రూ.60వేల విలువైన వివిధ సామగ్రిని ప్రదానం చేశారు. వచ్చే ఏడాది నుంచి పాఠశాల విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు అందించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇంకా మద్దెల్‌బీడ్ పాఠశాలకు తన కొడుకు సూర్య శ్రేయాంష్‌రెడ్డి పుట్టిన రోజు గతేడాది సెప్టెంబర్ 9న రూ.60వేల విలువైన ఎల్‌ఈడీ టీవీ, ఆటవస్తువులు (రంగులరాట్నం, జారడుబండ) ప్రదానం చేశారు.


లండన్‌లో ఉంటున్న భాస్కర్‌రెడ్డి దంపతులు